ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
29-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 211 పేజీలు: 10+4 వెల: 6.50

ఆర్థికాభివృద్ధి లక్ష్యాల 'జన్‌ధన్'కు పదేళ్లు 5లో

తమిళనాడు ఎంపికి రూ. 908 కోట్లు జరిమానా

# మూడేళ్లలో పోలవరం పూర్తి


బుధవారం కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కళ్యాణ్ తదితరులు


## పోలవరం ఎడమ ప్రధాన కాల్వ
# సామర్థ్యం పెంపు

**రివర్స్ టెండరింగ్ విధానం, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దు**

**ఇ- కేబినెట్ నిర్ణయాలు**

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమరాష్ట్రంగా నిర్మించే దిశలో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు అడుగులు వేయాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసంచేస్తే మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆ దిశలో మనం ప్రజామోద చర్యలు చేపడుతు >>2

- కేంద్రం అందిస్తున్న సాయంతో కుదిరిన నమ్మకం
- రూ. 992 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్
- తాజాగా రూ. 12,127 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్‌లు: మీడియాతో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు,పరిశ్రమలకు సంబంధించి రెండు నోట్స్‌ను కేంద్ర ప్రభుత్వం క్లియర్ చేసిందని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం అందిస్తున్న సహకారంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నా నమ్మకం కలుగుతొందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12.127 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరిం చింది. పోలవరాన్ని 2027 మార్చిలోగా పూర్తి చేసేందుకు షెడ్యూల్ ఏర్పాటు చేసారు. పోలవరం విషయంలో ప్రధాని మోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోలవరానికి కేంద్రం పెండింగ్ నిధులు ఇవ్వాలన్నారు. కేంద్రం ఇవ్వలేదని ఎప్పుడు పోలవరం పనులు ఆపలేదన్నారు.

2019లో పోలవరం ప్రాజెక్టుకు శనిగ్రహం ఆవరించింది. రివర్స్‌టెండరింగ్ పేరుతో పోలవరం పనులకు గ్రహణం పట్టిందన్నారు. 2021 నాటికి పోలవరం పూర్తి చేసి ఉండాలన్నారు. గత ప్రభుత్వ హయంలో కేంద్రం రూ.8వేలు కోట్లు ఇచ్చిందన్నారు. పిపిపి లేఖ కుడా రాసిందన్నారు. అయిదేళ్లగా పురుషోత్తమపట్టణం పట్టిసీమను ఉపయోగించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం వాటిని ఉపయుక్తంలోకి తీసుకుని వచ్చిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీని, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పాటిల్, అమిత్‌షాలను కలిసామన్నారు, వారికి నమ్మకం కలిగించామన్నారు. మళ్లీ పోలవరాన్ని గాడిలో పెట్టామన్నారు ప్రాజెక్టు పూర్తవుతుందన్న నమ్మకం కలిగిందన్నారు. >>2

# అమరావతికి అక్టోబర్‌లో ప్రపంచ బ్యాంక్ రుణం

## రాజధానిలో పర్యటించిన డబ్ల్యుబి, ఎడిబి ప్రతినిధులు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు అక్టోబరులో రాష్ట్రప్రతిపాదిత నిధులను అందించే అవకాశం ఉంది. వరల్డ్‌బ్యాంకు, ఎడిబి ప్రతినిధుల అమరావతి పర్యటన ముగిసింది. అమరావతి నిర్మాణానికి రుణం సమకూర్చేందుకు ఈ రెండు బ్యాంకులు ముందుకు రావడంతో వాటి ప్రతినిధులు ఈ ప్రాంతంలో ఈనెల 20 నుంచి పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సిఆర్‌డిఎ ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించారు. రెండు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులను పరిశీలించారు. సిఆర్‌డిఎ కమిషనర్ కాటమనేని భాస్కర్, అధికారులతో భేటీ అయ్యారు.

అమరావతి బృహత్ ప్రణాళిక మౌలిక వసతుల పరిస్థితి రైతుల ప్లాట్ల అభివృద్ధి కోర్టు కేసులు, రైతుల భాగస్వామ్యం భూసమీకరణలో వారి మద్దతు వరద నిర్వహణ, పర్యావరణం అంశాల గురించి చర్చించారు. వీరు వచ్చే నెల మూడో వారంలో మరో దఫా రానున్నారు. అప్పుడు రుణం గురించి మరింత స్పష్టత రానుంది. ఇప్పటికే అమరావతి పునర్నిర్మాణానికి సంబందించి రూ.15వేల కోట్లకు సిఆర్‌డిఎ డిపిఆర్‌ను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఈనెల 30న విదేశీ రుణాలను పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ విభాగం ఆ నివేదికను పరిశీలించనుంది. అనంతరం ప్రతిపాదనలను ప్రపంచ బ్యాంకు ఏడీబీలకు పంపనుంది అక్టోబరులో ఈ బ్యాంకుల బోర్డు >>2


జూరాల నుంచి దిగువకు విడుదలవుతున్న వరద


శ్రీశైలం డ్యాం నుంచి సాగర్‌కు విడుదలవుతున్న వరద

# 45గేట్లు ఎత్తి దిగువకు..

జూరాలకు పోటెత్తిన వరద
3,03,824 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదు
మళ్లీ తెరుచుకున్న శ్రీశైలం డ్యాం గేట్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త :** కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద పెరిగింది. కర్ణాటలోని ఎగున నుంచి జూరాల డ్యాంకు భారీగా వరద నీరు వచ్చిచేరుతున్నది. బుధవారం జూరాలకు సాయంత్రం 6గంటల వరకు అందిన సమా చారం మేరకు 2,44,000 క్యూసెక్కుల వరద చేరగా 45గేట్లు ఎత్తి స్పిల్ వేద్వారా 2,86,740 క్యూసెక్కులు దిగువకు వదిలారు. పవర్ హౌజ్ ద్వారా 14వేల892క్యూసెక్కులు వదిలారు. జూరా లలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీ లకు గానూ ప్రస్తుతం 8.512టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడమ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 650, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 50, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 3,03,824 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది.

- నారాయణపూర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. మధ్యాహ్నం 1గంట సమాచారం మేరకు ప్రాజెక్టుకు 1,55,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు అయింది. దీంతో ప్రాజెక్టు 30గేట్లు ఎత్తి 178910 క్యూసెక్కులు దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 491.16మీటర్లు, 28.49 టిఎంసిల నీట్టిమట్టం ఉన్నది.

**శ్రీశైలం డ్యాం 4గేట్లు ఎత్తివేత**

శ్రీశైలం జలాశయం ఏట్లు మళ్లీ తెరుచుకున్నాయి. ఈ ఏడాది ఇది రెండోసారి. బుధవారం సాయంత్రం 6గంటలకు డ్యాం అధికారులు అందించిన సమాచారం మేరకు జలాశయానికి జూరాల గేట్ల ద్వారా 2,85,000,పవర్‌హౌజ్ ద్వారా 25,585, సుంకేసుల ద్వారా 1,368క్యూసెక్కుల వరద వచ్చి చేరగా మొత్తంగా 3,11,953క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ఏపీ పవర్ హౌజ్‌కు 30,826క్యూసెక్కులు, తెలంగాణ పవర్ హౌజ్‌కు 37822క్యూసెక్కులు విడుదల చేయగా స్పిల్‌వే ద్వారా 1,12వేల300 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు.

**రూ. 175 కోట్ల అక్రమ లావాదేవీలు**

# హైదరాబాద్‌లో ఎస్‌బిఐ మేనేజర్ సహా ఇద్దరు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** నగరంలోని షంషీర్‌గంజ్ ఎస్‌బిఐలో వెలుగుచూసిన 175 కోట్ల రూపాయల అక్రమ లావాదేవీల కేసుకు సంబంధించి బ్యాంకు మేనేజర్ సహా మరో నిందితుడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన నిందితుల సంఖ్య నాలుగుకు చేరింది. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న సైబర్ నేరగాళ్ల ముఠా కు చెందిన సైబర్ కేడీలు ఇటీవల భారత్‌లో అమాయకులను ముంచి కొల్లగొట్టిన వందల కోట్ల రూపాయల నిధులలో 175 కోట్ల రూపాయలను పాతబస్తీలోని షంషీ ర్‌గంజ్ ఎస్‌బిఐ నుంచి ఆరు కరెంటు ఖాతాల ద్వారా డ్రా చేయడం తెలిసిందే. ఈ ఆరు ఖాతాలు ఆరుగురు సామాన్యులవిగా తేలింది. ఈ ఖాతాలను విజయనగర్ కా లనికి చెందిన మహమ్మద్ షోయబ్ తాఖీర్ (34), మొగల్‌పురాకు చెందిన మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్ (49) అనే ఇద్దరు ఆటో డ్రైవర్లు తెరిపించినట్లుగా తేలిం ది. తమకు తెలిసిన ఈ ఆరుగురికి కొంతమేర డబ్బులు ఆశచూపి కరెంటు ఖాతాలు తెరిపించి వీటిద్వారా 175 కోట్ల రూపాయలను కాజేయడం విదితమే. ఇలా కాజేసి న డబ్బులను మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లు క్రిప్టో కరెన్సీ సహా ఇతర మార్గాల ద్వారా దుబాయ్‌లో వున్న తమ బాస్‌లు సైబర్ కే డీలకు పంపారు.

# వైఎస్సార్సీకి భారీ షాక్

## రాజీనామా దిశలో ఎంపి మోపిదేవి



**విజయవాడ, ఆగస్టు28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీకి రాజీనామా చేసే దిశలో ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ ఉన్నట్లు కీలక సమాచారం. ఆయన వైకాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరనున్నట్లు చెబుతున్నారు. ఈ విషయంలో వెంకటరమణ గురువారం స్పష్టతను ఇవ్వనున్నట్లు సమాచారం. మోపీదేవి వెంకటరమణ మాజీ సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడు. గత ప్రభుత్వంలో ఆయన కొంత కాలం మంత్రిగాను పనిచేసారు. అనంతరం వైకాంగ్రెస్‌పార్టీ ఆదేశాలను అనుసరించి ఆయన మంత్రి పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లారు. 2019 ఎన్నికల్లో ఆయన శాసనసభ ఎన్నికల్లో గెలవకపో వడంతో అప్పటి సిఎం >>2

# ఎమ్మెల్సీ పోతుల సునీత గుడ్‌బై



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి అనుహ్యాంగా శాసనమండలి సభ్యురాలు రాజీనామా చేసారు. దీంతో పాటు ఎమ్మెల్సీ పోతుల సునీత పదవికి రాజీనామా చేశారు. పార్టీకి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌కు లేఖ పంపారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు శాసనమండలి కార్యదర్శికి లేఖ అందజేశారు. సునీత 2019 సార్వత్రిక ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీకి,శాసనమండలి సభ్యత్వా నికి రాజీనామా చేసి అప్పటి అధికార వైకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికలకు కొద్ది నెలల నుంచే ఆమె వైకాంగ్రెస్‌పార్టీలో అంతర్గత కలహాల పట్ల అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అభ్యర్దుల ఎంపిక,పార్టీలో కొందరు నేతల వ్యవహార సరళిని ఆమె అప్పటి సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. దాంతో ఆమె ఎన్నికల్లో అంత ఉత్సాహంగా పనిచేసిన పరిస్దితి లేదు. ఈ క్రమంలో పోతుల సునీత వైకాంగ్రెస్ పార్టీకి,ఎంఎల్‌సీ పదవికి రాజీనామా చేసారు.

# దేశంలో మరో 10 పారిశ్రామిక నగరాలు

రూ.28,602 కోట్లతో అభివృద్ధి
మరో 234 ఎఫ్ఎం రేడియోలు
భారతీయ రైల్వేలకు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులు
ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్రకేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి పథకం కింద కేంద్రం 12 పారిశ్రామిక నగరాలను ఎంపికచేసింది. ఈ పారిశ్రామికనగరాలు బీహార్, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్నాయి. మొత్తం 28,602 కోట్లతో వీటిని అభివృద్ధిచేసేందుకు నిర్ణయించింది. వీటిని అభివృద్ధిచేయడం ద్వారా 1.52 లక్షలకోట్ల పెట్టుబడులు వస్తాయని, తద్వారా పదిలక్షల ఉద్యోగాలు సృష్టించేందుకు వీలవుతుందని కేంద్రం అంచనావేసింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆమోదం తెలిపింది. దేశీయంగా ఉత్పత్తిరంగాన్ని అభివృద్ధిచేసి ఉపాధి కల్పనను పెంచేందుకుగాను ఈ నగరాలను వృద్ధిచేస్తామని వివరించింది. పదిరాష్ట్రాలపరిధిలోఈ ఆరు పారిశ్రామిక కారిడర్లు, పారిశ్రామిక పార్కులుఉంటాయి. ఇవన్నీ కేవలంపారిశ్రామిక నగరాలుగానే అభివృద్ధిచేయాలని వీటితోపాటు నివాసిత, వాణిజ్య సంస్థల ఏర్పాట్లు కూడా ఉంటాయని కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతాలన్నీ కూడా పారిశ్రామిక నగరాలకు మణిహారంగా నిలుస్తాయని చెప్పారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనుగుణంగా అంతర్జాతీయ వాణిజ్య సరఫరాచెయిన్‌లో భారత్ పాత్రను మరింత శక్తివంతంచేస్తుందని మంత్రి వివరించారు. ఎన్ఐసిడిపిగా చెపుతున్న ఈ ప్రాజెక్టులో 28,602 కోట్లు పెట్టుబడులు ఉంటాయి. ఈ పారిశ్రామిక ప్రాంతాలన్నీ కూడా ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పుర పాటియాలా, మహారాష్ట్రలోని డిఘి, కేరళలోని పాలక్కడ్, యుపిలో ఆగ్రా, ప్రయాగరాజ్, బీహార్‌లోని గయా, తెలంగాణలో జహీరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు, కొప్పర్తి, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్,పాలి నగరాలున్నాయి. ప్రజల రాకపోకలు, రవాణా సేవల పరంగా కూడా మరింతగా తీర్చిదిద్దుతాయి. వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో భాగంగా ఈప్రాజెక్టులను చేపడుతున్నట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు. ఈ ప్రాజెక్టులకు అదనంగా ఇప్పటికే నాలుగు ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. మరో నాలుగు ప్రస్తుతం పూర్తయ్యేదశలో ఉన్నాయి. వీటితోపాటే కేబినెట్‌లో మరో 234 చోట్ల ఎఫ్ఎం రేడియోలు ఏర్పాటుచేసేందుకు ఆమోదం లభించింది. ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి, హైడ్రో విద్యుత్‌ప్రాజెక్టుల కోసం రాష్ట్రప్రభుత్వాలు ఈక్విటీ భాగస్వామ్యం ప్రోత్సహించాలని కేబినెట్ నిర్ణయించింది. కేంద్ర ఆర్థికసాయం కోసం ఈక్విటీ భాగస్వామ్యం కూడా తప్పనిసరి అని తేల్చారు. వ్యవసాయ రంగ మౌలికవనరుల నిధిని మరింతగా విస్తరించేందుకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే భారతీయ రైల్వేల్లో మల్టీ ట్రాకింగ్‌ప్రాజెక్టు ఏర్పాటుకు కూడా ఆమోదం తెలిపింది.

# కడప పారిశ్రామికాభివృద్ధికి 'ఇండస్ట్రియల్ హబ్' మంజూరు

- రూ. 2137 కోట్లతో ఏర్పాటు: కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్
- 54 వేల మందికి ఉపాధి




**రాజంపేట అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా పారిశ్రామిక హబ్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కడప ప్రగతికి ఇండస్ట్రియల్ హబ్ మణిహారంగా మారనుంది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం దేశవ్యాప్తంగా 12పారిశ్రామిక హబ్‌లు ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. అందులో కడప జిల్లాలో కొప్పర్తిలో పారిశ్రామిక హబ్‌ను 2137కోట్ల వ్యయంతో ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటన చేశారు. 2596ఎకరాల్లో పారిశ్రామిక అభివృద్ధి చేపడతామని పేర్కొన్నారు. తద్వారా 54వేల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కాగా జూలై 24న కేంద్ర బడ్జెట్‌లో కడపలో పారిశ్రామిక ప్రగతికి కీలక నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మళా సీతారామన్ ప్రకటించిన విశయం తెలిసిందే. అయితే బడ్జెట్‌లో తీసుకున్న ఈ నిర్ణయం తాజాగా కేంద్ర మంత్రి ప్రకటనతో పారిశ్రామిక ప్రగతి పరుగులకు అవకాశం ఏర్పడింది. వైసీపీ హయాంలో కడప పారిశ్రామిక ప్రగతి ఆశించిన స్థాయిలో జరగలేదు. కొంతమేరకు పనులు జరిగిన కొన్ని కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక పార్క్‌లో ఏర్పాటుఅయిన ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాలేదు.

ఏపీఐఐసీకి కొప్పర్తి పారిశ్రామిక పార్కులు 9వేల ఎకారాల భూములు అందుబాటులో ఉన్నాయి. వైజాగ్, చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా కొప్పర్తి పారిశ్రామిక వాడను కూడ హబ్‌గా ప్రకటించిన నేపధ్యంలో మహర్దశ లభించే అవకాశం ఉంది. ఇప్పటికే కొప్పర్తి పారిశ్రామిక వాడలో డిక్సన్ కంపెనీ ఉత్పత్తులు ప్రారంభించి 2300మందికి ఉపాధి కల్పిస్తోంది. అలాగే మౌళిక సదుపాయాలు కూడ కల్పించేందుకు ఇప్పటికే అడుగులు పడ్డాయి. బ్రహ్మంసాగర్ నుంచి నీటి సౌకర్యం కూడ ఏర్పాటుచేశారు. పారిశ్రామిక ఉత్పత్తులను రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ కూడ ఏర్పాటుచేసేందుకు టెండర్లు కూడ పూర్తయ్యాయి. తాజాగా కేంద్రం ప్రకటన కడప పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో దోహదం చేయనుంది.

# హైదరాబాద్‌కు చేరుకున్న కవిత

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలల పాటు తీహాడ్ జైల్లో వుండి మంగళవారం నాడు బెయిల్‌పై విడుదలైన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బుధవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. అంతకు ముందు ఆమె లిక్కర్ స్కాంకు సంబంధించి ఢిల్లీ ట్రయల్ కోర్టులో వర్చువల్‌గా ఢిల్లీ లోని బిఆర్ఎస్ కార్యాలయం నుంచి హాజరయ్యారు. ఈ కేసు విచారణ వాయిదా పడిన తరువాత ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం ఢిల్లీ నుంచి బయలుదేరి సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. కవిత వెంట ఆమె సోదరుడు మాజీ మంత్రి కెటిఆర్, మరో మాజీ మంత్రి హరీష్ రావు, భర్త అనిల్ కుమార్, ఎం పి వృద్దిరాజు రవిచంద్ర తదితరులు వి మానంలో హైదరాబాద్‌కు వచ్చారు.



బుధవారం హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వెణుతురుమల్లి గోపాల కృష్ణారావులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

# హైకోర్టుకు ఇద్దరు శాశ్వత జడ్జిలు

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వెణుతురుమల్లి గోపాల కృష్ణారావు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వారితో ప్రమాణం చేయించారు. ఇప్పటి వరకు వీరిద్దరూ అదనపు న్యాయమూర్తులుగా ఉన్నారు. వారిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని ఈ నెల 13న సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల ఆమోద ముద్ర వేశారు. జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి. డిగ్రీ వరకు అక్కడే చదివారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 2008లో నేరుగా జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. ఫ్యామిలీ కోర్టు, ఎస్సీ, ఎస్టీ కోర్టు, సిబిఐ కోర్టు, వ్యాట్ ట్రిబ్యునల్ చైర్మన్, విశాఖపట్నం, ప్రకాశం, తూర్పు గోదావరి జిల్లాలకు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందారు.

జస్టిస్ వెణుతురుమల్లి గోపాల కృష్ణారావు స్వస్థలం కృష్ణాజిల్లా చల్లపల్లి. 1994లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. 2007లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందారు. మరోసారి పదోన్నతిని పొంది 2016 నుండి అదనపు జిల్లా జడ్జిగా శ్రీకాకుళం, తిరుపతిలో న్యాయసేవలు అందించారు. గుంటూరు మొదటి అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తుండగా హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందారు.

# మూడేళ్లలో పోలవరం పూర్తి

చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కేంద్రానికి ధన్యవాదాలు, పోలవరం చాలా సున్నితమైన ప్రాజెక్టు, అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలన్నారు. గోదాట్లో మునిగిన పోలవరం మళ్లీ గట్టెక్కింది. ఇప్పుడు కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించడం మంచిదని విదేశీ నిపుణులు తెల్చి చేప్పారు. రూ.992 కోట్లుతో కొత్త డయాఫ్రమ్‌వాల్ నిర్మిస్తామన్నారు. 41.15 మీటర్లు ఎత్తులో మొదటి దశ ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలన్నది మా లక్ష్యం అన్నారు. పోలవరం నిర్మాణం త్వరిత గతిన నిర్మించే దిశలో ప్రభుత్వం అడుగులు ఉంటాయన్నారు. పరిశ్రమల విషయంలో మన ప్రభుత్వం పెట్టిన నోట్స్‌ను కేంద్రం అంగీకరించిందని సిఎం చంద్రబాబునాయుడు ఇదే మీడియా సమావేశంలో తెలిపారు.. దేశంలో మొత్తం 12 పారిశ్రామిక కారిడార్‌లు నిర్మిస్తుంటే ఎపిలో మూడు కారిడార్‌లు అందులో ఉన్నాయన్నారు. వీటి విలువ మొత్తం రూ.28వేల కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించా రన్నారు. కడప జిల్లా కొపర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పారిశ్రామిక హబ్‌లు వస్తున్నట్లు తెలిపారు. కృష్ణ పట్టణానికి కుడా అనుమతినిచ్చారు. నక్కపల్లి ఫార్మా క్లస్టర్ కుడా వస్తోందన్నారు. ఇవన్ని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కారణమవుతాయన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రానికి మంచి రోజు అని చంద్రబాబు అన్నారు

# ఎంపి మోపిదేవి

జగన్ ఆయనకు ఎంఎల్‌సి పదవి కట్టబెట్టి మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. అయితే అప్పటి మంత్రి వర్గంలో ఉన్న పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపీదేవిలను శాసనసభ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలిపారు. రాజ్యసభ సభ్యునిగా మోపిదేవి వెంకటరమణ వ్యవహరిస్తున్నారు.

# సామర్థ్యం పెంపు

న్నామన్నారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. కాగిత రహితంగా ఈ-క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం ఈ-క్యాబినెట్ నిర్వహించింది. ఆ తర్వాత వచ్చిన వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదు. తిరిగి ఈ విధానాన్ని టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం మళ్లీ దాన్ని పునరుద్ధరించింది. మంత్రి మండలి అజెండా మొదలుకొని నోట్స్ వరకు ప్రభుత్వం ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందచేసింది. ఈ-క్యాబినెట్ నిర్వహణపై మంత్రుల పిఎలకు సాధారణ పరిపాలనకు శాఖ ఇప్పటికే శిక్షణ ఇచ్చింది. అయినప్పటికి క్యాబినెట్ భేటీకి ముందు కొద్దిసేపు మంత్రులకు శిక్షణ ఇచ్చారు. మంత్రిమండలి వైకాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని క్యాబినెట్ రద్దు చేసి, గతంలో ఉన్న సంప్రదాయ టెండరింగ్ పద్ధతినే పునరుద్ధరించే ప్రతిపాదపపై సుదీర్ఘకాలం చర్చించింది. సాగునీటి సంఘాల ఎన్నికలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసే వీలుంది. పోలవరం ఎడమ ప్రధానకాల్వ సామర్థ్యం 6వేల క్యూసెక్కులకు పెంపుపైనా చర్చించారు. ఆ దిశలో మంత్రి మండలి ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్ పైనా చర్చించింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని మంత్రి వర్గం రద్దు చేసింది. పాత విధానం లోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అబ్కారీ శాఖ పునర్వవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దుకు ఆమోదం తెలిపింది. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటో తొలగింపు, నాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అంగీకారం తెలిపింది. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్దరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ పనుల్లో ప్రస్తుత కాంట్రాక్ట్ సంస్థనే కొనసాగించేందుకు అనుమతినిచ్చింది.

వివాదాల్లోని భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ క్యాబినేట్ భేటీ నిరుద్యోగులకు శుభవార్తను తెలిపే దిశలో నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి ఎపి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి 2,771 కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటైన క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై క్యాబినెట్‌లో చర్చ సాగింది. 2014లో చివరిసారిగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫొటోలతో కూడిన పాసు పుస్తకాల స్థానంలో కొత్తగా 21 లక్షల పుస్తకాలను రైతులకు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే గత ప్రభుత్వం 77 లక్షల సర్వే రాళ్ళపై ముద్రించిన ఫొటోలను చెరిపి వాటిని వినియోగించుకునే విషయం పైనా చర్చసాగింది. కొత్తగా 2,774 రేషన్ షాపుల ఏర్పాటుపై క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలు వచ్చాయి. విజన్ 2047 రూపకల్పనపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది.

ఎపిలో కొత్త మద్యం పాలసీ తెచ్చే అంశంపైనా క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలు వచ్చాయి. ఉచిత ఇసుక విధానాన్ని సులభతరం చేసేందుకు తీసుకునే నిర్ణయాల పైనా క్యాబినెట్‌లో మంత్రులు, ముఖ్యమంత్రి చర్చించారు.

**మంత్రుల వందరోజుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టు**

వంద రోజుల పనితీరుపై మంత్రులకు ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వనున్నట్లు సిఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. జనసేన మంత్రుల రిపోర్టు పవన్ కల్యాణ్‌కు అందజేస్తామని చెప్పారు. కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు వివాదాస్పదంగా వ్యవహరించడంపై చంద్రబాబు సీరియస్ అయినట్టు తెలిసింది. కొందరు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని మండిపడ్డారు. కుటుంబ సభ్యుల ప్రవర్తన మితిమీరకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు ఎమ్మెల్యేలదే అని వెల్లడించారు. ఒకరిద్దరు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వం చేసే మంచి అంతా పోయి నేతల తీరే హైలెట్ అవుతోందని సిఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం క్యాబినెట్ భేటీ ముగిశాక అంతర్గతంగా రాజకీయ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.

రివర్స్ టెండరింగ్ విధానంపై ముఖ్యమంత్రి మంత్రుల మద్య కీలక చర్చ జరిగింది. గత ప్రభుత్వం మాయ చేయడానికే రివర్స్ టెండరింగ్ విధానం ప్రవేశపెట్టిందని మంత్రులు అభిప్రాయపడ్డారు ఇసుక పాలసీ ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టే ఏ అంశంలోను మంత్రులు వేలు పెట్టవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కుటుంబసభ్యుల ప్రాధాన్యత తగ్గించాలని ఆదేశించారు.

అన్నా క్యాంటీన్స్. అమరావతి రాజధాని నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన్మభూమి 2.0ను అమలులోకి తెస్తున్న నేపథ్యంలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం పెంచాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశంలో మాట్లాడుతూ మన నిర్ణయాలు అభిప్రాయాలు నేరుగా సిఎం చంద్రబాబుకే తెలపాలన్నారు. శాఖా పరమైన నిర్ణయాల విషయంలోను ముఖ్యమంత్రి అనుమతి అనంతరమే ప్రకటన చేయాలన్నారు.



బుధవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం

# అక్టోబర్‌లో ప్రపంచ బ్యాంక్ రుణం

సమావేశాలు జరగనున్నాయి. వాటిలో అమరావతి నిర్మాణానికి సంబంధించి రుణ ప్రతిపాదనలపై చర్చించి ఖరారు చేసే అవకాశముంది. అమరావతి ప్రాంతంలో పర్యటన ముగిసిన అనంతరం సిఎం చంద్రబాబును ప్రపంచబ్యాంకు ప్రతినిధులు కలిసి, రుణం మంజూరు పట్ల సముఖత వ్యక్తం చేసారు.

# ఎపిని ఇంధన సామర్థ్య రాష్ట్రంగా మార్చుతాం

## - సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను బెస్ట్ ఎనర్జీ ఎఫిషియంట్ రాష్ట్రంగా మార్చుతామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ రంగంలో మార్పులకు శ్రీకారం చుట్టామని అన్నారు. సచివాలయంలో ఈఈఎస్ఎల్ సీఈఓ విశాల్ కపూర్, ఆ సంస్థ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ పెంచడానికి చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. పిఎంఏవై పథకంలో భాగంగా ఇళ్లకు ఇంధన సామర్థ్య పరికరాలు సబ్సీడీలో అందించడం, సబ్సీడీలో ఈ సైకిల్ ప్రభుత్వ ఉద్యోగులకు విద్యుత్ పరికరాలు సబ్సీడీలో అందజేయడంతో పాటు పలు అంశాలపై ఈఈఎస్ఎల్ సంస్థ ప్రతినిధులు సీఎంతో చర్చించారు. ఎలక్ట్రిక్ సైకిళ్లను సబ్సీడీలో డ్వాక్రా మహిళలకు విద్యార్థులకు అందిస్తామని ఈఈఎస్ఎల్ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎలక్ట్రికల్ సైకిల్ మోడల్స్‌ను సీఎంకు చూపించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఈఈఎస్ఎల్‌తో గృహ నిర్మాణ, ఇంధన, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మున్సిపల్ సహా పలు కీలక విభాగాలు కలిసి పనిచేస్తాయన్నారు. ఇందన సామర్థ్యంలో రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ఆర్థికంగా పర్యావరణ పరంగా లబ్ది చేకూరేలా విధానాలు ఉండాలని, ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఈఎస్ఎల్ ప్రతినిధులకు సూచించారు. ఆర్టీసీలో కూడా పెద్ద ఎత్తున విద్యుత్ వాహనాలను ప్రమోట్ చేస్తున్నామని, ప్రభుత్వ భవనాల్లో కూడా సోలార్ వినియోగం పెంచబోతున్నట్టు తెలిపారు. ఎనర్జీ జనరేషన్‌తో పాటు సేవింగ్ కూడా ముఖ్యమని సీఎం అన్నారు. స్వల్పకాలి ప్రయోజనాలతో పాటు దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. గతంలో రాష్ట్రంలో 25 లక్షల ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటుచేశామని, కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటి నిర్వహణను గాలికొదిలేసిందని అన్నారు. దీని వల్ల 60 శాతం వీధి దీపాలు మాత్రమే వెలుగుతున్నాయని అన్నారు. త్వరలో మళ్లీ ఎల్ఈడీ దీపాల వెలుగులు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వివరించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 28/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 272650
2nd Prize Rs.7000/- 52344
3rd Prize Rs.3500/-
08134 12945 18560 26197 37763
50469 67609 75162 96112 97350
4th Prize Rs.200/-
0831 0947 1807 4414 4791
5286 5397 6366 7943 8893
5th Prize Rs.100/-
0119 0290 1124 1362 1886
2470 3426 3830 4281 4910
6th Prize Rs.50/-
0397 2073 3671 5132 7086 8769
0506 2164 3680 5189 7139 8773
0534 2313 3982 5192 7214 8821
0625 2713 4129 5282 7224 8934
0661 2738 4202 5363 7389 9075
0790 2802 4231 5639 7420 9111
0857 2840 4466 5658 7705 9224
1098 2979 4574 5848 7735 9493
1263 3021 4630 5884 7795 9506
1280 3035 4714 5926 7869 9530
1343 3107 4921 6056 7921 9535
1415 3140 4938 6088 7955 9553
1529 3198 4952 6189 8214 9606
1583 3209 4973 6361 8242 9641
1640 3260 5010 6480 8257 9899
1663 3446 5053 6553 8290
1757 3567 5129 6602 8416

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 553220
2nd Prize Rs.7000/- 60568
3rd Prize Rs.3500/-
04115 12153 13838 18218 22194
23026 31581 59676 61608 98194
4th Prize Rs.200/-
1709 2381 4604 4837 6399
6749 7715 8105 8622 8794
5th Prize Rs.100/-
1110 1257 2559 2565 3615
3979 5094 5601 7148 7358
6th Prize Rs.50/-
0042 1832 2925 5098 6680 8317
0159 1926 2935 5149 6692 8569
0314 1954 2994 5224 6736 8606
0330 1969 3090 5225 6836 8626
0406 1977 3166 5440 6984 8722
0756 1999 3535 5522 7322 8803
0864 2151 3547 5528 7449 8837
0897 2165 3548 5604 7548 8850
0957 2224 3787 5778 7616 8936
1013 2288 3795 5781 7669 8992
1038 2430 4049 5836 7701 9040
1178 2452 4247 6330 7777 9268
1319 2466 4252 6362 7779 9648
1447 2531 4321 6367 7799 9736
1621 2545 4407 6525 7802 9775
1627 2652 4456 6541 8065
1743 2780 4552 6591 8232

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 371826
2nd Prize Rs.7000/- 50301
3rd Prize Rs.3500/-
07474 18571 19426 21310 25697
32461 48096 57084 85401 97674
4th Prize Rs.200/-
1195 1196 2101 5132 5621
6948 7891 8068 8805 9999
5th Prize Rs.100/-
2542 2696 4385 4566 4654
4774 5010 6169 6406 8603
6th Prize Rs.50/-
0043 1741 3237 5468 7358 8678
0047 1778 3428 5546 7405 8749
0054 1786 3433 5598 7491 8866
0225 2007 3513 5772 7499 8879
0422 2102 3571 5818 7579 8894
0453 2105 4072 6108 7684 8918
0552 2111 4319 6184 7726 8941
0638 2211 4416 6267 7772 8973
0740 2380 4539 6415 7841 9008
0742 2487 4568 6493 7913 9268
0863 2844 4806 6537 7991 9428
0964 2845 4878 6704 8065 9462
1279 2927 5017 6705 8114 9623
1500 2992 5077 7087 8194 9798
1560 2993 5221 7146 8413 9956
1626 3122 5329 7182 8578
1719 3205 5465 7226 8588

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 716146
2nd Prize Rs.7000/- 80100
3rd Prize Rs.3500/-
15496 27328 28276 32145 39862
42325 55441 81036 82164 89631
4th Prize Rs.200/-
1624 2211 2763 4111 4587
4706 5909 6101 7176 7424
5th Prize Rs.100/-
1062 2018 2047 2176 3388
6133 7531 7780 8942 9282
6th Prize Rs.50/-
0116 1415 3386 4826 6489 9084
0149 1528 3467 5010 6498 9146
0191 1793 3546 5040 6528 9181
0215 1844 3560 5086 6592 9290
0218 2023 3664 5112 6696 9335
0282 2035 3723 5219 6851 9408
0334 2056 3791 5244 7009 9430
0537 2235 3798 5410 7222 9431
0691 2270 3900 5430 7406 9462
0751 2305 3920 5571 7605 9479
0895 2443 3935 5645 7824 9634
1016 2602 4048 5717 7881 9706
1240 2986 4270 5723 7901 9813
1304 3126 4357 5856 8114 9901
1334 3183 4501 6226 8715 9970
1349 3213 4522 6238 9005
1406 3266 4790 6313 9023

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 957439
2nd Prize Rs.7000/- 37732
3rd Prize Rs.3500/-
06233 17481 19364 22958 39289
49803 51105 55450 60049 96056
4th Prize Rs.200/-
0085 0681 1066 2435 3054
3345 3766 5159 5344 6114
5th Prize Rs.100/-
0407 0525 0889 3676 4386
6557 7141 7699 8333 9779
6th Prize Rs.50/-
0050 2215 3433 5074 7065 8745
0176 2297 3472 5137 7101 8820
0599 2348 3698 5282 7107 8871
0603 2431 3789 5403 7413 8883
0665 2486 3944 5485 7509 8966
0747 2575 4130 5859 7554 9058
0873 2658 4180 6010 7777 9110
0875 2740 4242 6023 7827 9126
0904 2765 4344 6098 7861 9270
1259 2799 4346 6279 7868 9318
1409 2860 4347 6347 7932 9386
1466 2976 4757 6371 8105 9680
1648 3040 4829 6468 8131 9864
1761 3366 4831 6573 8282 9899
1878 3389 4876 6891 8325 9993
1976 3393 5063 6980 8339
2179 3411 5072 7058 8696

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 244180
2nd Prize Rs.7000/- 66456
3rd Prize Rs.3500/-
03139 09815 09958 12833 18018
44603 45397 55280 78773 79793
4th Prize Rs.200/-
0167 0249 2189 2663 4374
5106 5186 6591 7625 8807
5th Prize Rs.100/-
0542 2112 4962 5169 6309
8757 8782 8837 9100 9732
6th Prize Rs.50/-
0023 1877 3932 5482 7494 8853
0166 1927 4199 5554 7753 8916
0207 2007 4363 5876 7800 8936
0242 2382 4411 6033 7825 8950
0402 2557 4418 6104 7919 9003
0455 2678 4433 6184 7932 9080
0563 2816 4527 6326 7970 9322
0758 2829 4542 6443 8175 9611
0883 2905 4634 6544 8304 9618
0889 3059 4673 6763 8330 9650
1109 3175 4711 6873 8336 9660
1140 3218 4925 6994 8561 9713
1600 3408 5188 7155 8623 9739
1681 3555 5198 7317 8746 9825
1700 3598 5295 7320 8803 9984
1707 3836 5374 7335 8821
1866 3894 5403 7438 8823

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 853230
2nd Prize Rs.7000/- 33840
3rd Prize Rs.3500/-
03676 03814 09061 09594 19361
42055 51361 62525 62544 80732
4th Prize Rs.200/-
1187 2565 2647 4848 4931
5114 5155 5531 7806 9213
5th Prize Rs.100/-
0963 1634 2291 4148 4728
5006 5068 5619 7020 8608
6th Prize Rs.50/-
0022 1656 2932 5344 7595 8933
0173 1790 3282 5348 7636 9046
0272 1901 3486 5666 7683 9127
0293 1950 3489 5896 7922 9163
0294 2074 3556 6065 8013 9292
0313 2103 3623 6341 8095 9316
0419 2205 3912 6433 8115 9330
0525 2267 4182 6495 8121 9484
0568 2298 4194 6650 8216 9545
0982 2356 4321 6850 8222 9592
1027 2389 4444 6859 8277 9639
1268 2433 4534 6871 8293 9761
1350 2686 4742 7073 8357 9863
1376 2729 4813 7100 8539 9873
1407 2758 5231 7107 8625 9996
1506 2791 5242 7242 8654
1611 2918 5328 7287 8662

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 177648
2nd Prize Rs.7000/- 92710
3rd Prize Rs.3500/-
04975 17861 31960 41451 54587
55897 60286 69501 83949 99366
4th Prize Rs.200/-
0017 1042 5003 6511 6930
7159 7880 8616 8809 9302
5th Prize Rs.100/-
1323 1363 1965 3083 4254
5081 7338 7382 9519 9747
6th Prize Rs.50/-
0048 2262 3630 5155 7268 8582
0054 2288 3727 5316 7274 8641
0108 2322 3766 5416 7693 8714
0241 2336 3855 5555 7727 8718
0626 2380 4020 5557 7790 8794
0680 2610 4114 6043 7812 8847
0744 2634 4396 6054 7918 8969
0861 2646 4444 6198 8051 9101
0869 2759 4488 6298 8120 9197
1804 2808 4496 6305 8212 9754
1810 2867 4656 6443 8276 9768
1931 2875 4739 6885 8331 9865
2074 3191 4876 7118 8364 9872
2080 3231 4902 7125 8411 9890
2097 3442 4908 7135 8508 9932
2211 3536 4937 7140 8531
2242 3543 4948 7157 8564

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 745648
2nd Prize Rs.7000/- 28512
3rd Prize Rs.3500/-
04860 50122 55184 65895 72103
91653 91809 92532 94043 97807
4th Prize Rs.200/-
0945 3128 5711 6170 7096
8323 8393 8660 9406 9850
5th Prize Rs.100/-
1147 3426 3783 3785 5392
5456 5697 5718 6552 9911
6th Prize Rs.50/-
0162 2770 4061 5543 6601 8794
0451 2852 4229 5637 7001 8872
0596 3093 4324 5738 7065 8983
0634 3228 4527 5800 7156 9006
0688 3232 4534 5869 7261 9125
1049 3283 4554 5966 7485 9172
1231 3443 4597 6017 7582 9206
1419 3519 4744 6198 7588 9286
1449 3523 4770 6287 7642 9377
1655 3621 4829 6318 8005 9544
1714 3728 4962 6331 8039 9571
1873 3736 4975 6367 8068 9589
2013 3759 5061 6467 8091 9697
2233 3825 5255 6482 8195 9773
2245 3920 5388 6510 8202 9907
2487 3930 5438 6521 8243
2717 3984 5506 6534 8607

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 948981
2nd Prize Rs.7000/- 61774
3rd Prize Rs.3500/-
15382 26294 26505 26812 48202
59429 61446 72571 83607 94463
4th Prize Rs.200/-
0727 1899 3182 3685 4672
4879 8106 8658 8819 9117
5th Prize Rs.100/-
1731 4230 5356 5551 5801
6647 8685 9356 9367 9557
6th Prize Rs.50/-
0064 2196 3526 5171 6564 8451
0085 2307 3540 5275 6729 8964
0093 2352 3541 5520 6872 9049
0509 2371 3650 5648 7082 9296
0533 2506 3721 5825 7167 9335
0861 2551 3727 5920 7192 9414
0956 2607 3776 5959 7216 9440
1220 2657 4117 6130 7314 9479
1294 2751 4162 6136 7843 9499
1346 2772 4305 6180 7883 9513
1453 2872 4312 6186 7884 9569
1624 2897 4505 6195 8032 9763
1664 3069 4548 6220 8186 9798
1708 3158 4668 6443 8272 9904
1765 3161 4682 6458 8283 9913
1978 3468 4882 6519 8314
2026 3521 4949 6552 8384

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 469125
2nd Prize Rs.7000/- 82497
3rd Prize Rs.3500/-
14584 25436 25851 36596 47155
47626 58561 69270 71648 93397
4th Prize Rs.200/-
0115 0919 1177 3054 3101
3776 5448 5824 8213 9806
5th Prize Rs.100/-
0524 1830 2104 3540 6357
6636 7307 7401 8003 8836
6th Prize Rs.50/-
0109 1306 2725 4391 6460 8450
0265 1307 2732 4412 6595 8488
0272 1407 2893 4464 6748 8506
0493 1533 3226 4852 6802 8646
0497 1558 3228 4895 6829 8682
0508 1562 3266 5183 6943 8941
0548 1596 3430 5513 7125 9181
0696 1671 3445 5565 7186 9212
0803 1762 3514 5604 7193 9276
0813 1882 3759 5711 7196 9288
0823 1958 3836 5893 7263 9455
0828 2000 4035 5942 7389 9678
1006 2164 4191 5970 7450 9696
1076 2242 4333 6046 7617 9852
1079 2302 4342 6051 7794 9915
1172 2547 4349 6124 7975
1175 2588 4354 6364 8262

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 385900
2nd Prize Rs.7000/- 84764
3rd Prize Rs.3500/-
03485 10647 23271 26525 26924
44901 57025 62363 76007 79887
4th Prize Rs.200/-
1403 1424 3943 4933 6053
6243 6428 7212 7635 7805
5th Prize Rs.100/-
0068 1822 2585 4501 5080
6661 7276 8036 8378 8908
6th Prize Rs.50/-
0177 1720 3222 5038 7153 8977
0367 1780 3294 5321 7226 8996
0417 1869 3521 5355 7400 9045
0716 2030 3593 5366 7506 9090
0746 2170 3781 6042 7521 9139
0761 2241 3907 6054 7854 9165
0809 2451 3911 6109 7953 9182
0873 2503 4100 6419 8385 9335
1210 2696 4443 6607 8496 9387
1266 2708 4479 6642 8587 9403
1306 2787 4514 6652 8623 9679
1589 2829 4545 6668 8697 9735
1620 2854 4561 6773 8706 9816
1625 3022 4799 6837 8708 9914
1647 3095 4882 6838 8713 9942
1676 3124 4963 7010 8928
1702 3146 5002 7082 8956


# వైఎస్సార్సీ నుంచి వెళ్లే ప్రసక్తి లేదు..

## -ఎంపి విజయసాయి



**విశాఖపట్నం ఆగస్టు 28, ప్రభాతవార్త:** తాను వైఎస్సార్సీ పార్టీకోసం అంకితభావంతోపాటు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసానని ఎంపి విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఒక సంస ్ధ ద్వారా వ్యాప్తి చెందుతున్నటువంటి నిరాధా రమైన ఆరోపణలు తాను ఖండిస్తున్నానని వైఎస్సార్సీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి తెలియ పరిచారు. రాష్ట్రంలో తనను ఎదుర్కొనలేక తనను అడ్డంపెట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేసారని ఇప్పటికి వాటిని నిరూపించలేక పోయారని ఆయన తెలిపారు. ఒక ప్రముఖ మీడియా విభాగంలో తాను వైఎస్సార్సీ నుండి వైదొలగి మరో రాజకీయ పార్టీలో చేరుతున్నాట్లు వస్తూన్నా వార్తలు అవాస్తవమని ఆయన తెలిపారు.

# సిఎం చంద్రబాబుతో బిజెపి నేతల కీలక భేటీ

**విజయవాడ.ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండున్నర నెలలు దాటింది. ఇక నామినేటెడ్ పదవులపై టీడీపీ నాయకులు పలు ఆశలు పెట్టుకున్నారు. పొత్తులో భాగంగా ఎంఎల్ఏ సీట్లు త్యాగం చేసిన టిడిపి సీనియర్ నేతలు, మాజీ మంత్రులు కీలక నామినేటెడ్ పదవులు దక్కుతాయన్న ఆశతో ఉన్నారు. అయితే ప్రభుత్వంలో టీడీపీ భాగస్వామ్యంగా ఉన్న జనసేన, బీజేపీ నేతలు కూడ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు. దీంతో నామినేటెడ్ పదవుల నియామకాలలో ప్రతిష్టంబన కొనసాగుతోంది. ఈ తరుణంలో బిజెపి కీలక నేతలు టిడిపి అధినేత, సిఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఇది రాజకీయంగా ప్రాధాన్యతను సంచరించుకుంది. సిఎం చంద్రబాబుతో బిజెపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేవ్వరి భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు కూటమిలో నెలకొన్న అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. అలానే నామినేటెడ్ పదవుల్లోను బిజెపి నేతలకు ప్రాధాన్యతనివ్వాలని కోరినట్లు సమాచారం. చంద్రబాబుతో భేటీకి ముందు విజయవాడ లోని పురంధరేశ్వరి నివాసంలో బిజెపి నేతలు సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీ సిఎం రమేష్, రాష్ట్ర మంత్రి వై. సత్యకుమార్ యాదవ్, బిజెపి ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్‌రాజు, విప్ ఆదినారాయణరెడ్డి, ఎంఎల్ఏలు సుజనా చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డివ, డాక్టర్ పార్ధసారధి, ఎన్. ఈశ్వరరావు, రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ తదితరులు పురంధరేశ్వరి నివాసంలో సమావేశమయ్యారు. తాజారాజకీయ పరిణామాలతో పాటు రాష్ట్రంలో పార్టీనిబలోపేతం చేయడం, నామినేటెడ్ పదవులు, జిల్లాల వారీగా ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

# వేములవాడలో ఇక నిత్యాన్నదాన సత్రం

**వేములవాడ, ప్రభాతవార్త:** తిరుమల తరహాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్న దాన సత్రాన్ని ఏర్పాటు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిఆరు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి మంత్రి బుధవారం రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న కార్తీక మాసంలోగా భక్తులకు నిత్యాన్న సత్రం అందుబాటులోకి తీసుకు వచ్చేందుకుప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని మంత్రి కోరారు. రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ ఆలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామనిస్పష్టం చేశారు. రాజన్న కోడెల సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సిఎం, మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది శ్రావణ మాసం ఆరంభం నుంచి భక్తుల కోసం బ్రేక్ దర్శనాన్ని అమలులోకి తీసుకు వచ్చామని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా.1.38,
ఆరుద్ర సా.4.39,
వర్జ్యం తె.5.17-6.58,
దు.ఉ.10.12-11.02, 2) మ.3.12-4.02,
శుభసమయం : ఉ.7.40-8.20,
సా.4.15-5.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**వృషభం:** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. మిత్రుల కలయిక.

**కర్కాటకం :** గతంలో పోగొట్టుకున్న వస్తువులను దక్కించుకొంటారు. బాధ్యతలు రెట్టింపు కాగలవు.

**సింహం:** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లాభిస్తాయి. సద్వినియోగం చేసుకోండి.

**కన్య :** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**తుల :** వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. నూతన వస్తు, వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మకరం:** సోదరుల నుండి ధనలాభం పొందుతారు. కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది.

**కుంభం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పనులు సకాలంలో పూర్తి.

**మీనం :** ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇచ్ఛాపురంలో స్వల్పంగా కంపించిన భూమి

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) ఆగస్టు 28 ప్రభాతవార్త** :శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో భూమి స్వల్పంగా కంపించింది. బుధవారం వేకువజామున 3.42 సెకన్ల సమయంలో రెండు సెకన్ల పాటు 4.2 సెకన్ల సమయంలో ఒక సెకను పాటు భూమి కంపించింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రత్తకన్న, గొల్లవీధి, తోటూరు, లాలాపేట, తదితర ప్రాంతాల్లో భూమి కంపించినట్లు గుర్తించామని స్థానికులు చెబుతున్నారు. అయితే ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడం అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రజలకు మంచి చేసే దిశలో చర్యలు : మంత్రి పార్థసారధి



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సుపరిపాలనను అమలవుతుందని ఏపీ సమాచారశాఖా మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు.బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు.మంత్రి మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనలన్నింటికి ఆమోదం లభించిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే రేషన్ దుకాణాలోక్ల ఈ - పాస్‌మిషన్ల కొనుగోలుకు రూ.11.51 కోట్ల నిధులు విడుదలకు ఆమోదం లభించిందన్నారు. సాగునీటి సంఘాలకు త్వరలోనే ఎన్నికలను నిర్వ హించాలని మంత్రిమండలిలో నిర్ణయించడం జరిగిందన్నారు.సీఎం పేషీ, సీఎంవో అధికారుల పేషీల్లో 71 పోస్టు భర్తీకి మంత్రి మండలి నిర్ణయం తీసుకుందన్నారు. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలను ఆమోదిస్తామన్నారు., చిత్తశుద్ధితో అమరావతి, పోలవరం ప్రాజెక్టులను నిర్మించాలని సీఎం చంద్రబాబు అనుకున్నారు.ఆ దిశలో కేంద్రానికి వాస్తవ పరిస్థితులు వివరించారు. కేవలం రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రులు అమిత్‌షా, పాటిల్‌ను కలుసు కున్నారు. కేంద్రం పోలవరం విషయంలో రాష్ట్ర ప్రతిపాదనలకు అంగీకరించింది. కొత్త దయాఫ్రం వాల్ నిర్మాణానికి అంగీకరించింది.మూడుఇండస్ట్రీయల్ కారిడార్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి



**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) ఆగస్టు 28 ప్రభాతవార్త** అమెరికాలో ఎంఎస్ చదువుతున్న తెలుగు విద్యార్థి బీచ్‌లో మృతి చెందినట్లు కుటుంబీకులకు సమాచారం అందింది. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం మండపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తోన్న పెదిని కవిరాజురెడ్డి కుమారుడు పెదిని రూపేష్‌రెడ్డి (25) అమెరికాలోని డెలావర్‌లో ఉంటున్నాడు. హారీష్ బర్గ్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ (సాఫ్ట్‌వేర్) చదువుతున్నాడు. పది నెలల క్రితమే అక్కడికి వెళ్లాడు. బుధవారం సాయంత్రం సరదాగా స్నేహితులతో కలిసి జార్జ్ లేక్‌కి బోటు షికారు కోసం వెళ్లాడు. మొత్తం ఆరుగురు స్నేహితులు అందరూ భారతీయులే కాగా ఆంధ్రా తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. అత్యంత ప్రమాదకరమైన ఈ సరస్సులో బోటింగ్ చేస్తూ సరస్సు మధ్యలో రాయిపై ఫోటోలు దిగేందుకు వెళ్లారు. ఫోటోలు తీస్తుండగా రూపేష్‌రెడ్డితో పాటు తెలంగాణకు చెందిన రాజీవ్ అనే మరో స్నేహితుడు సరస్సులో జారిపడ్డాడు. వీరిలో రాజీవ్‌కు ఈత రావడంతో మిగిలిన స్నేహితులు రక్షించగలిగారు. రూపేష్ ఈత రాక సరస్సులో మునిగిపోవడంతో కొద్దిసేపటికి మృతి చెందాడు అమెరికా పోలీసుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అమెరికా రెస్క్యూటీం గాలించి మృతదేహాన్ని గుర్తించారు. రూపేష్ మేనమామ కాతిల హేమసుందర్‌రెడ్డి అక్కడికి సమీపంలోని న్యూజెర్సీలో ఉద్యోగం చేస్తున్నారు. ఒడిశా మాతుబందనకు చెందిన కవిరాజురెడ్డి స్థానిక పంజావీధిలో నివాసం ఉంటున్నారు. మృతుడు తల్లి పెదిని దనవతి గాయనిగా సుపరిచితురాలు.

రూపేష్ చెల్లి రూపిక కూడా కిజికిస్తాన్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో డాక్టర్ వృత్తి కొన సాగిస్తున్నారు. ఏకైక కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు బోరు విలపిస్తుండడంతో వీరిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. మృతదేహం ఇచ్ఛాపురం చేరు కునేందుకు రెండు రోజుల సమయం పడుతుందని చెప్పారు.

# ప్రాణాంతకంగా మారిన జాతీయ రహదారి

## ఒకే రోజు మూడు ప్రాణాలు బలి

## రూరల్ పరిధిలో ఒకరు, పప్పూరు పరిధిలో ఇద్దరు



నాయనపల్లి రాజేష్ ఫైల్‌ఫొటో



యాడికి వడ్డె శ్రీనివాసులు ఫైల్‌పొటో

**తాడిపత్రి, ఆగస్టు 28, ప్రభాత వార్త:** గుత్తి-తాడిపత్రి-కడప జాతీయ రహదారి బుధవారం ప్రాణాంతకంగా మారింది. గుత్తి-తాడిపత్రి మధ్యన పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి టోల్‌గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆర్జాస్ స్టీల్ కంపెనీ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. తాడిపత్రి మండలం బోడాయిపల్లికి చెందిన పుల్లమ్మ కొడుకు వివేకానంద(18) తాడిపత్రిలోని భవన నిర్మాణ పనులకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న స్కార్పియో వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యాడికికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులు(33), నాయనపల్లికి చెందిన బేల్దారి వడ్డే రాజేష్(33)లు తాడిపత్రి వైపు నుంచి యాడికికి ద్విచక్ర వాహనంలో వస్తున్నారు. పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి టోల్‌గేటు-రైల్వేగేటు మధ్యకు రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలు ఒకదానిపై ఒకటి పడిపోవడం, జోరున వర్షం కురుస్తుండటంతో మొదట ఆనవాళ్లు గుర్తించడం కష్టంగా మారింది. స్థానికుల సహకారంతో పోలీసులు ఎట్టకేలకు వివరాలు కనుక్కొని కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. యాడికికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులుకు ఆరేళ్ల తర్వాత కలిగిన ఆరు నెలల బిడ్డ, భార్య ఉన్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేటి నుంచి సీమలో పలు రైళ్లకు హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28 ప్రభాతవార్త**రైలు ప్రయాణికుల సౌకర్యార్థం రాయలసీమ మీదుగా వివిధప్రాంతాల మధ్య తిరిగే పలురైలు సర్వీసులకు నేటి (గురువారం) నుంచి ఆరు మాసాలపాటు ప్రయోగాత్మకంగా హాల్టింగ్ (స్టాపింగ్) సదుపాయం కల్పిస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. ముంబై నుంచి నాగర్ కోయిల్‌వెళ్లే నెంబర్ 16339 ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 29 నుంచి, నాగర్ కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబర్ 02 నుంచి పీలేరు స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించారు. అలాగే తిరుపతి-కొల్హాపూర్- తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 30 నుంచి నందలూరు, ఓబుళవారి పల్లె స్టేషన్‌లోను, విశాఖపట్నం-కడప-శాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 17488/87 తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి నెంబరులోను, తిరుపతి- నిజామాబాద్-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 12793/94 రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి ఓబుళవారిపల్లె స్టేషన్‌లోను, కాచిగూడ నుంచి మధురై వెళ్లే నెంబర్ 22715 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 07 నుంచి,
మధురై నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 22716 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 08 నుంచి పీలేరు స్టేషన్‌లలో హాల్టింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# నేత్రదానంతో మరికొందరికి చూపు

## వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ పిలుపు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** మనిషి మరణానంతరం తన నేత్రదానంతో మరికొందరికి చూపు రప్పించవచ్చని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్, జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్ పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకూ నిర్వహిస్తున్న జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రచార పోస్టర్ కరపత్రాన్ని ఆయన మంగళగిరి ఎపిఐఐసి భవన సముదాయంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దాదాపు 1312 మిలియన్ల మంది ప్రజలు నల్లగుడ్డు దెబ్బతినడం వల్ల అంధత్వంలో బధపడుతున్నారని చెప్పారు. వారికి నల్లగుడ్డు మార్పిడి శస్త్ర చికిత్సద్వారా తిరిగి చూపు తెప్పించవచ్చున్నారు. అందువల్ల ఆందరూ నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలియజేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం సంవత్సరానికి కేవలం 60 వేల నుండి 70వేల వరకూ మాత్రమే కార్నియా ను సేకరిస్తున్నామని ఆయన వివరించారు. మరణానంతరం మనం చేయగలలిగింది ఒక్క నేత్రదానమేనని, కావున అందరూ ముందుకు వచ్చి నేత్రదానానికి అంగీకార పత్రాలు అందచేయాలని ఆయన సూచించారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో ర్యాలీలు,
సమావేశాలు,విద్యా ర్థులతో క్విజ్ కాంపీటీషన్ల వంటి వాటిని నిర్వ హించి ప్రజల్లో నేత్రదాన ఆవశ్యకత పై అవగా హన పెంపొందించాలని ఆయన ఎన్‌పిసిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్‌ను ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమం లో అడిషనల్ డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్లు ,ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్ నూతన పిఎఫ్‌ఎగా వివేకానంద



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28 ప్రభాత వార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రిన్సిపల్ ఫైనాన్స్ అడ్వైజర్‌గా యస్. వివేకానంద బాధ్యతలు చేపట్టారు. ఈ పదవిలో పని చేస్తున్న ఎ.వెంకటరెడ్డి పదవి విరమణ గావించడంతో ఆయన స్థానంలో రైల్వే నిర్మానాల విభాగంలో ముఖ్య పరిపాలన అధికారిగా పని చేస్తున్న వివేకానందను రైల్వే జోనల్ పిఎఫ్‌ఏ బదిలీ చేశారు. భారతీయ రైల్వే అకౌంట్స్ సర్వీసెస్ 1989వ బ్యాచ్‌కు చెందిన వివేక రైల్వేలో అంచెలంచెలుగా ఎదుగుతూ.. ఛత్తీష్‌ఘడ్‌లోని బిలాస్ పూర్ కేంద్రంగా పని చేసే ఆగ్నేయ మధ్య రైల్వే జోన్‌లో పిఎఫ ఏగా, సింగరేణి కాలరీస్‌లో అకౌంట్స్ హెచ్‌ఆర్ విభాగం డైరెక్టర్‌గా, ఆంధ్రప్రదేశ్ భారీయంత్రాల ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థలో (ఏపిహెచ్‌ఎంఇఎల్) చైర్మన్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్ఫ్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పనిచేశారు.

# అన్న క్యాంటీన్లకు విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ, రూ.5 లక్షల విరాళం



అన్న క్యాంటీన్లకు విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ సీఎం చంద్రబాబుకు రూ.5 లక్షల విరాళం అందిస్తున్న దృశ్యం

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్లకు గుంటూరు నగరానికి చెందిన విశ్రాంత అధ్యాపకురాలు మేకా తులసమ్మ రూ.5 లక్షలు విరాళమిచ్చారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకురాలిగా సుదీర్ఘంగా సేవలందించి ఆమె ఉద్యోగ విరమణ చేశారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి చెక్కు అందజేశారు. అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు. ఆమె స్ఫూర్తిని కొనియాడారు.

మరింత అన్న క్యాంటీన్లు నిర్వహణకు సహకరించాలని కోరారు.

# హోం మంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:**స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది యొక్క డ్రస్ కోడ్‌ను మార్చుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తమ డ్రెస్ కోడ్ మార్చినందుకుగాను డాక్టర్ త్రివిక్రమ్ వర్మ డిజి ఎస్.పి.ఎఫ్, శ్రీ బివి రామిరెడ్డి ఐజి ఎస్.పి.యఫ్ ఆధ్వర్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది హోమ్ మంత్రి వంగలపూడి అనిత వారితో కృతజ్ఞతలు తెలిపారు.వారు మంత్రి అనిత కార్యాలయంలో ఆమెను కలుసుకున్నారు.పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. విజయవాడ జోన్ కమాండెంట్ ముద్దాడ శంకర్రావు , విజయవాడ అసిస్టెంట్ కమాంటెండ్ పి.వి.ఎస్.ఎన్. మల్లికార్జునరావు. సెక్రటేరియట్ సి.ఎస్. ఓ కె.కృష్ణమూర్తి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దిగుమతి అధికారులతో ప్రమోషన్ల ధమాల్

## మున్సిపల్ అధికారులు, సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త** రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో గత ప్రభుత్వం కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులను దిగుమతి చేసుకొని వారికి ఉన్నత పదవులు అంటగట్టి తమ పబ్బం గడుపుకున్నారని దాంతో మున్సిపల్ శాఖలో ఉన్న ప్రమోషన్ రావాల్సిన వారికి అన్యాయం జరిగిందనే అసంతృప్తి చోటు చేసుకుంది. ఈ నేపధ్యంలో ఇటీవల రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘం మంత్రిని కలిసి ఈ సారి బదిలీ ల్లో ఇతర శాఖల వారిని దిగుమతి చేసుకునే విదానాలకు స్వస్తి చెప్పి ఎంతో కాలంగా ప్రమోషన్లకు నోచుకొని వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు.రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి బదిలీలను చేపట్టారు. ఈ నేపధ్యంలో ఇప్పటికే 26 మంది కమిషనర్లను బదిలి చేసారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటిల్లోని నాయకులు తమకు అనుకూలంగా తాము చెప్పినట్లు నడచుకునే కమిషనర్లను ఎంపిక చేసుకున్నారు.

**50 మంది ఇతర శాఖల అధికారులు:** రాష్ట్రంలోని 123 మున్సిపాలిటిల్లో 50 మంది అధికారులకు కమిషనర్లుగా పదోన్నతులు పొందాల్సి ఉంది. అయితే గత కొంత కాలంగా మున్సిపల్ శాఖలోని వారికి ప్రయోషన్లు ఇవ్వక ఇతర శాఖల వారిని దిగుమతి చేసుకొని శాసనసభ్యులు పరిపాలన సాగించారు. ఈ నేపధ్యంలో మున్సిపాలిటిల్లో పరిపాలన స్థంభించింది. అభివృద్ధి మరుగున పడింది. నిధులు దుర్వినియోగమయ్యాయి. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఏకంగా టిడ్కొ ఇళ్ళు 236 అమ్ముకున్నారు.ఇక అభివృద్ధి మచ్చుకకు అయినా కానరాలేదు.రోడ్లకు మరమ్మత్తుల్లేదు. కాలువలు శుభ్రం చేసే దిక్కులేదు.ఇలా పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి కమీషనర్ల ప్రమోషన్ రావాల్సి ఉంది. మేనేజర్లు కమిషనర్లు అయితే కింది స్థాయి ఉద్యోగులు మేనేజర్లు అవుతారు.ఇలా జూనియర్ అసిస్టెంట్‌నుంచి పదోన్నత్తులు లభిస్తాయి. ఇక 30మంది ఇతర శాఖల అధికారులు కమిషనర్లుగా ఉన్నారు.

**పలు మున్సిపాలిటిలో ఇతర శాఖల అధికారులకు అనుమతి:** రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం కమిషనర్లను బదిలి చేసారు. ఈ నేపధ్యంలో కొందరు శాసనసభ్యులు ఇతర శాఖల వారికి అవకాశం కల్పించారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి మున్సిపాలిటికి తిరుపతి ఆడిట్ విభాగంలో పని చేస్తున్న ఓ అధికారికి అవకాశం కల్పించినట్లు సమాచారం. కానీ అధికారికంగా ఇంకా ఉత్తర్వులు వెలువడ లేదు.

# తిరుమల సమాచారం

## ఉత్సాహంగా కృష్ణాష్టమి ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో కృష్ణాష్టమి పర్వదినం మరుసటిరోజు బుధవారం సాయంత్రం సాంప్రదాయబద్ధంగా ఉట్లోత్సవం జరిగింది. శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై ఆలయం లోపల నుండి వెలుపలకు వచ్చి తొలుత ఆలయం ముందు ఏర్పాటుచేసిన ఉట్లను యువకులు కొట్టగా పర్యవేక్షించారు. అక్కడ నుండి మెల్లగా మాఢవీధుల్లో విహరిస్తూ కోలాహలంగా యువకులు ఉట్లను కొట్టగా స్వామివార్లు ఉత్సాహంగా ముందుకు కదిలారు. అంతకుముందు మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా పెద్దజీయంగారి మఠంకు వేంచేపుచేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. రాత్రి 8గంటల వరకు ఎంతో ఉత్సాహంగా ఉట్లోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, ఆలయ పేష్కార్ శ్రీహరి ,అర్చకులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## టిటిడికి ఆటోక్లినిక్ వాహనం విరాళం




**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షమంది యాత్రికులు వస్తున్న తిరుమల ఘాట్‌రోడ్లపై ప్రయాణించే భక్తుల వాహనాలు మరమ్మతుకుగురైనా, ప్రమాదాలకు గురైనా వాటిని వెంటనే తిరుపతికి తరలించేందుకు వీలుగా ఆటోక్లినిక్ వాహనం అందుబాటులోకి వచ్చింది. బుధవారం ఉదయం చెన్నైకి చెందిన ట్రిటికో ఇంజనీరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ కార్తీక్ 8క్షల రూపాయలు విలువగల ఆటోక్లినిక్ లారీని విరాళంగా అందజేశారు. ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణావిభాగం జిఎం శేషారెడ్డి, తిరుమల డిఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకంగా ప్రథమచికిత్సాకేంద్రాలు

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4నుండి 12వరకు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా భక్తులకోసం 8చోట్ల ప్రథమచికిత్సా కేంద్రాలను టిటిడి ఏర్పాటుచేస్తోంది. బ్రహ్మోత్సవాలకు అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన వైద్యసేవలకు ఈ అదనపు ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటుచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే తిరుమల,తిరుపతిలో శాశ్వతంగా ఆరు డిస్పెన్సరీలు,ఆరు ప్రథమ చికిత్సా కేంద్రాలలో భక్తులకు, ఉద్యోగులకు, స్థానికులు టిటిడి వైద్యసేవలందిస్తోంది. కాగా బ్రహ్మోత్సవాల్లో భక్తులకోసం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో రెండు, రాంభగీచా అతిధిగృహాలు, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదకేంద్రం, శిలా తోరణం, బాటగంగమ్మ ఆలయం, పాప వినాశనం, 7వమైలు ప్రాంతాల్లో ఆ అదనపు చికిత్సా కేంద్రాల్లో ప్రముఖ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచుతున్నారు.

## కపిలేశ్వరాలయంలో రేపు లక్షకుంకుమార్చన

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శివాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం (రేపు) కామాక్షి అమ్మవారికి లక్షకుంకుమార్చన జరగనుంది. శుక్రవారం ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆలయంలో గణపతిపూజ, లక్షకుంకుమార్చన నిర్వహిస్తారు.
సాయంత్రం 6గంటల నుండి స్వామిఅమ్మవార్లు తిరువీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు.

# మహిళలు అప్రమత్తంగా ఉండాలి

## - మీ రక్షణకు మేమున్నామంటూ మహిళా పోలీసుల భరోసా



**తిరుపతి,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం తిరుపతినగరంలో మహిళలు,యువతులు, విద్యార్థినుల రక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర పోలీసు డిజిపి సిహెచ్ ద్వారకతిరుమలరావు ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, మహిళా పోలీసులు ప్రత్యేకంగా వాహనాల్లో నగరమంతా తిరుగుతూ పలు రకాల నేరాల పై మహిళలు,యువతులకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు,యాత్రికుల రక్షణకు మేమున్నామంటూ భరోసాకల్పించేలా ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్,టిటిడి వసతి సముదాయాలు, బస్టాపులు, విద్యాకేంద్రాల పరిసరాల్లో నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్‌క్రైమ్, లోన్‌యాప్స్, మాయమాటలతో లోబరుచుకోవడం వంటి వాటిపై ,ఒంటరి మహిళలు, యువతులు రక్షణ కు చర్యలు వివరిస్తున్నారు. ఏదేని అత్యవసర సమయాల్లో బాధితులు, యువతులు 100, 112కు ఫోన్‌చేసి సమాచారం అందిస్తే సకాలంలో పోలీసుల సాయం పొందవచ్చని మహిళ పోలీసులు చైతన్యం కలిగిస్తున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 200 కిలోల గంజాయి పట్టివేత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై లారీలో భారీగా గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాడు సమీపంలో బుధవారం రాత్రి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. రాజమండ్రి వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న లారీని విశ్వసనీయ సమాచారంతో సిఐ జేమ్స్ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. లారీలో గోనె సంచుల్లో గంజాయిని గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసు కున్నట్లు సమాచారం. వివరాలు తెలియాల్సి ఉంది.

వార్త

స్నేహంపై ఆధారపడిన వ్యాపారం కన్నా వ్యాపార పరంగా ఏర్పడిన స్నేహమే మంచిది.

-సిడ్నీ స్మిత్

# 'తెలుగు'పై ఆర్భాటమేనా?

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించి అందరు పెద్దలు పదేపదే చెప్తూనే ఉంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరిఎందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపిలేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగుభాష పరిస్థితి కూడా ఏమంత ఆశాజనకంగాలేదు. భారతదేశంలో అత్యధిక మంది మాట్లాడే భాషల్లో మొన్నటివరకు మూడోస్థానంలో ఉన్న తెలుగు నేడు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగు ప్రస్తుతం నిరాదరణకు లోనవుతుందేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ వాత్సాల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రపంచ మహాసభల గూర్చి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. భాష కోసం ఒక మహాసభ ఏర్పాటు చేయడం దేశంలో మొదటిసారిగా 1975లో తెలుగుకోసమే ప్రారంభమైంది. ఆ తర్వాతనే పొరుగునున్న తమిళులు తమ భాషకోసం సభలు ఏర్పాటు చేయడం ఆరంభించారు. 2017లో తెలుగు మహాసభలను తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున నిర్వహించింది. ఇదంతా తెలుగు భాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగు వెలుగు నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్యప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి పరిశీలిస్తే ఆవేదన కలగక తప్పదు. ఇదంతా పరాయి ప్రభువులో, మరెవరో చేస్తున్నది కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిన మాట వాస్తవం కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులను గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడవచ్చు. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపైన అభిమానం పెంచుకోవడం తప్పు కాదు. మాతృభాషగా విశేష స్థానాన్ని కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలం ఇవ్వడం క్షమించరాని విషయం. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో అధికశాతం ఉన్నత విద్యతోసహా సాంకేతిక శాస్త్రం, వైద్య విద్యకు సంబంధించి పుస్తకాలన్నీ తమతమ భాషల్లో తయారు చేసుకుంటున్నారు. కానీ భారత్‌లో ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగు బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించేపాఠశాలలు కనుమరుగైపోతున్నాయి. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగులో తమ భావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే రోజులు దాపురించాయి. అలాని పాలకులు తెలుగుకు ఏమీచేయడం లేదనిచెప్పడం లేదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. 1966మే 14న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగును అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలు, ఫైళ్లు అన్నీతెలుగులోనే ఉండాలని నిర్దేశించారు. ప్రాథమికస్థాయి నుంచే తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. అవన్నీ పక్కనపెట్టి నేడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. జీవిత సారాంశాన్ని ఒడబోసి రచించిన సుమతీ, వేమనలాంటి శతకాలు మరుగునపడిపోతున్నాయి. రానురాను తెలుగు కనుమరుగైపోతున్నదని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదన అర్థం చేసుకునేవారు లేకుండాపోయారు. ఇదంతా ఒకఎత్తయితే తెలుగు అమలుకు ఏర్పాటుచేసిన అధికార భాషా సంఘాలు అలంకారప్రాయంగా తయారయ్యాయి. తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం, అశ్రద్ధ సామాన్యులకు సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. సాక్ష్యాత్తు గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ చేసిన సర్వేలోవిస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆంగ్ల భాష అంతగా రాని కిందిస్థాయి పోలీసు ఉద్యోగులతో చార్జ్‌షీట్లు తయారు చేయడం, ప్రధానంగా బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలను తర్జుమా చేయడంలో విఫలం కావడం, న్యాయస్థానాల ముందుకు వచ్చేసరికి బాధితులు చెప్పేదానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాలు ఉండడంతో అనేక కేసులు వీగిపోతున్నాయి. ఒక్కపోలీసు శాఖలోనే కాదు. ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆంగ్లంలో జరుగుతుండడంతో సామాన్యులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమావేశాల్లో చాలా వరకు తెలుగులో మాట్లాడడం, ఆదేశాలు ఇవ్వడం తెలుగు అభిమానులకు ఎంతో ఆనందం కలిగించింది. న్యాయస్థానాల్లో తీర్పులు కూడా పూర్తిగా తెలుగులోనే ఇవ్వగలిగితే బాధితులకు అర్థమయ్యే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధిగా కృషి చేస్తే ఎంతో మేలు చేసినవారవుతారు.

విషయం తెలిసిన వాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు, తెలియనివాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.



తిరువళ్లువర్

ధైర్యం ఒక ఆయుధం. దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలవుతాయి.



డబ్ల్యు విల్సన్

# ప్రజావాక్కు



### వ్యాధులను అరికట్టాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యాతోపాటు విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో కుటుంబాలకు కుటుంబాలే మంచానపడుతున్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం లోపించడం వల్ల పరిస్థితి ఇంకా తీవ్రంగా మారింది. గత పది రోజులనుండి పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. ప్రతిసంవత్సరం సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కారం చూపడంలేదు. ప్రభుత్వం అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా ఉన్నాయి. డెంగ్యూ, విషజ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయనీ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైనన్ని మందుల, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్యపరికరాలు లేవు. ప్రభుత్వ ఆస్పత్రులు కూడా రోగులతో నిండిపోతున్నాయి.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

### సిపిఎస్ కాదు ఓపిఎస్ అమలు చేయాలి

ఇటీవల కేంద్రం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకువచ్చిన జిపిఎస్‌లు ఓపిఎస్‌కు ప్రత్యామ్నాయంకాదు. ఉద్యోగులు కోరుకుంటున్నది ఓపిఎస్ మాత్రమే అని, అదే అమలుచేయాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకాన్ని ఉద్యోగులు కోరుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల దయతలచాలని అనుకుంటే పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి. ఉద్యమాలు ఉధృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓపిఎస్ అమల్లోకి తీసుకురావాలి. ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని తీసుకురావాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### బిజెపి విలక్షణ పార్టీకాదు

పశ్చిమబెంగాల్‌లో మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటన ప్రతిపక్ష బిజెపికి బాగా కలిసొచ్చింది. దీన్ని అవకాశంగా చూసుకుని మమత ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని ఆపార్టీ ప్రయత్నిస్తుంది. రాష్ట్రపతిపాలన విధించే ఆలోచన కూడా చేస్తుంది. దేశవ్యాప్తంగా ఆందోళనలు విస్తరించడం ఇవన్నీ పథకం ప్రకారం జరిగినవే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పారదర్శకంగా ఉండాలి

ఇటీవల తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం తమఎన్నికల హామీలో భాగంగా కొత్త రేషన్‌కార్డులు జారీ కోసం ప్రక్రియ మొదలెట్టింది. ఇది ముమ్మాటికి హర్షణీయం. ఇందులో ఆచితూచి వ్యవహరించాలి. కొత్త కార్డులజారీ పారదర్శకంగా ఉండాలి. బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదిగో అదిగో అని ప్రజలను ఊరించింది. కానీ జారీచేయలేదు. ఇక ఈప్రభుత్వం జారీ చేసేందుకు కృషి చేస్తుంది. ఇక్కడ ఆలోచించాల్సిన అవసరం కొంత ఉంది. ఈకొత్తరేషన్ కార్డులు ఇష్టానుసారంగా కాకుండా అసలైన అర్హులకే చెందాలి. అంతేకానీ పార్టీల వారికి అధికారం పార్టీ నేతలకువారి అనుచరులకు అందకుండా అడ్డుకోవాలి. రాష్ట్రంలో ఎంతోమంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. అటువంటి వారికి మాత్రమే ఈకార్డులు అందేలా జాగ్రత్త పడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### వృత్తి సురక్షితమైతేనే సమాజానికి ఆరోగ్యం

కోల్‌కత్తా హత్యోదంతం నేపథ్యంలో జూనియర్ డాక్టర్ల నిరసనలు, చర్చల ద్వారా దేశవ్యాప్తంగా ఆస్పత్రుల్లో సిబ్బందిపై దాడుల అంశం తెరపైకి వచ్చింది. వైద్యులపై, ఆస్పత్రులపై దాడులు అనాదిగా వస్తున్నా, అవి మరింతగా ఆందోళనకర స్థాయిలోపెరగడం దేశవ్యాప్తసమస్యగా మారింది. వీటికి అడ్డుకట్ట వేయడం సమాజ ఆరోగ్యానికి తక్షణ అవసరం. డాక్టర్లు, ఇతర సిబ్బంది రోగులపట్ల సానుభూతితో ఉండాలి. తగు సమయమిచ్చి ఓదార్పు చూపించాలి. తోటిడాక్టర్ గానీ, ఆస్పత్రి గానీ ఒక రోగిపట్ల అమానుషంగా వ్యవహరిస్తే ఒక బాధ్యత కల వృత్తి నిపుణునిగా స్పందించి రోగివైపు నిలబడాలి. తప్పించి కొలీగ్ పేరుతో తప్పుని అన్యాయంగా వెనకేసుకు రాకూడదు. పవిత్రమైన వైద్యవృత్తి సురక్షితమైతేనే సమాజానికి ఆరోగ్యం.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ఆస్పత్రుల సంఖ్యను పెంచాలి

గత ప్రభుత్వం ముందుచూపుతో హైదరాబాద్ నలుమూలాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. అయితే ఉత్తర తెలంగాణలో ఎంజిఎం మీద చాలా ఒత్తిడి పడుతుంది. మళ్లీ ప్రైవేట్ ఆస్పత్రులలో కోతలుపెరిగాయి అని వివిధ నివేదికలు తేటతెల్లం చేస్తున్న నేపథ్యంలో ఆస్పత్రుల సంఖ్య మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ఏప్రభుత్వమైనా అధికారంలో ఉన్నప్పుడు మునుపటి ప్రభుత్వం ప్రారంభించిన మంచిని కొనసాగించి ముందుకు అడుగు వేయాలి..

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తెలుగు భాషకు పునర్వైభవం తేగలమా?

**అంతర్జాతీయ భాషగా ప్రపంచ దేశాల ప్రజలు ఆదరిస్తున్న ఆంగ్ల మాధ్యమాన్ని ఉపాధి కోసం స్వీకరించడం సమంజసమే. అయితే ఇదేసందర్భంలో మన మాతృభాషను విస్మరించడం అసమంజసం. 'హస్తినకు రాజైనా అమ్మకు కొడుకే కదా' అనే తెలుగు నానుడి అర్థవంతమైన భావాన్ని స్ఫూరింప చేస్తున్నది. ఇతర దేశాల్లో స్థిరపడ్డ తెలుగు వారు తెలుగు భాషా ఔన్నత్యం చరిత్ర పుటల్లో గత జ్ఞాపకంగా ఒదిగిపోతున్న సూచనలుస్పష్టంగా అగుపిస్తున్నాయి. తెలుగు భాష క్రమేపీ పతనావస్థకు చేరుకోవడానికి కారణాలేమిటి? అంతరించిపోతున్న తెలుగు భాషను పునరుద్ధరించి పూర్వవైభవాన్ని తేగలమా? అనే సందేహం భాషాభిమానుల హృదయాల్లో సంఘర్షణకు దారితీస్తున్నది. ఆగస్టు 29 తేదీ గిడుగు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతి తెలుగువాడి నాడి తెలుగుదనంతో స్పందించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

కవుల కలాల్లో, కావ్యాల వర్ణనలో, సాహితీ ప్రియుల స్పందనలో, గాయకుల గళాల్లో ప్రతిధ్వనించే తెలుగు పదాలు తెలుగు భాష ఔన్నత్యానికి ప్రతీకలు. గద్యంలోను, పద్యంలోను, జనజీవన గమనంలోను తొణికిసలాడే 'తెలుగు' సకల భాషల్లో శ్రేష్టమైనదిగా బహుభాషా కోవిదులు భావించడం తెలుగు భాషకున్న ప్రాధాన్యతను చాటి చెబుతున్నది. ఇంతటి మహోజ్వల చరిత కలిగి శిఖరాన్ని తాకిన తెలుగు భాష ఔన్నత్యం నేడు శిధిలావస్థకు చేరడం హృదయ శల్యంలా భావించక తప్పదు. తెలుగు భాషకు సుమారు 2400 సంవత్సరాల చరిత్రఉంది. తెలుగు భాష అత్యంత ప్రాచీన భాషగా చాటిచెప్పడానికి నిర్దిష్టమైన చారిత్రక ఆధారాలున్నాయి. ద్రావిడ భాషల్లో తెలుగు భాషకున్న విశిష్టత గురించి ప్రత్యేకించి వివరించనక్కరలేదు. భారత దేశంలోని అనేక ప్రాంతాల్లో తెలుగుభాష మనుగడలోఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తెలుగుభాష రాజ భాషగా వ్యాప్తిలో ఉన్నది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని యానాంలో వేల సంఖ్యలో తెలుగు మాట్లాడే ప్రజలున్నారు. అండమాన్ నికోబార్ దీవుల్లోను, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లోను, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్నిచోట్ల తెలుగు భాష మాట్లాడే ప్రజలున్నారు. దేశంలో ఎక్కువగా మాట్లాడే భాషల్లో తెలుగు నాల్గవ స్థానం ఆక్రమించింది. హిందీ, బెంగాలీ, మరాఠీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడే భాషగా తెలుగు భాష పేరొందింది. త్రిలింగ అనే పదం నుంచి 'తెలుగు' ఏర్పడినట్లు కొందరుచెబుతారు. క్రీ.పూ నుండే తెలుగు భాష ఉనికిలో ఉంది. ప్రపంచంలో ఉత్తమ లిపి కలిగిన రెండవ భాషగా తెలుగు ఎంపికైనది. శాత వాహనుల కాలంలోనే తెలుగు భాష ఉద్భవించినట్లు కొన్ని శాసనాల వలన అవగతమవుతున్నది. తెలుగు వ్యాకరణం తెలుగుభాష మాధుర్యాన్ని తెలియ చేస్తున్నది. తెలుగు గ్రంథాలు తెలుగు వారసత్వ సంపదకు నిలయాలు. తెలుగు సాహిత్యం వీనులకు విందు కలిగిస్తూ, తెలుగుభాషకు సాటి మరొకటి లేదనే సత్యాన్ని చాటి చెబుతున్నది. తెలుగులో ఒక పదాన్ని పలికే తీరులో ఎన్నో భావాలు ప్రస్ఫుటమవుతాయి. ఒకే పదానికి ఎన్నో అర్థాలు, ఒకే పద్యానికి ఎన్నో భావాలు స్ఫూరిస్తాయి. తెలుగు వాక్యాలు భావ వ్యక్తీకరణను వివిధ రకాలుగా పలికిస్తాయి. తెలుగు భాషలో ఉన్న అవధాన ప్రక్రియ మరే భాషలోను రాణించిన దాఖలాలు లేవు. అచ్చులతో అంతమయ్యే తెలుగు భాషా పదాల మాధుర్యం సాహితీ సృష్టికి ఒక అరుదైన వరం. తెలుగు తెలుగు, తమిళ, కన్నడ, మళయాళం వంటి దక్షిణ భారత దేశంలోని భాషలన్నీ మనకు తెలియకపోయినా, ఆయా భాషలు మాట్లాడుతున్నప్పుడు చాలా వరకు వాటి అర్థాన్ని గ్రహించగలగడం విశేషం. ప్రపంచంలో సుమారు ఏడువేల భాషలున్నా ప్రపంచ జనాభాలో సగం మంది ప్రజలు కేవలం 23 భాషలనే మాట్లాడుతున్నారని అంచనా. అయితే 26 అక్షరాల ఆంగ్ల భాష బలవంతంగా రుద్దబడి, నేడు అంతర్జాతీయ భాషగా ప్రపంచాన్ని శాసిస్తున్నది. ఆంగ్ల భాష మాట్లాడేవారి సంఖ్య ప్రపంచంలో సుమారు 145 కోట్లు కాగా, మ్యాండరిన్ చైనీస్‌ను 113 కోట్ల మంది, హిందీని 61 కోట్ల మంది, స్పానిష్‌ను 55 కోట్ల మంది మాట్లాడతారు. ఫ్రెంచ్ భాషను 31 కోట్ల మంది మాట్లాడతారు. 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా పిలవబడే అద్భుతమైన ఐదు




వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాషను ప్రపంచంలో సుమారు 10 కోట్ల మంది మాట్లాడతారని, తెలుగు రాష్ట్రాల్లో గత జనాభా లెక్కల ప్రకారం 8 కోట్ల మందిక పైగా మాట్లాడతారని తెలుస్తున్నది. అమెరికాలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య ప్రస్తుతం 12 లక్షల దాటింది. గత 8సంవత్సరాల కాలంలో దాదాపు ఈసంఖ్య రెట్టింపుగా చెప్పవచ్చు. అమెరికాలో విదేశీ భాషలు మాట్లాడే భాషల్లో తెలుగుభాష 11వస్థానం ఆక్రమించినట్లు వార్తాకథనాలు సూచిస్తున్నాయి. ఒక్క కాలిఫోర్నియాలోనే సుమారు 2 లక్షల మంది తెలుగు ప్రజలున్నారు. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగు 14వ స్థానం ఆక్రమించింది. అచ్చులు, హల్లులు, ఉభయాక్షరాలుగా పొందికగా ఏర్పడిన తెలుగు భాషా వైభవాన్ని వర్తమాన తరం మరిచిపోయి ఆంగ్లభాషా వ్యామోహంలో పారవశ్యం చెందుతున్నది. పరభాష పైత్యంలో తెలుగు భాషను విస్మరించి, ఆనందించడం, ఆధునికమా? అజ్ఞానమా? అత్యంత అరుదైన, అమృత తుల్యమైన తెలుగుభాషా సంపద ఇక చరిత్రకే అంకితమా? తెలుగుభాషను తృణీకరించి, పరభాషా పలుకులతో తరిస్తున్న నేటితరం పోకడను మార్చగలమా? ఒకప్పుడు తెలుగు భాషలో నూటికి 80మార్కులు సాధించడమే గగన కుసుమంలా ఉంది. భాష విషయంలో ఉపాధ్యాయులు అత్యంత శ్రద్ధ చూపేవారు. తెలుగు ప్రశ్నాపత్రాల మూల్యాంకనంలో చాలా కచ్చితంగా ఉండేవారు. అక్షర దోషాల విషయంలో మార్కుల కోత ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితులు మారిపోయాయి. నేటి విద్యార్థులు తెలుగు భాషలో నూటికి నూరు శాతం మార్కులు సాధిస్తున్నారంటే తెలుగు భాష వికసిస్తున్నదని అర్థమా? తెలుగుభాష వెలుగొందుతున్నదని భావమా? ఈధోరణి భావ్యమా? హాస్యాస్పదంగా మారిన పరీక్షా పత్రాల మూల్యాంకనంలో సమూల మార్పులు రాకపోతే, తప్పులతో తెలుగుభాషను తప్పుదారి పడుతుంది. అధిక మార్కులతో లేని తెలుగు ప్రతిభను చాటిచెప్పాలని యత్నించడం తెలుగు భాషకు ద్రోహం చేయడమే. ఇలాంటి ధోరణి వలన తెలుగుభాషను విద్యార్థులు సరిగా పట్టించుకోవడం లేదు. తెలుగు భాషను కాపాడుకునే విషయంలో ప్రభుత్వాలు కఠినమైన నిబంధనలు పాటించాలి. తెలుగు రాష్ట్రాల స్థానికత్వం కలిగిన విద్యార్థులు ఏ మాధ్యమంలో చదివినా తెలుగు సబ్జెక్టును తప్పనిసరి చేయాలి. అదృశ్యమైన తెలుగు అక్షరాలను పునరుద్ధరించి తెలుగు భాషా సౌందర్యాన్ని ఇనుమడింపచేయాలి. ఆధునిక తెలుగు భాషలో విసర్గలు వాడుకలో లేవు. కొన్ని అక్షరాలు అంతరించిపోయాయి. భాషను సరళీకరణ చేయడం కోసం కొన్నిఅచ్చులు, హల్లులను తీసివేసి వాడుతున్నాం. కొన్ని అక్షరాలు వాడుకలో ఉన్నా వాడడం మానేసాం. ఆంగ్ల పదాలను తెలుగు పదాలతో కలిపి భాషను ఖూనీ చేస్తున్నాం. 26 అక్షరాల ఆంగ్ల వర్ణమాలలో మార్పులేదు. కానీ 56 అక్షరాల తెలుగు వర్ణమాల కుదించుకుపోయింది. భాషా సౌలభ్యం పేరుతో, ఆధునీకరణ పేరుతో తెలుగు భాషలో కొన్ని అక్షరాలు తీసేసి పలకడం వలన భాషా మాధుర్యం దెబ్బతింటున్నది. భాషా పరిరక్షణ కోసం గతంలో ఉద్యమాలు జరిగిన సంఘటనలు చూశాం. కాని నేడు తెలుగు భాషను బతికించడం మాని, పరభాషల వైపు వ్యామోహం పెంచుకుంటున్నాం. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఆంగ్లభాషను అభ్యసించడంలో తప్పు లేదు. అంతర్జాతీయ భాషగా ప్రపంచ దేశాల ప్రజలు ఆదరిస్తున్న ఆంగ్ల మాధ్యమాన్ని ఉపాధి కోసం స్వీకరించడం సమంజసమే. అయితే ఇదేసందర్భంలో మన మాతృభాషను విస్మరించడం అసమంజసం. 'హస్తినకు రాజైనా అమ్మకు కొడుకే కదా' అనే తెలుగు నానుడి అర్థవంతమైన భావాన్ని స్ఫూరింప చేస్తున్నది. ఇతర దేశాల్లో స్థిరపడ్డ తెలుగు వారు తెలుగు భాషా ఔన్నత్యం చరిత్ర పుటల్లో గత జ్ఞాపకంగా ఒదిగిపోతున్న సూచనలుస్పష్టంగా అగుపిస్తున్నాయి. తెలుగు భాష క్రమేపీ పతనావస్థకు చేరుకోవడానికి కారణాలేమిటి? అంతరించిపోతున్న తెలుగు భాషను పునరుద్ధరించిపూర్వ వైభవాన్ని తేగలమా? అనే సందేహం భాషాభిమానుల హృదయాల్లో సంఘర్షణకు దారితీస్తున్నది. ఆగస్టు 29 తేదీ గిడుగు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతి తెలుగువాడి నాడి తెలుగుదనంతో స్పందించాలి. •

# క్రీడా మాంత్రికుడు 'ధ్యాన్‌చంద్'

సి.మెహర్‌కుమార్

భారతదేశ క్రీడా చరిత్రలోనే కాకుండా ప్రపంచ క్రీడా చరిత్రలో నేడు భారతదేశానికి ఒక ప్రత్యేకమైన క్రీడా స్వర్ణయుగం. ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడాపోటీ ఒలింపిక్స్‌లో భారత దేశ జాతీయపతాకాన్ని ఎగురవేసిన ఎందరో మహనీయులు క్రీడాస్ఫూర్తి, దేశభక్తి చాటినవారిలో ముఖ్యులుగా 'మేజర్ ధ్యాన్‌చంద్'ను చెప్పుకోవచ్చును. భారత జాతీయ క్రీడ ఏది అనగానే వెంటనే మనకు గుర్తొచ్చేది 'హాకీ'. అలాగే 'హాకీ క్రీడామాంత్రికుడు' ఎవరు? అని అడిగిన వెంటనే గుర్తుకు వచ్చే వ్యక్తి 'ధ్యాన్‌చంద్'. వృత్తిపరంగా సిపాయిగా అయినా ప్రవృత్తిరీత్యా మంచి హాకీ క్రీడాకారుడుగా కీర్తికెక్కిన ఆయన అసలుపేరు 'ధ్యాన్‌సింగ్'. అయితే ఆర్మీలో సిపాయిగా పనిచేస్తున్న రోజుల్లో పగటిపూట హాకీ ప్రాక్టీసు చేసేందుకు సమయం దొరికేదికాదు. దానితో రాత్రి వేళల్లో ఆయన హాకీని ప్రాక్టీసు చేస్తుండేవాడు. అది చూసిన ఆయన కోచ్ 'బొలెతివారి', బ్రిటీష్ అధికారులు ఆయనకు ముద్దుగా 'ధ్యాన్‌చంద్' అన్నారు. హిందీలో చంద్ అనగా చందమామ అని అర్థం. అలా రాత్రి చంద్ వెన్నెలల్లో ప్రాక్టీసు చేస్తు అతని ఆత్మవిశ్వాసాన్ని చాటుకున్నాడు. మేజర్ ధ్యాన్‌చంద్ 1905వ సంవత్సరం ఆగస్టు29వ తేదీన రాజపుత్రులవంశంలో అలహాబాద్‌లో జన్మించాడు. తండ్రి వృత్తిరీత్యా భారతదేశాన్ని పాలించే బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సుభేదారునిగా పనిచేసేవాడు. ధ్యాన్‌సింగ్ ప్రాథమిక విద్యను పూర్తిచేసిన తర్వాత కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల వల్ల తన తండ్రి ఆర్మీలో సిపాయిగా చేరమని ప్రోత్సహించాడు. 1922సంవత్సరం ఆర్మీలో సిపాయిగా చేరి 1926 సంవత్సరం వరకు ధ్యాన్‌చంద్ తన రేజ్‌మెంట్ తరపున ఆడి విశేష ప్రతిభను కనపరచాడు. 1925 జీలంలో జరుగుతున్న పంజాబ్ ఇండియన్ ఇన్‌ఫాన్‌ట్రీ హాకీ టోర్నమెంట్‌లో చివరి నాలుగు నిమిషాల్లో ఓడిపోయే పరిస్థితిలో ఉండగా నాలుగునిమిషాల్లో మూడు అద్భుతమైన గోల్స్ చేశాడు.



ధ్యాన్‌చంద్

క్రీడామైదానంలో ఉన్న ప్రేక్షకులు, ప్రత్యర్థులు, అధికారులు ధ్యాన్ చంద్ అద్భుత ఆటతీరును, క్రీడా నైపుణ్యానికి, ఎంతగానో మెచ్చు కుంటూ 'హాకీ క్రీడామాంత్రికుడు'గా పొగిడారు. 1936లో బెర్లిన్ ఒలింపిక్స్‌కు భారతహాకీ టీం కెప్టెన్‌గా తొలిసారిగా హంగేరితో ఆడిభారత్ 4-0గోల్స్, అమెరికాతో 7-0 గోల్స్ తో, జపాన్‌పై 9-0గోల్స్‌తో సెమీఫైనల్స్‌లో ఫ్రాన్స్‌తో 10-0గోల్స్‌తో ఫైనల్లో జర్మనీలో 8-1గోల్స్‌తో స్వర్ణపతకం సాధించి వరుసగా భారత్ మూడుసార్లు ఒలింపిక్‌లో స్వర్ణం సాధించారు. భారతీయ జెండా విజయగర్వంతో జర్మన్ నియంత హిట్లర్ ముందురెపరెపలాడింది. జర్మన్ నియంత ఆడాల్ఫ్ హిట్లర్‌తో కూడా రియల్లీయుఆర్ గ్రేట్ ప్లేయర్ మిస్టర్ ధ్యాన్‌చంద్ అని ప్రశంసలు అందుకున్నారు. హిట్లర్ మా జర్మనీ ఆర్మీతో పనిచేయండి మీకు అత్యున్నత పదవి, అధికారం ఇస్తా నీవు మాదేశం తరపున ఆడు మీకు మంచి జీతం అందిస్తాను అంటూ హిట్లర్ స్వయంగా కాఫీ కప్పును ధ్యాన్‌చంద్‌చేతికి అందించాడు. దానికి ధ్యాన్‌చంద్ సార్ నాకు నా భారతదేశం తరపున ఆడడం గర్వకారణంగా ఉంటుంది. దయచేసి నన్ను మన్నించండి. అంటూ వినయంగా హిట్లర్ ప్రతిపాదనను తిరస్కరించాడు. దానికి హిట్లర్ నీకు దేశభక్తి చాలా ఎక్కువ అనుకుంటా. అని హిట్లర్ ధ్యాన్‌చంద్‌తో హృదయ పూర్వకంగా అభినందన తెలిపాడు. ఈ విధంగా తన దేశభక్తిని కూడా చాటిన క్రీడాకారుడుగా క్రీడా చరిత్రలో నిలచిపోయాడు. 1956లో ఆర్మీటో మేజర్ హోదాను పొంది అదే సంవత్సంలో విరమణ తర్వాత ధ్యాన్‌చంద్ పాటియాలో హాకీ ఛీఫ్‌కోచ్‌గా పనిచేశాడు. ధ్యాన్‌చంద్ తన 22ఏళ్ల క్రీడాజీవితంలో ప్రపంచంలోనే ఏక్రీడాకారుడు చెయ్యలేనంతగా వెయ్యిగోల్స్ చేసి రికార్డు సృష్టించాడు. భారత ప్రభుత్వం1956లో పద్మభూషణ్ అవార్డుతో సత్కరించారు. 1979 డిసెంబర్ 3వతేదీన ఢిల్లీలో మరణించాడు. 1980 డిసెంబర్ 4న తొలివర్ధంతి సందర్భంగా భారతీయ తపాలా శాఖ ధ్యాన్‌చంద్ స్మృతికి చిహ్నంగా తపాల బిళ్లను విడుదలచేశారు. 1994 ఆగస్టు 29న భారత ప్రభుత్వం ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయక్రీడాదినోత్సవంగా ప్రతి ఆగస్టు 29న జరుపుకోవాలని నిర్ణయించింది. 2002 నుంచి భారత ప్రభుత్వం క్రీడాకారులకు ధ్యాన్‌చంద్ క్రీడాఅవార్డులు ప్రదానం చేయడం ప్రారంభించారు. ముఖ్యంగా 2013న భారత ప్రభుత్వం పద్మభూషణ్ మేజర్‌ధ్యాన్‌చంద్‌కు భారత అత్యున్నత పురస్కారం 'భారతరత్న'కు ఎన్నిక చేయడంలో ఎటువంటి సందేహంలేదు. ఇది క్రీడాచరిత్రకే ఒక మైలురాయిగా చరిత్రలో నిలచి దేశక్రీడాకారుల ఆత్మవిశ్వాసానికి, దేశభక్తికి, నిరంతరకృషి, పట్టుదల ప్రేరణగా జాతీయపతాకానికి శిరస్సు వంచి నమస్కరించాల్సినరోజు కావడం విశేషం.

# గ్రూప్-1పై ముదురుతున్న కేసులు!

భాస్కర్ యలకంటి

ఇప్పటికేరెండు సార్లు రద్దయి మూడోసారి ప్రిలిమ్స్ పరీక్ష రాసి మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన గ్రూప్-1 అభ్యర్థులు పలు కేసుల విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క కొంతమంది కొత్తగా మెయిన్స్ రాసే అవకాశం వస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. మరోపక్క మెయిన్స్ రాయడానికి అవకాశం వచ్చిన మరి కొందరు అవకాశం కోల్పోతామేమోనని ఆందోళనలో ఉన్నారు. మొదటి కేసుకి అబ్జెక్షన్ మీద వేయబడింది. అభ్యర్థులు ఆశిస్తున్నట్లుగా కీ లో మార్పులు వస్తే కచ్చితంగా ఇప్పుడు ఉన్న మెయిన్స్ జాబితాలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అంటే కొత్తగా కొంతమందికి అవకాశం రాగా ఇప్పటికే అవకాశం వచ్చిన కొందరు ఆ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. రెండో కేసును పరిశీలిస్తే 2022 నాటికి ఉన్న పోస్టులు 503. ఇప్పుడు కొత్తగా వచ్చిన పోస్టులు 60. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తగా నోటిఫికేషన్ వేయడం వల్ల ఇప్పుడు ఉన్న కొత్త నోటిఫికేషన్‌లో మొత్తం 563. పాత నోటిఫికేషన్‌లో 2022 నాటికి విద్యార్హత గల వారికి మాత్రమే 503 పోస్టులకు అవకాశం ఉంటుందనేది ఒక వాదన. అంటే 2022 తర్వాత గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు 503పోస్టులలో అవకాశం ఇవ్వకూడదు అన్నమాట. అలా జరిగితే ఇప్పటికే కొత్తగా అర్హత సాధించిన సుమారు మూడువేల కొత్త అభ్యర్థులలో కనీసం రెండువేల మంది అభ్యర్థుల వరకు అర్హత కోల్పోయే అవకాశం ఉంది. అంటే పాతవారికి ఆ అవకాశం వస్తుందన్నమాట. దీనికి న్యాయపరమైన ఆధారాలు అంత బలంగా లేనప్పటికీ వాదన మాత్రం బలంగానే వినబడుతుంది. ఏదైనా ఒక్క ఆధారం దొరికిననూ ఈ కేసుకు బలం చేకూరుతుంది. ఇదే కేసులో మరోపక్క 503 పోస్టులతో విడుదల చేసిన పాత నోటిఫికేషన్‌లో ఆరుశాతం ఎస్టీ రిజర్వేషన్ కోటా ఉన్నది. ఇప్పుడు ఆ ఎస్టీ కోటా పది శాతంగా ఉండడం వల్ల కొత్త నోటిఫికేషన్‌లో పేర్కొన్న మొత్తం 563 పోస్టులకు ఎస్టీ రిజర్వేషన్లు పదిశాతంగా ఇవ్వడం సహేతుకం కాదు అంటే రెట్రాస్పెక్టివ్ వర్తించదు అనేది బలమైన వాదన. దీనికి సంబంధించిన న్యాయపరమైన పలు ఆధారాలు కూడా ఉన్నాయి. కాబట్టి పదిశాతం ఎస్టీ కోటాను లెక్కలోనికి తీసుకుంటే కేవలం 60 పోస్టులకు మాత్రమే తీసుకోవాల్సి వస్తుంది. అలాగే జరిగితే కొంతమంది ఎస్టీ అభ్యర్థులు ప్రత్యేకించి షార్ట్‌ఫాల్ అయినవారు అర్హత కోల్పోయే అవకాశం ఉంది. ఈ రెండు కేసులు ఇప్పటికీ హైకోర్టులో వాదనలు నడుస్తూ వాయిదా వేయడం జరిగింది. ఇవేకాక పలు కేసులు హైకోర్టులో త్వరలో ఫైల్ కాబోతున్నాయనేది ప్రధాన చర్చనీయాంశం. గతంలో అనగా2022లో జీవో 55తో నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు కొత్తగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జీవో 55కు బదులుగా జీవో 29ను తీసుకురావడం జరిగింది. అంటే అప్పుడు రిజర్వేషన్ల వారీగా 1:50 చొప్పున లెక్కించి మెయిన్స్‌కు అర్హత జాబితాను ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు మాత్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న అన్ని పోస్టులకు గాను1:50 చొప్పున ఓపెన్‌లో అందరికీ అర్హతఇచ్చి ఆయా రిజర్వేషన్లలో షార్ట్‌ఫాల్ అయిన వారిని అదనంగా తీసుకోవడం జరిగింది. అలాచేయడాన్ని సవాలుచేస్తూ ఈ కేసు ఫైల్ కాబోతున్నది. ఇటీవల వెలువడ్డ దీపేందర్ యాదవ్, సౌరవ్ యాదవ్ కేసులోనూ అన్ని స్టేజీలలో రిజర్వేషన్ ఉండాలి అని తీర్పు ఇవ్వడం జరిగింది. అలా జరిగితే మొత్తం మీద ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన వారిలో కొంతమంది ప్రత్యేకించి ఓసి, బిసి-బి, బిసి-డి అభ్యర్థులు అర్హత కోల్పోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో కీలక తీర్పు ఇచ్చింది. పది శాతం కోటా అనేది ఓపెన్ పోస్టులోనే తీసుకోవాలనేది దాని సారాంశం. అదే జరిగితే ఉన్న ఫలంగా ఇప్పటికిప్పుడు ఈడబ్ల్యూఎస్ పోస్టులు సగానికి సగం తగ్గుతాయన్నమాట. అంటే ఓపెన్ కోటా 36శాతానికి బదులుగా 41 శాతంగా మారుతుంది. దీనికి సంబంధించిన కేసులో 'సబ్జెక్టు టు ఫైనల్ ఆర్డర్' అని ఇవ్వడం కూడా జరిగింది. ఇందిరా సాహ్నీలో నిర్దేశించిన 50శాతం కోటా అనువర్తింపచేస్తే 10శాతం రిజర్వేషన్‌కాస్త ఆరుశాతంగా మారే అవకాశం ఉంది. దీనికి సంబంధించి కూడా సబ్జెక్టు టు ఫైనల్ ఆర్డర్ రావడం జరిగింది. ఇది కూడా అమలు అయ్యే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఓపెన్ కోటా 41 శాతం నుండి 45 శాతానికి పెరిగే అవకాశం ఉంది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో వెనుకబాటుతనాన్ని లెక్కించకుండా, జనాభాను నిర్దేశించకుండా రిజర్వేషన్లు కల్పించడం సహేతుకం కాదని బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాల విషయాలలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుల వల్ల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కూడా పదిశాతం కంటే ఇంకా తక్కువకు తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తప్ప మిగతా వాటికి వర్తింపచేసే రిజర్వేషన్లు అన్నీ కూడా హారిజంటల్ రిజర్వేషన్ మాత్రమే. కాబట్టి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పలుమార్పులకు గురి కాబోతున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ హారిజంటల్‌గా అమలు అయితే 50 శాతం ఓపెన్ కోటా వస్తుంది. పై కేసులన్నింటినీ పరిశీలిస్తే అన్ని కేసులు ఒకవేళ సక్సెస్ అయితే ఓపెన్ కోటా 60-65 శాతం వచ్చే అవకాశం ఉందని, మెయిన్స్‌కు ఎంపిక చేయబడ్డ జాబితాలో చాలా మార్పులు వచ్చే అవకాశం ఉందని, మెయిన్స్‌రాసే అవకాశం వచ్చిన చాలామంది అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని, మెయిన్స్‌కు అర్హత రాని చాలా మందికి కొత్తగా అర్హత పొందే అవకాశం ఉందని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. •

# ఆర్థికాభివృద్ధి లక్ష్యాల 'జన్‌ధన్'కు పదేళ్లు

## లబ్ధిదారులకు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి 'జన్‌ధన్‌యోజన' పథకానికి నేటితో పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పడేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారిత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధిబాటలో నడిపేందుకు ఎంతోఉపయోగపడింది అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంక్ ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జనధన్ పథకం ప్రధాన లక్ష్యం. మీలో చాలా మంది ముఖ్యంగా యువత ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందనిఆలోచిస్తారు? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండటం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీనివల్ల సామాన్యులు సొత్తుచోరీ అయ్యే అవకాశాలు ఎక్కువ.

ఆర్థిక భద్రత లేకపోతే ప్రజలు ఆశలు కలలుగా మిగిలేవి అని అన్నారు. జన్‌ధన్ యోజన ప్రారంభించినప్పుడు దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ ప్రయత్నం మంచి మార్పుకు దారితీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికిపైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాలో డిపాజిట్ల బ్యాలెన్స్ రూ.2.3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం అని ప్రధాని పేర్కొన్నారు.

# 'అదో భయానక ఘటన'

## బెంగాల్ హత్యాచారంపై రాష్ట్రపతి ఆవేదన



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదో భయానక ఘటన అని, తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇటువంటి నేరాలపై యావత్ దేశం ఆగ్రహానికి గురవుతోందని, అందులో తాను కూడా ఉన్నానన్నారు. ఇప్పటివరకు జరిగింది చాలని.. మహిళలపై జరిగే నేరాలపై యావత్ దేశం మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇలాంటా అఘాయిత్యాలను ఏ నాగరిక సమాజం అనుమతించదన్నారు. బెంగాల్ ఘటనపై తొలిసారి స్పందించిన రాష్ట్రపతి దేశంలో పలుచోట్ల మహిళలపై జరుగుతోన్న నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు కోల్‌కతాలో విద్యార్థులు, వైద్యులు, పౌరులు ఆందోళనలు చేస్తున్న సమయంలో దేశంలోని పలు ప్రాంతాలలో నేరస్తులు సంచరిస్తూనే ఉన్నారని ఆమె అన్నారు. బాధితుల్లో నాలుగైదేళ్ల చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల ఓ పాఠశాల విద్యార్థులు తనను కలిసినప్పుడు నిర్భయ తరహా ఘటనలు భవిష్యత్తులో జరగకుండా హామీ ఇవ్వగలరా? అని చిన్నారులు తనను ప్రశ్నించారని గుర్తుచేశారు. నిర్భయ ఘటన తర్వాత దేశంలో లెక్కలేనన్ని విషాద ఘటనలలు చోటుచేసుకున్నాని, వాటిలో కొన్ని మాత్రమే దేశవ్యాప్తదృష్టిని ఆకర్షించాయన్నారు. అనేక అత్యాచార ఘటనలను సమాజం మరిచిపోయిందన్నారు.

సామాజిక దురభిప్రాయలు, కొన్ని ఆచార పద్ధతులు మహిళల హక్కుల విస్తరణను అడ్డుకుంటున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. వాళ్ల పొందిన హక్కులు త్రిచోటపోరాడి తెచ్చుకున్నవేనని అన్నారు. మహిళల ప్రతిభ, శక్తి సామర్థ్యాలను తక్కువగా అంచనా వేసే మనస్తత్వం కొందరి మనసుల్లో బలంగా నాటుకుపోయిందన్నారు. ఎన్నో చట్టాలు ఉన్నా, వివిధ మార్గాల్లో ప్రచారాలు చేస్తు న్నప్పటికీ ఏదో ఒక మార్గంలో మనల్ని వేధిస్తూనే ఉందన్నారు.

చరిత్రను ఎదుర్కొనడానికి భయపడే కొన్ని సమాజాలు ఉష్ట్రపక్షిలాగా తమ తలలను ఇసుకలో పాతిపెట్టడం చూస్తుంటే ఒక్కోసారి బాధేస్తుందన్నారు. మహిళలపై జరుగుతోన్న నేరాలపై ఇకనైనా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మహిళలపై వక్రబుద్ధిని ఆరంభం నుంచే అడ్డుకునేందుకు సమగ్ర వ్యూహంతో ముందుకు వెళదామని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.



# మమతాజీ... తక్షణమే చర్యలు తీసుకోండి

## బిజెపి ఎంపి హేమమాలిని

**కోల్‌కత్తా, ఆగస్టు 28:** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బాధిత కుటుంబానికి సత్వరమే న్యాయంచేయాలని బాలివుడ్‌నటి బిజెపి ఎంపి హేమమాలిని సిఎం మమతా బెనర్జీకి విజ్ఞప్తిచేసారు. బెంగాల్‌లో చాలా పెద్ద తప్పు జరిగిందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ బిజెపి నేతలు నిరసనకు దిగారు. వారికితాను మద్దతిస్తున్నట్లు స్పష్టంచేసారు. ఈ ఘటనపై ఆలశ్యం మంచిది కాదని మమతాజీ వీలైనంత త్వరగా న్యాయంచేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నానని అన్నారు. జూనియర్ వైద్యురాలి మృతికి బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడాల్సిందే. ఆ రోజుకోసం యావత్ దేశం ఎదురుచూస్తోందని హేమమాలిని డిమాండ్‌చేసారు.

కాగా కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలి ఘటన దేశాన్నే కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. ఈఘటనను నిరసిస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన సచివాలయ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామాచేయాలని డిమాండ్ చేస్తూ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడంతో పాటు భాష్పవాయువు ప్రయోగించారు. ఈచర్యపై మండిపడ్డ బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు నిచ్చింది. ఈ బంద్ హింసాత్మకంగా మారింది. వివిధ ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల కాల్పుల ఘటనలకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# సోషల్‌మీడియాలో తప్పుడు సమాచారం పోస్టు చేస్తే జీవిత ఖైదు!

## యుపిలో కొత్త పాలసీ..



**లక్నో, ఆగస్టు 28:** ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా ఎన్నో అంశాలను తెలుసుకుంటున్నాం. ఎంతో మంది నిత్యం ఆయా వేదికలను వినియోగిస్తున్నారు. దీన్ని అదనుగా తీసుకుని కొందరు కేటుగాళ్లు స్వలాభం కోసం తప్పుడు కంటెంట్‌ను ప్రచారం చేస్తుంటారు. అలాంటి వారి ఆటలు కట్టించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నూతనంగా సోషల్ మీడియా పాలసీని ప్రవేశపెట్టనుంది. ఈ విధానానికి యుపి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో దీన్ని రూపొందించింది. డిజిటల్ ప్లాట్‌ఫాంల దుర్వినియోగం వల్ల జరిగిన నష్టాలను చట్టపరంగా పరిష్కరించేందుకు కూడా ఈ విధానం ఉపయోగపడుతుంది. ఈ పాలసీ ప్రకారం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. తీవ్రతను బట్టి కనీసం మూడేళ్ల జైలు శిక్ష నుంచి జీవిత ఖైదు విధించే అవకాశం ఉంటుంది. ఏదైనా సంస్థలు అభ్యంతరకర పోస్టులు పెడితే వాటిపై కూడా చర్యలు తీసుకుంటారు. కొత్త పాలసీ ప్రకారం సోషల్ మీడియాలో ప్రకటనలు నిర్వహించడానికి వి ఫారమ్ అనే డిజిటల్ ఏజెన్సీని రూపొందించింది. ఇందులో పోస్టులు, వీడియోలు, రీల్స్‌ల ప్రదర్శనలకు వి ఫారమ్ బాధ్యత వహిస్తుంది. ఈ నేపథ్యంలోనే యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, ఖాతా హోల్డర్లకు కొన్ని నియమాలను నిర్దేశించింది. ప్రభుత్వ పథకాల ప్రకటనలను తమ ఖాతాల్లో పోస్టు చేసే వారికి చెల్లింపులు చేయనుంది. ఇది ఆ కంటెంట్‌కు వచ్చే వ్యూస్ ఆధారంగా ఉంటుంది.

ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో నకిలీ సమాచారం వ్యాప్తి చెందుతోంది. దీని ద్వారా పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయి. దీంతో తప్పుడు సమాచార వ్యాప్తిని నివారించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

# 9 లక్షల మంది బయోమెట్రిక్‌లను అన్‌బ్లాక్ చేయండి

## ఉడాయ్‌కి కేంద్రం ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు28:** ఈశాన్య రాష్ట్రం అస్సాం వాసులకు సంబంధించిన ఆధార్ నమోదు విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రానికి చెందిన 9,35,682 మంది పౌరుల బయోమెట్రిక్ వివరాలను అన్‌బ్లాక్ చేయాలని కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఉడాయ్‌ని ఆదేశించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం బుధవారం దీనిపై ఉత్తర్వులు జారి చేసింది. జాతీయ పౌర నమోదు అప్‌డేషన్ ప్రక్రియలో భాగంగా 2019 ఫిబ్రవరి, ఆగస్టు మధ్యలో ఈ 9.35 లక్షల మంది బయోమెట్రిక్ వివరాలను ఉడాయ్ లాక్ చేసింది. ఆధార్ కార్డు జారీకి వీరు అర్హులేనా కాదా; అనేది తెలుసుకునేందుకు అప్పట్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే వీరి వివరాలను అన్‌బ్లాక్ చేయాలని గత కొంతకాలంగా అస్సాం ప్రభుత్వం, సిఎం హిమంత బిశ్వశర్మ కేంద్రాన్ని కోరుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల సొలిసిటర్ జనరల్ ఈ అంశాన్ని అధ్యయనం చేసి న్యాయశాఖకు పలు సూచనలుచేశారు. వీరికి ఆధార్ కార్డు జారీలో ఎలాంటి చట్టపరమైన అడ్డంకి లేదని ఎస్‌జి గుర్తించారు. ఆ సూచనల మేరకు వారి బయోమెట్రిక్ వివరాలను వెంటనే అన్‌బ్లాక్ చేయాలని ఉడాయ్‌కి సూచించినట్లు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా తమ ఉత్తర్వులో వెల్లడించింది. ఆధార్ చట్టం ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకుని బాధిత అస్సాం పౌరులకు విశిష్ట ప్రాధికార గుర్తింపు కార్డులు జారీచేయాలి అని పేర్కొంది. తాజా నిర్ణయంపై అస్సాం ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది.

# పాకిస్థాన్ సరిహద్దులో సయ్యద్ గిలానీ పోస్టర్!

## వెంటనే తొలగించాలని డిమాండ్‌చేసిన బిఎస్‌ఎఫ్



**ఛండీఘర్,ఆగస్టు 28:** భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోని అట్టారి వాఘా వద్ద ఉన్న సమీకృత చెక్‌పోస్టులో పాకిస్తాన్ రేంజర్స్ కాశ్మీరీ వేర్పాటు వాద నేత భారీ పోస్టర్‌ను ప్రదర్శించడంపై సరిహద్దు భద్రతాదళం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌వైపు ఈ సరిహద్దు వద్ద ప్రత్యేకించి సయ్యాద్ ఆలీషా గిలానీ ఫోటోతో ఉన్న భారీ పోస్టర్‌ను వేలాడదీసింది. వాఘా పాకిస్థాన్‌వైపు ఉంటే అట్టారి భారత్‌వైపు ఉంటుంది. జాతీయ పతాకాలను అవనతంచేసే ప్రాంతంలో ఈ భారీ ఫోటోను వేలాడదీసారని బిఎస్‌ఎఫ్ వాదిస్తోంది. పాకిస్థాన్ అధికారులే ఇటీవల కావాలని ఈ ఫోటోను అక్కడ ఉంచారని పాకిస్తానీ రేంజర్స్ వైఖరికి తీవ్ర నిరసన తెలిపింది. ఈప్రాంతంలో తరచూ ఇరువైపులా సాంప్రదాయకబద్ధమైన కార్యక్రమాలకు వేదికగా చేసుకుంటామని అటువంటిది రాజకీయ ప్రయోజనాలకు వినియోగించకూడదని దీనివల్ల ఇరుదేశాల సంబంధాలు మరింత దెబ్బతింటాయని వెంటనే ఈఫోటోను తొలగించాలని సీనియర్ బిఎస్‌ఎఫ్ అధికారి తెలిపారు.

బీటీది రిట్రీట్ వేడుకల్లోవచ్చే అతిథులను ప్రభావితంచేసేదిగా ఈ ఫోటోప్రదర్శన ఉందని, అంతర్జాతీయంగా కూడా ప్రభావితంచేస్తుందని బిఎస్‌ఎఫ్ వెల్లడించింది. అలాగే రెండుదేశాల సరిహద్దుల్లో మరింతగా ఉద్రిక్తతలను రెచ్చగొట్టేదిగా ఉందని బిఎస్‌ఎఫ్ పాక్ రేంజర్లకు స్పష్టంచేసింది. సయ్యాద్ గిలానీ ప్రముఖ నాయకుడే అయినా వివాదాస్పద నేత అని కాశ్మీరీ వేర్పాటు వాద ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి అని బోర్డర్ చెక్‌పోస్టు ప్రాంతంలో ఈ ఉద్యమం బలపరిచేందుకే ఈ ఫోటోను వాడుతున్నారని ఆరోపించారు. ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతలకు తోడు జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టేదిగా ఈ పోస్టర్ ఉందని వెంటనే తొలగించాలని డిమాండ్‌చేసారు. పంజాబ్ సెక్టార్‌నుంచే డ్రోన్ల ద్వారా నిషేధిత డ్రగ్స్ రవాణా అవుతున్నాయి. బిఎస్‌ఎఫ్ ఇటీవలికాలంలో 120 డ్రోన్లను రికవరీచేసింది. 107 సార్లు డ్రగ్స్‌ను పట్టుకుంది. మొత్తం 48 కల్వర్టులను రావి, సట్లెజ్ నదులపై నిర్మించింది. వీటిలో 25 ఇప్పటికే పూర్తిచేసినట్లు కూడా పంజాబ్‌ప్రకటించింది. అలాగే బిఎస్‌ఎఫ్ గస్తీకూడి మరింత పటిష్టంచేయడంతో పాక్ కవ్వింపుచర్యలన్నీ బైటపడుతున్నాయి.

# ఎస్‌బిఐ ఛైర్మన్‌గా చల్లాశ్రీనివాసులు శెట్టి



**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు ఛైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఛైర్మన్‌గా ఉన్న దినేశ్‌ఖారా పదవీకాలం పూర్తికావడంతో అంతకుముందే ఎంపికచేసిన శ్రీనివాసులు శెట్టి ఛైర్మన్‌గా నియమితులయిన సంగతి తెలిసిందే. ఈ పదవికి ముందు శెట్టి బ్యాంకులో అత్యంత సీనియర్ అయిన మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. బ్యాంకులో ఉన్న ఇతర మేనేజింగ్ డైరెక్టర్ల జాబితానుంచి శెట్టిని ఎంపికచేసారు. వాస్తవానికి బ్యాంకులో సీనియర్ ఎండియే బ్యాంకు ఛైర్మన్ అవుతారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక టాస్క్‌ఫోర్‌నస కమిటీలకు శెట్టి చీఫ్‌గా కూడా పనిచేసారు. ఎస్‌బిఐ రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ విభాగాన్ని ఆయన పర్యవేక్షించారు. వ్యవసాయ రంగంలో బిఎస్‌సి పట్టభద్రుడయిన శెట్టి భారతీయ బ్యాంకర్ల సంస్థనుంచి సర్టిఫైడ్ అసోసియేట్‌గా గుర్తింపు పొందారు. 1988లో ఎస్‌బిఐలో ప్రొబేషనరీ అధికారిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. మూడుద శాబ్దాలపాటు ఉన్న సర్వీసు అనుభవం కార్పొరేట్, క్రెడిట్ రిటైల్, డిజిటల్, అంతర్జాతీయ బ్యాంకింగ్, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాల్లో మంచి పట్టున్న అధికారిగా గుర్తింపుపొందారు. బ్యాంకులో కూడా సమస్యాత్మ ఆస్తుల పరిష్కార విబాగానికి డిప్యూటి ఎండిగా పనిచేసారు. కార్పొరేట్ ఖాతాల గ్రూప్‌లో సీజీఎం జనరల్ మేనేజర్‌గా పనిచేసారు. వాణిజ్య విభాగం ఇండోర్ బ్రాంచ్‌కు డిజిఎంగాను, న్యూయార్క్ బ్రాంచ్‌కు ఉపాధ్యక్షుడు అధిపతిగా కూడా పనిచేసారు.




# తమిళనాడు ఎంపికి రూ. 908 కోట్లు జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** తమిళనాడులోని అధికార డిఎంకె ఎంపి ఎస్ జగత్రక్షకన్‌కు భారీ షాక్ తగిలింది. విదేశీ మారకద్రవ్య నియంత్రణ చట్టం ఫెమా నిబంధనల ఉల్లంగన కేసులో ఎంపితోపాటు ఆయన కుటుంబానికి 908 కోట్లరూపాయలు పెనాల్టీ విదించినట్లు ఈడీ వెల్లడించింది. ఫెమా చట్టంలోని 37ఎ సక్షన్ ప్రకారం 2020 సెప్టెంబరులో స్వాధీనంచేసిన 89.19 కోట్ల మొత్తాన్ని జప్తుచేసినట్లు తెలిపింది. ఈనెల 26న వచ్చిన తీర్పుమేరకు ఈచర్యలు తీసుకున్నామని వివరించారు. వ్యాపార వేత్త అయిన 76 ఏళ్ల జగత్రక్షకన్ ప్రస్తుతం అరక్కోణం లోక్‌సభనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# వచ్చేనెలనుంచి మారుతున్న రూల్స్

## క్రెడిట్‌కార్డులు, ఆధార్ అప్‌డేషన్‌లకు అలర్ట్




**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఏడాదిలో ప్రతినెల ముగుస్తుందనేసరికి కొత్తకొత్త నిబంధనలు అమలులోకి వస్తుంటాయి. ఈసారి కూడా సెప్టెంబరు మొదటి వారంనుంచి కొన్ని నిబంధనలు మారుతున్నాయి. ఎల్పీజీ సిలిండర్‌ధరల సవరణలనుంచి కొత్త క్రెడిట్‌కార్డు నిబంధనలు, ఆధార్ అప్‌డేషన్ వంటివి నిబంధనలు మారుస్తున్నారు. కస్టమర్లుమారుతున్న నిబంధనలకు అనుగుణంగాముందు వెళ్లాల్సి ఉంటుంది. సెప్టెంబరు నెలలో మొత్తం ఐదు మార్పులు వస్తున్నాయి. ఆధార్ కార్డు ఉచిత అప్‌డేషన్‌ను సెప్టెంబరు 14వరకూ పొడిగించింది. ఇకపై అప్‌డేషన్ ఉచిత గడువు ఉండదని, వెంటనే చేసుకోవాలని యుఐడిఎఐ ప్రకటించింది. చిరునామా మార్పుకు సంబంధిత పత్రాలను జోడించి మార్చుకోవచ్చు. అలాగే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో కూడా సవరణలు జరుగుతున్నాయి. దేశీయంగా గృహావసరాల కస్టమర్లకు ఈ మార్పులు ఉంటాయి.

అలాగే వాణిజ్య సిలిండర్లకు కూడా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా మార్పులుంటాయి. ఇక సెప్టెంబరు ఒకటవ తేదీనుంచి ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్, సిఎన్‌జి, పిఎన్‌జి రేట్లు మారు తున్నాయి. దీనివల్ల రవాణా ఖర్చులపై ఈ పెంపు ప్రభావం ఉంటుంది. వివిధ ఉత్పత్తుల దరలపైనా ప్రభావం పడుతుంది. అలాగే ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను అమలులోకి తెస్తోంది. టెలిమార్కెటింగ్ విభాగం మొత్తం ఒక బ్లాక్‌చెయిన్ ఆధారిత వ్యవస్థలోకి వెళుతుంది. వచ్చేనెల 30వ తేదీనుంచి ఈ వ్యవస్థను అమలుకు తీసుకురావడం వల్ల మరింతగా భద్రత, స్పామ్ కాల్స్ తగ్గించేందుకు దోహదం చేస్తుందనిటెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెల్లడించింది. అలాగే సెప్టెంబరునెల నుంచే కొత్త క్రెడిట్‌కార్డు నిబంధనలు వస్తున్నాయి.

రివార్డు పాయింట్లపై పరిమితులు వస్తున్నాయి. ప్రత్యేకించి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వినియోగ లావాదేవీల్లోనే అమలుకు వస్తున్నాయి. అలాగే ఐడిఎఫ్‌సి బ్యాంకు చెల్లింపుల షెడ్యూలులో కూడా మార్పులు ప్రవేశపెడుతోంది. కార్డు హోల్డర్లకు ఈ నిబంధనలు వచ్చేనెలనుంచే అమలులోకి వస్తున్నాయి.

# సిబిఐ చేపట్టి 16 రోజులయింది..న్యాయం ఎక్కడ?

## ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసు దర్యాప్తుపై సిఎం మమతా ధ్వజం



**కోల్‌కత్తా,ఆగస్టు 28:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అటు బెంగాల్ రాజకీయాల్లోను ప్రకంపనలు సృష్టించింది. మమతా బెనర్జీ రాజీనామాచేయాలని నబన్నా అభియాన్ ర్యాలీతో విద్యార్థులు పోలీసులమధ్య ఘర్షణలు కూడా పెరిగాయి. ఈసందర్భంగా టిఎంసి ఛాత్రపరిషద్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బహిరంగ కార్యక్రమంలో మమత మాట్లాడుతూ సిబిఐ, బిజెపిలపై ధ్వజమెత్తారు. విచారణకోసంతాను ఐదురోజుల సమయం అడిగాను. కానీ కేసును సిబిఐకి అప్పగించారని, వారు న్యాయంతొందరగా అందించాలని కోరుకోవడం లేదని, సిబిఐకి కేసు అప్పగించి 16 రోజులు అవుతోందని న్యాయం ఎక్కడ జరిగిందని మమత ప్రశ్నించారు.

తాము త్వరలో అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చి రేపిస్టులకు మరణశిక్ష విధించాలని డిమాండ్‌చేస్తూ బిల్లునుప్రవేశపెడతామన్నారు. అత్యాచార వ్యతిరేక చట్టాలకు సంబంధించి బిల్లుల్ని ఆమోదిస్తామని వాటిద్వారా నేరం జరిగిన వారం రోజుల్లోనే రేపిస్టుకు మరణశిక్ష పడేలా చూస్తామన్నారు. ఆ బిల్లును గవర్నర్ ఆమోదంకోసం పంపిస్తామని దానికి ఆమోదం లభించకపోతే రాజ్‌భవన్ బయట నిరసన తెలుపుతామని అన్నారు. ఆ బిల్లుకు తప్పక ఆమోదం లభించాలని మమత అన్నారు. హత్యాచార ఘటనపై బిజెపి కుట్రపూరిత రాజకీయాలుచేస్తోందని, రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేయాలనిచూస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉంటే బంద్‌కారణంగా పలుచోట్ల దుకాణాలను మైసివేయిస్తూ బిజెపి ఆందోళన చేపట్టింది. బెంగాల్‌లో పలుచోట్ల రవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడింది.

పట్టాలపై ఆందోళనకారులు నిరసనకు దిగడంతోరైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని బంద్‌కారణంగా విమానయాన సంస్థలు కూడాప్రయాణీకులకు అలర్ట్‌లు జారీచేసినట్లు అధికారులు తెలిపారు. ఆందోళనలనేపథ్యంలో బస్సు డ్రైవర్లు హెల్మెట్లు ధరించి వాహనాలు నడుపుతున్నారు. ఇదిలా ఉంటే మూడునాలుగున ఎలల్లో మహిళలపై నేరాలకు సంబంధించి కాలపరిమితితోకూడిన చట్టాలు తీసుకురావాలని, లేకపోతే టిఎంసి ఢిల్లీవీధుల్లో నిరసనలుచేస్తుందని ఎంపి అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. మణిపూర్‌లో ఇద్దరుమహిళలను నగ్నంగా ఊరేగించారని, బెంగాల్ బిజెపి నేతలకు దమ్ముంటే మణిపూర్ సీఎం రాజీనామా చేయాలనిడిమాండ్‌చేయాలని, మహిళల భద్రతపై బిజెపి నీతులుమాకవసరం లేదని అన్నారు.

# సందీప్ ఘోష్ ఐఎంఎ సభ్యత్వం సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ట్రైనీడాక్టర్ హత్యాచారం కేసుకు సంబంధించి భారతీయ వైద్యులమండలి ఆర్జీకర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ సభ్యత్వం సస్పెండ్‌చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ డాక్టర్‌ఘోష్‌ను సుదీర్ఘంగా విచారణచేస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజులక్రితం నిజనిర్ధారణ పరీక్ష కూడా చేసింది. హత్యాచారం కేసులో నిర్లక్ష్యవైఖరి ప్రదర్శించారన్నఆరోపణలున్నాయి. ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులు ఈకేసును సజావుగా కొనసాగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని ఫిర్యాదులుచేసారని, అత్యంత సున్నితమైన కేసులో సాక్ష్యాలు తారుమారయ్యే కుట్రలు జరిగినా నిర్లక్ష్యం వహించారన్న తల్లితండ్రుల ఫిర్యాదుపైనా స్పందించలేదని ఐఎంఎ ప్రకటించింది. అంతేకాకుండా ప్రిన్సిపాల్‌గా ఆయన పనితీరు వైద్యవృత్తికి అప్రతిష్ట తెచ్చేదిగా నిలిచిందని వైద్యులు పలువురు ఆరోపించినట్లు ఐఎంఎ వెల్లడించింది. అందువల్లనేఐఎంఎ డిసిప్లినరీ కమిటీ నిర్ణయం మేరకు మీ సభ్యత్వాన్ని సస్పెండ్‌చేయడం జరిగిందని ప్రకటన విడుదలచేసింది.




# వైద్యుల భద్రత మాది



నూజివీడు: ప్రభాతవార్త : నూజివీడు పట్టణం శ్రీవాణి పంక్షన్ హాలునందు ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నూజివీడు మరియు విసన్నపేట వైద్యుల ఆత్మీయ సమావేశానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారధి ఈ సమావేశంలో వైద్యులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రివర్యుల దృష్టికి తీసుకుని రాగ మంత్రివర్యులు తగు జాగ్రత్తలు పలు భద్రత పరమైన చర్యలు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వారితో మాట్లాడి వైద్యులకు కావలసిన పూర్తి భద్రతా చర్యలు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చిన మంత్రివర్యులు వైద్యులు మాట్లాడుతూ ఇటీవల వైద్యుల పై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని మాకు రక్షణ లేకుండా పోయిందని ముక్యంగా ప్రజలు ఎక్కువ బిల్స్ వేస్తున్నామని త్వరగా వైద్యం అందించక సరైన వైద్యం చేయక పేసెంట్ మరణించాడని పలు రకాల కారణాలతో మా పై దాడి చేయడం హాస్పటల్లో ఆస్తిని పాడు చేయడం జరుగుతుందని అందువల్ల మేము రాత్రి 7 గంటలకే వైద్యం చేయడం నిలిపివేయ వలసి వస్తుందని ఒక్కోసారి ఎమర్జెన్సీ కేసులకు వైద్యం అందించడం కష్టమవుతుందని అలాగే మున్సిపల్ శానిటేషన్ హాస్పటల్ పరిసరాల ప్రాంతాల్లో సక్రమంగా చేయక రోగులు త్వరగా కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇకనుండి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతీ రోజు హాస్పటల్ పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందితో శానిటేషన్ చేయించాలని మంత్రివర్యులకు విజ్ఞప్తి చేశారు హాస్పటల్ ఏర్పాటుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ మరియు ప్రభుత్వ పరమైన పర్మిషన్స్ త్వరగా ఇప్పించ వలసిందిగా కోరారు హాస్పటల్ పర్మిషన్ విషయంలో కార్పోరేట్ హాస్పటల్ తరహాలో కాకుండా కొంచెము తక్కువ పీజులకే కొంచెము త్వరగా పూర్తి చేయవకసిందిగా కోరారు మరియు వైద్యులు అందరూ ప్రాణాలు పోయడానికే ఉన్నాము కానీ తీయడానికి కాదని సరైన సమయంలో వైద్యము అందకే ఒక్కొక్క సారి ప్రమాదాలు జరుగుతాయని వైద్యులమైన మమ్మల్ని అర్థం చేసుకోవాలని కోరారు మంత్రివర్యులు మాట్లాడుతూ వైద్యులకు పూర్తి భద్రత నాది అని పోలీసు వారితో ఒక సమావేశం ఏర్పాటు చేసి పలు చూచనలు ఇస్తానని మరియు ప్రతిరోజు హాస్పటల్ పరిసరప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేయిస్తామని హామీ ఇచ్చారు వైద్యులు కూడా పేసెంట్స్ పట్ల కొంచెం స్నేహభావంతో ఉండాలని వైద్యం పట్ల అవగహన కల్పించాలని మరియు తరసుగా గ్రామాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించి ప్రజల్లో వైద్యం పట్ల కొంచెము అవగహన కల్పించాలని కోరారు నూజివీడు నియోజకవర్గములో పేద మధ్య తరగతి కుటుంభాలు ఎక్కువ ఉన్నాయని ఎక్కువగా పేదవారు దగ్గరలో ఉన్న హాస్పటల్కి వస్తుంటారని వారికి అవగహన కల్పించి తక్కువ పీజులకే వైద్యం అందించాలని చూసించారు మీరు కోరిన విధంగా ప్రభుత్వ పరమైన అన్ని అనుమతులు త్వరితగతిన జరిగేలా చూచనలు ఇస్తానని తెలియ జేశారు ప్రభుత్వం మనందరిది అని అలాగే నూజివీడు పట్టణాన్ని ఒక మోడల్ పట్టణముగా తీర్చిదిద్దుతానని త్వరలో రోడ్లు శానిటేషన్ అండర్ డ్రైనేజీ వ్యవస్త వీధి దీపాలు మార్కెట్ యార్డ్, అన్ని మౌలిక సదుపాయాల చేసి ఒక సంవత్సరంలో మోడల్ పట్టణముగా తీర్చిదిద్దే బాధ్యత నాది అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టరు, విజయ్ డాక్టరు రవికిరణ్, డాక్టరు, శురీష, డాక్టరు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అమ్మో... నూట నాలుగు డిగ్రీలు

**- జ్వరంతో మూలుగుతున్న వాడలు- ఆసుపత్రులు కిటకిట**
**- ప్రతి ఇంట్లోనూ జ్వర పీడితులు**



ప్రభాత వార్త.. ఉమ్మడి పశ్చిమగోదావరి : ఏ ఇంట్లో విన్న జ్వరం. ఏదో టూర్ కి వెళుతూ ఐ యాం సఫ్ఫెరింగ్ ఫ్రమ్ ఫీవర్ అని లీవ్ లెటర్ ఒకటి ముఖాన పడేస్తాం. కానీ ఇప్పుడు అదే నిజం. బడికి వెళ్లే పిల్లలకు చిన్నారి పొన్నారి చిట్టి పాపలకు జ్వరం దెయ్యంలా పట్టుకుంది. వదలడం లేదు. అది ఏ జ్వరమో తెలియదు. పెద్దవాళ్లయితే చెప్పగలరు. కానీ చిన్నారులకు మాత్రం జ్వరం ఒళ్ళు నొప్పులు, కళ్ళు మంట అంగడి కొట్టుకుపోవడం గొంతు వాయడం ఆకలి లేకపోవడం మొఖం పీకుపోవడం ఇలా ఎన్నో రకాల బాధలు. పెద్దవాళ్లు మంచమే దిగలేకపోతున్నారు. ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ కార్డులే దొంతర్లుగా ఉంటున్నాయి . మా వాడికి చాలా సీరియస్ అండి. అనడం పాపం అందరిదీ అదే బాధ కూర్చోండి డాక్టర్ గారు వస్తారు చూస్తారు అంటూ సమాధానం. ఏ మందులు షాపులోనో ఏదో బిళ్ళ కొనుక్కుని వేసుకునేవారు కొల్లలుగా ఉన్నారు. ఇక ఆర్ఎంపీలు ఆ చెయ్యికోటి చట్టకోటి పొడిచి మరీ పంపుతున్నారు. పెద్ద ఆసుపత్రి. లో పెద్ద క్యూలు . వర్షాలు ఎండలు వెళ్లిన వరదలు ఇలా అన్ని మనిషిని రకరకాల వ్యాధులతో ముంచేశాయి. రాత్రంతా వర్షం కురిసినా పొద్దుటే సూర్యుడు నెత్తి మీద పడినట్లు వడ గాలుపు. ఈ భిన్నమైన వాతావరణమే జనాన్ని జ్వరం పెనం మీదకు గెంటేసింది. అరగంటసేపు ఎండలోకి వెళితే చాలు ఒళ్లంతా ఒకటే బాధ. డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా ఫ్ల్యూ వంటి జ్వరాలు దారుణంగా వేధిస్తున్నా యి. సామాన్య వ్యక్తులు భయంతో అప్పులు చేసి మరి కార్పొరేట్ ఆసుపత్రుల్లో చూపించాల్సి వస్తోంది. ప్రభుత్వం వార్డులు వారీగా పల్లెల్లో వాడలో వారీగా వైద్య శిబిరాలను ముమ్మరం చేయాలి. మురుగు కాలువల్లో చెత్త ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ చల్లించడంతోపాటు చెత్తను ఎప్పటికప్పుడు తీయించాలి. నాయకులు వచ్చినప్పుడు నాటకం ఆడకుండా ఈ పని రెగ్యులర్గా జరిగేలా చూడాలి . ఏ రోజు కా రోజు గ్రామాల వారీగా వార్డులు వారీగా జ్వర పీడితుల రికార్డులను నమోదు చేయాలి. ప్రతి వీధిలోను ముగ్గు బ్లీచింగ్ కలిపి చెల్లించాలి. వీడియో కాన్ఫరెన్సో తల ఊపే పద్ధతి కాకుండా జనంలో నమ్మకం కలిగించాలి. జ్వరాలను తరిమికొట్టాలి.


# నూజివీడు ట్రిపుల్ ఐటీని వణికిస్తున్న విషజ్వరాలు, డయేరియా

## - తరగతులకు వెళ్లకుండా హాస్టల్ కి పరిమితమైన విద్యార్థులు



నూజివీడు,ఆగస్టు28 ప్రభాతవార్త: నూజివీడు ట్రిపుల్ ఐటీ ని , విష జ్వరాలు, డయేరియా వణికిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా వందలాది మంది విద్యార్థులు జ్వరంతోపాటు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ తరగతులకు హాజరవ్వకుండా హాస్టల్ గదులకు పరిమితమయ్యారు. ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీ లో సుమారు 400 మంది విద్యార్థులు వైరల్ జ్వరం బారిన పడి ట్రిబుల్ ఐటీ లోనే బాధపడుతున్నారు. ట్రిబుల్ ఐటీ లో నాణ్యమైన మందులను విద్యార్థులకు అధికారులు అంద చేయకపోవడం వలన విద్యార్థులు మరింతగా నిరసించి పోతున్నారు. ఈనెల 9 వ తేదీన ఫుడ్ పాయిజన్ జరిగి 35 మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనారు. వారు అప్పటినుంచి ఇప్పటివరకు సక్రమంగా కోలుకోలేదు. దీని తోడు జ్వరాలు తోడవడంతో అధిక మంది విద్యార్థులు అనారోగ్యం వల్ల తరగతులకు వెళ్లలేక హాస్టల్ గదిలోనే ఉంటున్నారు. విద్యార్థులకు సరైన ఆహారం లేక తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. గత సోమవారం నుంచి సుమారు రోజు 200 మంది విద్యార్థులకు పైగా వైరల్ జ్వరం బారిన పడుతున్నారని విద్యార్థుల ఓపి వివరాలు తెలియజేస్తున్నాయి. బుధవారం ఈ విషయం మీడియా ద్వారా తెలుసుకున్న ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. సర్విస్త ట్రిబుల్ ఐటీ వద్దకు వచ్చి నేరుగా విద్యార్థులతో వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో లో జరిగిన ఫుడ్ పాయిజన్ నుంచి కొంతమంది విద్యార్థులు ఇంకా కోలుకోలేదని సైడ్ ఎఫెక్ట్ కారణంగా వాంతులు విరోచనాలు ఇంకా కొనసాగుతున్నాయి అన్నారు. విద్యార్థులకు డయేరియా కూడా ఉందన్నారు. బుధవారం విద్యార్థులకు నిర్వహించిన వైద్య పరీక్షలలో 5 మందికి డయేరియా ఉందని నివేదిక వచ్చిందని అన్నారు. మరో ఆరుగురికి వైరల్ ఫీవర్ ఎక్కువగా ఉండటంతో ఆస్పత్రుల్లో ఉంచి చికిత్స అందజేస్తున్నామన్నారు. మరో 150 మంది ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో ఉన్న ఆసుపత్రికి వచ్చి మందులు తీసుకుని హాస్టల్ కి వెళ్లారని చెప్పారు. ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నూజివీడు పరిసర ప్రాంతాలలో అధికంగా వైరల్ జ్వరాలు ఉన్నాయని, వాతావరణం కారణంగా ట్రిబుల్ ఐటీ లో 150 మందికి వైరల్ ఫీవర్ వచ్చిందన్నారు. కొంతమంది ఆరోపణలు చేస్తున్న





విధంగా 400 మందికి రాలేదన్నారు. గతంలో పుట్టి పాయసం జరిగిన మాట వాస్తవమే అని మరోసారి అటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ విధమైనటువంటి హాని కలగకుండా అన్ని రకాల వైద్య చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన పడాల్సిన పని లేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడతామని ఆయన వివరించారు. కొంతమంది విద్యార్థులు మాట్లాడుతూ జ్వరాల వ్యాప్తికి ట్రిపుల్ ఐటీలో దోమలబెడద,పారిశుధ్య లోపం ప్రధాన కారణమని డిఎంహెచ్ఓ కు తెలియజేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో జ్వరాల తీవ్రత తక్కువే,విద్యార్థుల తల్లిదండ్రులు కంగారు పడవద్దనీ జిల్లా వైద్యశాఖ అధికారులు చెబుతున్నారు. గత నాలుగు రోజులుగా సీజనల్ జ్వరాలతో బాధపడుతున్న కొందరు విద్యార్థులను పరీక్షించి మందులను వైద్యులు అందజేశారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వ్యతిరేక వార్తలను ట్రిపుల్ ఐటీ అధికారులు ఖండించారు.

## భావ వ్యక్తీకరణకు భాషా ఎంతో అవసరం



భీమవరం ఆగష్టు 28 ప్రభతవార్త : అన్ని భాషలతో పరిచయాలు సంబంధాలు ఉన్నా శ్రీకృష్ణదేవరాయలు మనదేశంలో ఎన్ని భాషాలున్నా తెలుగు భాషకు సాటి లేదని అన్నారని, తెలుగుకవుల రచనలు గ్రంథాలుగా కళాఖండాలుగా చరిత్రలో యుగాంతం వరకు నిలిచిపోతాయని భీమవరం మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, తెలుగుభాషాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు భాషా దినోత్సవంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో తెలుగు భాషా ఔన్నత్యంపై సదస్సు, తెలుగు రచయితలు, తెలుగు ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. భావ వ్యక్తీకరణకు భాషా అవసరమని, ప్రపంచంలో అనేక భాషాలున్నాయని, మన తెలుగు భాష నుంచి సంస్కృతి సంప్రదాయాలు కూడా తెలియజేస్తుందని కమిషనర్ రెడ్డి అన్నారు. అడవి బాపిరాజు, చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు, తిరుపతి వేంకట కవులు ఈ ప్రాంతంలో జన్మించడం ఈ ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అమెరికా వంటి అగ్రరాజ్యల్లో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడం మన తెలుగు జాతికే గర్వకారణమని అన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్

ఏలూరు సిటీ, ప్రభాతవార్త : ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) వారి ఆదేశాల మేరకు సీజనల్ రాకుండా మలేరియా విభాగం వారితో 17వ డివిజన్ లోని పడమర వీధి, ఎం ఆర్ డి బలరాం వారి రోడ్డు, ఇండియన్ గ్యాస్ గోడం రోడ్డు, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూనలకు స్ప్రేయింగ్, మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్, ఖాళీ స్థలలో ఉన్న నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. మాలతి , నాయకులు యం. త్రినాధ్, మలేరియా ఇన్స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి, శానిటరి ఇన్స్పెక్టర్ వి బాలస్వామి మరియు , ఆరోగ్య కార్య దర్శి, ఆశా కార్యకర్తలు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ములగలంపల్లి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నుంచి ములగళంపల్లి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎప్పటి నుంచో సరైన రహదారి లేక అవస్థలు పడుతున్న ప్రజలకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు కోరారు. జంగారెడ్డిగూడెం నుంచి ములగళంపల్లి వయా శ్రీనివాసపురం, మైసన్నగూడెం వెళ్లే రోడ్డు గత ఎన్నికల ముందు అనేక పోరాటాలు చేస్తే ఎన్నికల ముందు పనులు ప్రారంభిస్తు శంకుస్థాపన చేసి రోడ్డుని తవ్వేసి మధ్యలోనే వదిలేశారని దీనివల్ల అక్కడి గ్రామాల ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సొంగ రోషన్ ను డాక్టర్ దాసరి శేషు కోరారు. ఏలూరు లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఈ సందర్భంగా శేషు భేటి అయ్యారు. అదేవిదంగా అక్కంపేట గ్రామానికి వెళ్లే రహదారి పరిస్థితి కూడా అలానే ఉందని దానిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రోషన్ మాట్లాడుతూ ఖచ్చితంగా సంబంధించిన శాఖాధికారులతో మాట్లాడి అతి త్వరలో రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని శేషు తెలిపారు.



# ఫిట్ ఇండియాగా- ఫిట్ ఏలూరు జిల్లాగా మారాలి...

**- ఈనెల 29వ తేదీన నిర్వహించే 3కె రన్ లో అందరూ భాగస్వామ్యం కావాలి...**
**-ఉల్లాసంగా, ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెసి పి. ధాత్రిరెడ్డి...**



ఏలూరు ప్రభాత వార్త : :ప్రజలు తమ రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామం, క్రీడలను అభ్యాసం చేసి ఆరోగ్యంగా, ధృడంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ ఈనెల 29వ తేదీన పుట్టిన రోజు సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న క్రీడోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుకోవడానికి నా ఫిట్నెస్ మరియు ఆరోగ్యం కోసం ప్రతిరోజూ 30 నిమిషాలు కేటాయిస్తానని నా కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పొరుగువారిని ఫిట్గా మరియు ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తానని క్రీడాకారులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు క్రీడోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. అందులో భాగంగా పాఠశాలలు, హాస్టల్స్, కళాశాలల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 26 నుండి 29 వరకు పలు క్రీడా పోటీలు నిర్వహించుకుంటున్నామని అందులో అధికారులు, ప్రజలు తప్పనిసరిగా పాల్గొవాలన్నారు. ఈనెల 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఏలూరు నగరంలో 3 కె రన్ కూడా నిర్వహిస్తున్నామని అందులో కూడా నగర ప్రజలందరూ పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**ఉత్సాహంగా, ఉల్లాసంగా క్రీడాపోటీల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జెసి. ....**

స్థానిక ఇండోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన



పలు పోటీల్లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. వాక్ రన్, షటిల్ పోటీల్లో వారు పాల్గొని అందరిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించారు. అనంతరం లెమన్ టీ స్పూన్ పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిఎస్ డివో బి. శ్రీనివాసరావు, డిపివో టి. శ్రీనివాస విశ్వనాధ్, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, బి.సి. సంక్షేమ అధికారి ఆర్. నాగరాణి, డిసిపివో సూర్య చక్ర వేణి, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం ట్రస్ట్ కు లక్ష విరాళం




ద్వారకా తిరుమల ప్రభాతవార్త: ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళం సమర్పించిన భక్తులు విజయవాడ నగరానికి చెందిన నేరెళ్ల వెంకట రఘునాథ్ దంపతులు బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ ఆఫీస్ వద్ద సిబ్బందికి రూ 1లక్ష 1వేయ్యి116 రూపాయల విరాళం గా ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందించారు.దాతలకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, సూపరింటెండెంట్ రమణరాజు బాండు పత్రాలను శ్రీవారి ప్రసాదాలను అందించి దాతను అభినందించారు.

## డయల్ యువర్ డిఎమ్ కు విశేషం స్పందన.

తణుకు అత్తిలి ప్రభాత వార్త : డైల్ యువర్ డి. యం. కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు.వేడంగి చిట్టిబాబు తణుకు నుండి ప్రతి రోజు ఉంగుటూరు వెళ్తానని తాడేపల్లిగూడెం వంతెన మీద బ్రేక్ జర్నీ వెసులుబాటు కల్పించమని కోరగా సాధ్యం కాదని చెప్పారు. పెంటపాటి వెంకట వేణు గోపాలరావు తణుకు భద్రాచలం సర్వీస్ పెట్టినందుకు సంతోషం వ్యక్తపరిచారు. మరొక బస్సు భద్రాచలం నుండి రాత్రి బయలు దేరే ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచన చేశారు.

## మత్తు పదార్థాలను అరికట్టాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లాలో గంజాయి వల్ల యువత మత్తులో జోగుతున్నారని గత ప్రభుత్వంలో గంజాయి గ్రామాల్లోకి కూడా వ్యాపించి యువతను పూర్తిగా మత్తుకు బానిసలై చెడు వ్యసనాలకు అలవాటు పడ్డారని గంజాయి పూర్తిస్థాయిలో అరికట్టేలా తగు చర్యలు తీసుకునేలా పోలీసు యంత్రాంగానికి తగు ఆదేశాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితను సచివాలయంలో వారి ఛాంబర్లో కలిసి కోరిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో హోంమంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసి వారితో భేటి ఐన శేషు మంత్రితో మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి మహిళల రక్షణ కోసం తీసుకున్న చర్యలు అద్భుతమని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో డాక్టర్ జికెడి ప్రసాద్, బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి, మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నేడు గ్రీవెన్స్ డే

ఏలూరు సిటీ, ప్రభాతవార్త : ప్రతి నెల నాలుగో గురువారం జిల్లా కలెక్టర్ వారు ఏజెన్సీ మండలాలలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుండి విన్నపాలను స్వీకరించడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఐటీడీఏ ఇన్ చార్జి పీవో పి.ధాత్రిరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా గురువారం ఉదయం 10.30 గంటలకు కె.ఆర్.పురం, ఐ.టి.డి.ఏ. మీటింగ్ హాల్ నందు గ్రీవెన్స్ డే నిర్వహించి, ఏజెన్సీ ప్రాంత ప్రజల నుండి గ్రీవేన్స్ ను జిల్లా కలెక్టర్, ఏలూరు మరియు చైర్మన్ ఐ.టి.డి.ఏ., వారు స్వీకరిస్తారని తెలిపారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577




వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక బాలికను తణుకు రైల్వే మహిళా కానిస్టేబుల్ బుధవారం రక్షించారు. తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన పెళ్లి సంధ్య ఆత్మ హత్య చేసుకునేందుకు రైల్వే స్టేషన్ కు వచ్చింది. గమనించిన మహిళా కానిస్టేబుల్ ముద్దే బాల ఆమెను అదుపులోకి తీసుకుని వివరాలు అడిగి బంధువులకు అప్పగించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ ను పలువురు అభినందించారు.
తణుకు అత్తిలి ప్రభాతవార్త

## రోడ్డు ప్రమాదంలో హై స్కూల్ ఉపాధ్యాయిని ప్రసన్న లక్ష్మి మృతి

కామవరపుకోట ప్రభాతవార్త: కామవరపుకోటలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం వివరా లిలా ఉన్నాయి. కామవరపుకోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ప్రసన్నలక్ష్మి బుధవారం రామన్న పాలెం పంచాయతీ పరిధిలోని మారుతీ నగర్ నుండి యధావిధిగా తన భర్త స్కూటీపై పాఠశాలకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ క్రమం లో కామవరపుకోట చెక్-పోస్ట్ సెంటర్ వద్ద ప్రసన్నలక్ష్మి (38) స్కూటీపై నుండి పడిపోయారని పేర్కొన్నారు. ఇంతలో వెనుకనుండి వస్తున్న ట్రాక్టర్ ఆమెపై నుండి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు సంతానం. భర్త తాడిచర్ల పాఠశాలలో ఎస్జీటిగా పనిచేస్తున్న ట్లు ఉపాధ్యాయులు తెలిపారు. తడికలపూడి ఎస్ఐ చెన్నారావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రసన్నలక్ష్మి మృతికి పలువురు ఉపాధ్యాయులు ఇతరులు సంతాపం వ్యక్తం చేశారు.

## పోగొట్టుకున్న బంగారు హారం ప్రయాణికునికి అందజేత .



తణుకు ప్రభాతవార్త: బస్సు లో పోగొట్టుకున్న బంగారు హారాన్ని తణుకు ఆర్టీసీ డిపో వారు పోలీ సుల సమక్షం లో అందచేశారు. వివరాలు ఇలా వున్నాయి. నడుపల్లి గ్రామానికి చెందిన కరుటూరి భీమరాజు ఈ నెల 11 నతణుకు డిపో బస్సు లో సుమారు 5 కాసుల బంగారు హారం వదిలి దిగిపోయాడు. దానిని గుర్తించిన కండక్టర్ నూతలపాటి శ్రీనివాస్ డిపో సెక్యూరిటీ సమక్షంలో లో డిపో మేనేజర్ ఆదేశానుసారం డిపో క్లర్క్ కి అప్పగించారు. నేడు తణుకు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ జి ఎస్ మూర్తి సమక్షంలో డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ కరుటూరి భీమరాజు కు హారం అందజేశారు. ఈ సందర్భంగా కండక్టర్ నూతలపాటి శ్రీనివాస్ ను డిపో సిబ్బంది, పోలీస్ సిబ్బంది, నడిపల్లి గ్రామ పెద్దలు అభినందించారు.

## రంగరాజును సత్కరించిన మున్సిపల్ కమిషనర్



ఉండి . ఆగస్టు28. ప్రభాతవార్త : తెలుగు భాషభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖ సాహితీవేత్త, కవి రచయిత, కార్టూనిస్ట్ డాక్టర్ గాదిరాజు రంగరాజును భీమవరం పట్టణం మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్ర రెడ్డి బుధవారం సత్కరించారు. తెలుగు భాషకు చేస్తున్న కవులు, రచయతలు, తెలుగు పండితులు వల్లే ఈ మాత్రమైన తెలుగు భాష బ్రతుకు తుంది అన్నారు. రంగరాజు చేస్తున్న కృషి అమోఘం అని కమిషనర్ ప్రశంసించారు. జిటిపి మహిళా కళాశాల కరెస్పాండంట్ రాజేష్ తమ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా రంగారాజును సత్కరించి డాక్టరేట్ పొందినకు అభినందించారు.

## అర్హులుఓటర్లు గా నమోదు కండి



. అత్తిలి – ఆగష్టు 28 ( ప్రభాత వార్త ): అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్లు గా నమోదు కావాలని అత్తిలి తహసీల్దార్ దశిక వంశి కోరారు. అత్తిలి మండలం ఈదూరు గ్రామంలో ఇంటింటా తిరిగి ఓటర్ జాబితాను పరిశీలించారు. సెప్టెంబర్ 1 నాటికీ 18 సంవత్సరాలు నిండినవారు , 2025 జనవరి 1 కి 18 సంవత్సరాలు నిండినవారు ఓటర్లు గా నమోదుకావాలని కోరారు. సుమోటో కుల ధ్రువీకరణ పాత్రలను గ్రామం లో పరిశీలించారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిరోధానికి గ్రామ కమిటీలు కృషి చేయాలి



పోడూరు, ఆగస్టు-28, ప్రభాతవార్త: గ్రామస్థాయిలో బాల్యవివాహాలు నివారణకు గ్రామ కమిటీలు ఏర్పాటుకు ఐసిడిఎస్ చేపట్టింది. పోడూరు మండలం పండిత విల్లూరు, మినిమించిలిపాడు, తూర్పుపాలెం గ్రామల్లో గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచ్, యం.యం పాడు గ్రామ సర్పంచ్ వీర్రాజు, ఇళ్ల లక్ష్మి చంద్రిక, గుబ్బల ఉషారాణి అధ్యక్షతన బాల్య వివాహ నిరోధక కమిటీలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.మోహన రాణి దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం -2006 గురించి బాల్య వివాహం చేయటం వలన జరిగే నష్టాల గురించి వివరించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసిన మరియు ప్రోత్సహించిన అట్టి వారికి పడే శిక్షలు గురించి ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా కమిటీ బాధ్యత వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ పండిత విల్లూరు గ్రామ కార్యదర్శులు కె వెంకటరాజు, కె,నాగశ్రీను, గౌతమ్, వీఆర్వోలు కె.శ్రీనివాసరావు, నాగమణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సత్య ప్రియరాం, యన్ జి ఓ మెంబర్ జి.శామ్యూల్ జాన్సన్,వార్డ్ మెంబర్,నామాల దుర్గాభవాని ,గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్, డ్వాక్రా సి ఎ లు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతులు పొందాలి

### - జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి రవిచంద్ర చింతలపూడి సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని చింతలపూడి, తడికలపూడి, ధర్మాజీ గూడెం జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో వినాయక చవితి సందర్భంగా మండపాలు పెట్టాలని అనుకుంటున్నారో వారు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని పోలీసు వారు దానికి సంబంధించి ప్రత్యేకమైన అప్లికేషన్ తయారు చేశారని, ఆ మండలాల ఎస్ఐ లను కలవాలని ఆ మండపం ఎక్కడైతే పెట్టాలని అనుకుంటున్నారో ఆ స్థలానికి సంబంధించిన యజమాని వద్ద నుండి ఎన్ఓసి సర్టిఫికేట్ మండపానికి వాడుకునే కరెంటు సప్లై గురించి ఎలక్ట్రికల్ ఏఈ దగ్గర నుండి సర్టిఫికెట్ తీసుకొని వలసిందిగా టెంపరరీ కనెక్షన్ గాని హౌస్ కనెక్షన్ గాని కరెంటు డిపార్ట్మెంట్ ఏఈ దగ్గర నుండి అప్లికేషన్ తీసుకోవాలన్నారు. అప్లై చేసుకునేటప్పుడే ఆర్గనైజర్స్ ఎవరు ఎవరు ఉంటారు ఏ ప్రోగ్రామ్స్ జరుగుతాయో ఆ అప్లికేషన్ లో మెన్షన్ చేయాలని, ప్రతిరోజు రోజు వారి జరిగే కార్యక్రమాలు ప్రతిరోజు అక్కడ ఉండే వాలంటీర్స్ రోజువారి జరిగే కార్యక్రమాల్లో ఒక మనిషి అక్కడ ఉండి జాగ్రత్తగా చూసుకోవాలని , ప్రతిరోజు రాత్రిపూట ఒక మనిషిని కాపలా ఉంచాలని డిఎస్పి అన్నారు. ఎవరైతే వినాయక మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకుని సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవాలని డిఎస్పి రవిచంద్ర అన్నారు. చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## - న్యాయమూర్తి డి సత్యవతి



తణుకు రూరల్ (ప్రభాతవార్త) :రాజీకి అవకాశం ఉన్న కేసులు రాజీ చేసుకోవడమే రాజమార్గమని చైర్మన్ మరియు 4వ అదనపు జిల్లా జడ్జి డి సత్యవతి అన్నారు. ఈనెల 14 వతేదిన జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సివిల్ కేసులు, మోటర్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, రాజీ పడు క్రిమినల్ కేసులు రాజీ చేసుకునేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామన్నారు. ఈ మేరకు బుధవారం తణుకు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతీ న్యాయవాది శ్రద్ధ తీసుకుని చిన్న చిన్న తగాదాలు రాజీ చెయ్యాలని, కోర్టులలో పేరుకుపోయిన పెండింగ్ కేసులను తగ్గించాలని, అలాగే ప్రతి రోజూ కేసులు రాజీ చేయుటకోసం కోర్టులో ప్రి లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహిస్తున్నారని, ప్లాపుస్ ద్వారా ప్రతి రోజూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసులు రాజీ చేస్తున్నారని, కక్షిదారులు యీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే లోక్ అదాలత్ లో కేసుల రాజీ చేసుకుని డబ్బు, విలువైన సమయము ఆదా చేసుకోవాలని, జాతీయ లోక్ అదాలత్ సమాచారము కోసం న్యాయవాదులను, పోలీసు సిబ్బందిని, కోర్టు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మరియు 4వ అదనపు జిల్లా జడ్జి సత్యవతి తో పాటు సీనియర్ సివిల్ జడ్జి కె కృష్ణ సత్యలత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి సాయిరాం, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పీవీకే రంజిత్ కుమార్, స్పెషల్ కోర్టు మేజిస్ట్రేట్ చిరంజీవి రావు, రెండవ అదనపు బెంచ్ కోర్టు స్పెషల్ మెజిస్ట్రేట్ తాడి ఆంజనేయులు మరియు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస రావు, జనరల్ సెక్రటరీ ఈద రామకృష్ణ, న్యాయవాదులు ముని స్వామి, తీర్రే సత్యనారాయణ రాజు, అంగజాల అజయ్ కుమార్, గోటెటీ ప్రసాద్, పొట్లే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ లు పంపిణీ



పెనుమంట్ర, ఆగస్టు-28, ప్రభాతవార్త: పెనుమంట్ర మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ , నరసాపురం ఆర్టీసీ డిపో వారి సౌజన్యంతో దివ్యాంగులకు బుధవారం మండలంలోని మార్టేరులో ఉచితంగా బస్సు పాసుల పంపిణీ బుధవారం జరిగింది. డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి, మానవత అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి బస్సు పాసుల శిబిరాన్ని ప్రారంభించారు. అభాగ్యులను ఆదుకోవడంలో మానవతా సంస్థ ముందుంటుందని అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి అన్నారు. శిబిరానికి మార్టేరు పరిసర ప్రాంతాల నుండి 70 మంది దివ్యాంగు లు బస్సు పాసులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, కోశాధికారి చదువుల నరేంద్ర, రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు అమృతవాక్కుల సత్యనారాయణ, నరసాపురం డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి, బోర్డు డైరెక్టర్ లు చిర్ల సూర్యనారాయణ రెడ్డి, పడాల జగన్నాథ రెడ్డి, మానవతా డ్రైవర్ గుబ్బల శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## శభాష్ భీమలాపురం..!

### మృతి చెందిన లైన్ మెన్ కుటుంబాన్ని ఆదుకున్నవైనం



పోడూరు(ఆచంట ),ఆగస్టు 28,ప్రభాతవార్త:విద్యుత్ షాక్ కు గురై మరణించిన లైన్ మెన్ రాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు భీమలాపురం గ్రామ ప్రజలు అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే ఆచంట భీమలాపురం గ్రామంలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న రాజు ఆకస్మికంగా విద్యుత్ షాక్ కే గురై మరణించిన సంగతి పాఠకులకు విధితమే! అతి చిన్న వయసులోనే మరణించి భార్యా పిల్లలకు దూరమై అనాధలయన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని దృడ నిశ్చయంతో తమకు చేతనైన సహాయం అందించాలని గ్రామస్తులు మానవత్వంతో ముందుకు వచ్చారు. క్రమశిక్షణ కలిగిన లైన్ మాన్ గా ప్రతి ఒక్కరి మనసులు గెలుచుకున్న లైన్మెన్ రాజును స్మరించుకుంటూ యూనియన్ బ్యాంకులో లైన్మెన్ రాజు కుటుంబానికి 1లక్ష 35 వేల రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుబ్బల మాధవరావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చింతపర్తి సత్యనారాయణ సమక్షంలో ద్వాదశి సీతారామయ్య మొల్లేటి త్రిమూర్తులు, ముడకల రాము, తోటా త్రిమూర్తులు, కౌరు త్రిమూర్తులు, మరియు గ్రామ ప్రజలు కలిసి ఈ అమౌంట్ను రాజు కుటుంబానికి అందజేయడం జరిగింది.

## గంజాయి స్వాధీనం ముగ్గురు అరెస్ట్



పోడూరు(పెనుగొండ), ఆగస్టు 28,ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుగొండ మార్కెట్ యార్డ్ వద్ద ముగ్గురు వ్యక్తుల నుండి మూడున్నర కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పెనుగొండ సిఐ రజిని కుమార్, స్థానిక ఎస్సై కొప్పిశెట్టి గంగాధర్ మంగళవారం తెలిపారు. వీరిలో ఒరిస్సా రాష్ట్రం మల్కన్ గిరి జిల్లా పలాస్ ఫదర్ గ్రామానికి చెందిన సానియా హంతల, విశాఖ జిల్లా అచ్యుతాపురం మండలానికి గ్రామానికి చెందిన పాస్తం దుర్గయ్య, గుంటూరు జిల్లా పెదనందిపాడు గ్రామానికి చెందిన పాలపర్తి చిన్నిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిలో ఇద్దరు ముద్దాయిలు పాలపర్తి చిన్ని, దుర్గయ్య ప్రస్తుతం పెనుగొండలో ఉంటున్నారు, మరో వ్యక్తి ఒరిస్సా కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫర్నిచర్ షోరూం ప్రారంభించిన శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు



భీమవరం ఆగష్టు 28 ప్రభతవార్త : భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సమీపం లోవుడెన్ ఫర్నీచర్ సంస్థ టెరో ఫర్నిచర్ గేలరీ ని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు , ఉండి శాసన సభ్యులు రఘు రామ కృష్ణం రాజు, ఉండి మాజీ శాసన సభ్యులు మంతెన రామ రాజు, భీమవరం మాజీ మున్సిపల్ చైర్మన్ కొటికలపూడి చిన బాబు ,టీడీపీ నాయకులు మెంటే పార్ధసారధి, జనసేన నాయకులు వబిలిశెట్టి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన నాయకులు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు వారం రోజుల నుండి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, జ్వరాలతో ఉన్న ప్రజలకు వైద్య సదుపాయాలు ఏ విధముగా జరుగుతున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్లు జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ స్థానిక కూటమి నాయకులతో చూడవలసినదిగా ఆదేశించారు. బుధవారం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి అక్కడ ఉన్న రోగులను వారికి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు

## చాట్రాయి ఎస్. ఐ గా రామకృష్ణ



చాట్రాయి, ఆగస్టు28,ప్రభాతవార్త : చాట్రాయి సబ్ ఇన్స్పెక్టర్ గా డి రామకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూజివీడు టౌన్ ఎస్ఐగా పనిచేసిన రామకృష్ణ బదిలీపై చాట్రాయి వచ్చారు. ఇప్పటివరకు చాట్రాయి ఎస్ఐగా పనిచేసిన స్వామి పెంటపాడు పోలీస్ స్టేషన్ కు బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు. చాట్రాయి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణను ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జక్కంపూడి ప్రదీప్ లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా చాట్రాయికి చెందిన పలువురు తెలుగుదేశం జనసేన నాయకులు ఎస్సైని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పటిష్ట పరచడంతో పాటు పేకాట కోడిపందాలపై ఉక్కు పాదం మోపుతానని చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ విషయంలో కూడా కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేస్తానని చెప్పారు. పోలీసుల అవసరం ఏ క్షణంలో ఉన్న తక్షణమే ఫోన్ చేయాలని ఆయన కోరారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు.




అత్తిలి – ఆగష్టు 28 ( ప్రభాత వార్త ): యువత మత్తు పదార్థాలకు బానిస అయి బంగారంలాంటి జీవితాన్ని పాడుచేసుకోవద్దని తణుకు రురల్ సిఐ జివివి నాగేశ్వరరావు కోరారు. అత్తిలి డిగ్రీ కళాశాలలో మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారికీ ఏజెన్సీ ప్రాంతం నుండి కొందరు తెచ్చి ప్యాకెట్ల రూపం లో అమ్ముతున్నారని తెలిపారు. ఇటీవల పెనుమంట్రలో ఇటువంటి విక్రయాలు పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయాలపట్ల ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందని సిఐ తెలిపారు. ఎవరైనా విక్రయిస్తే సమాచారం తెలపాలని కోరారు. మహిళలను, బాలికలను వేధింపులకు గురిచేస్తే కఠిన శిక్షలు ఉంటాయని చెప్పారు. ఇటీవల కాలంలో పెరిగిపోయిన ఆన్లైన్ మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. అపరిచితుల ఫోన్లను పట్టించుకోవద్దని కోరారు. సైబర్ నేరాలు జరిగితే 1930 కి ఫోన్ చేయాలనీ కోరారు. అత్తిలి ఎస్ ఐ పి. ప్రేమరాజు , కళాశాల కమిటీ చైర్మన్ దాసం గోవిందరావు , ప్రిన్సిపాల్ పమ్మి శర్మ , అసిస్టెంట్ సబిన్స్పెక్టర్ ఎం. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నాగేశ్వరరావు ను , ఎస్.ఐ ప్రేమరాజు ను దాసం గోవిందరావు సత్కరించారు.

## డిగ్రీ కాలేజీ నందు సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నిడమర్రు ప్రభాతవార్త 2: ఉంగుటూరు మండలం( నిడమర్రు ): నారాయణపురం గ్రామంలో ఉన్న అరవింద శత జయంతి డిగ్రీ కాలేజ్ నందు అంతర్గత సి. సి రోడ్ల నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఈ సందర్భంగా ఎంమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాలేజ్ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో స్టూడెంట్స్ కి తగిన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన టీడీపీ, బీజేపీ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్,గ్రామ నాయకులు, కార్యకర్తలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## వేంపాడు మేజర్ కాలువకు నీరు విడుదల

### - జిల్లా తెదేపా అధికార ప్రతినిధి మందపాటి



చాట్రాయి, ఆగస్టు28, ప్రభాతవార్త : నాగార్జునసాగర్ వేంపాడు మేజర్ కాలువకు నీరు విడుదల చేశారు. చాట్రాయి మండలంలోని పలు గ్రామాల లోని చెరువులను నింపాలని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి కోరారు. రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు కాలువ విడుదల పరిశీలించాలని తెలియ చెప్పడంతో కాలవ వద్దకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మందపాటి మాట్లాడుతూ వర్షాలు కురిసినప్పటికీ చెరువులలో నీరు పుష్కలంగా లేకపోవడం వల్ల రైతులు పంట నష్టపోయే అవకాశాలు ఉన్నాయని అందువల్ల వేంపాడు మేజర్ కాలువకు నీరు విడుదల చేయటం వల్ల చాట్రాయి, జనార్ధన వరం, తుమ్మ గూడెం, సోమవరం గ్రామాలలోని చెరువులు నీరు అందించాలని ఆయన కోరారు. కాలువకు నీరు విడుదల చేస్తే భూగర్భ జలాలు మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనార్ధనవరం మాజీ సర్పంచ్ పలగాని దుర్గారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మరో బృందం తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ చల్లగుళ్ల రాజారత్నం, తెదేపా నాయకుడు ఎర్రోజు రాంప్రసాద్ బృందం కూడా కాలువను పరిశీలించి నీరు విడుదల%ష్ట్ర% చేయాలని ఎన్ ఎస్ పి ఏ ఈ శ్రీలక్ష్మికి వినతి పత్రం అందజేయగా మరో వారం రోజుల్లో నీరుపూర్తి స్థాయిలో విడుదల చేయుటకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆమె హామీ ఇచ్చారు.

## పలు దరఖాస్తులపై తహసిల్దార్ విచారణ



పోడూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త: మండలంలో ప్రజా సమస్యలు-పరిష్కార వేదికకు వచ్చిన పలు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసినట్లు పోడూరు తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ బుధవారం తెలిపారు. మండల కేంద్రం పోడూరులో ల్యాండ్ కన్వర్షన్ సంబంధించి, పెనుమదం, రావిపాడులో గ్రీవెన్స్ దరఖాస్తులను విచారణ చేశారు. పోడూరు పోలింగ్ కేంద్రం-145 పరిధి లోని ఓటర్ వెరిఫికేషన్ చేపట్టారు. వీరివెంట ఆర్ ఐ కె. రాంబాబు,గ్రామ రెవిన్యూ అధికారులు మెహర్ బాబా, కుమార్ మరియు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి: సిఐ కాళీ చరణ్

భీమవరం ఆగష్టు 28 ప్రభతవార్త : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సమాజమే మన లక్ష్యమని రెండో పట్టణ సిఐ కాళీ చరణ్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పోలీసు డిపార్ట్ మెంట్ సహకారంతో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమ బ్రోచర్ ను సిఐ కాళీ చరణ్ ఆవిష్కరించి మాట్లాడారు. నేటి వేగవంతమైన జీవితంలో, ప్రజలు మద్యం, సిగరెట్లు, గంజాయి ఇతర మత్తు పదార్థాలను తీసుకుంటారని, ఈ పదార్థాలు వారికి తాత్కాలిక ఆనందాన్ని అందిస్తాయని, ఇది పెరిగిన వినియోగానికి దారితీస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని, హింసాత్మక ధోరణులు పెరుగుతాయని, వ్యక్తి శారీరకంగా మానసికంగా బలహీనంగా ఉంటారని, మాదక ద్రవ్యాలకు నేటి యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ యువత ఈ వ్యసనాలకు పాల్పడటం ద్వారా జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ప్రతి పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయులు ఇటువంటి విషయాలపై అవగాహన కల్పించాలని అన్నారు.

# ఫ్యామిలీ సినిమా 'భలే ఉన్నాడే'

భలే ఉన్నాడే ఫ్యామిలీ అంతా కలసి చూడదగ్గ బ్యూటిఫుల్ ఎంటర్‌టైనర్: ప్రెస్ మీట్‌లో హీరో రాజ్ తరుణ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్‌కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె.శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్‌బస్టర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వినాయకచవితి సందర్భంగా సెప్టెంబర్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్‌లో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. నేను వర్క్ చేసిన డైరెక్టర్స్‌లో శివసాయి వన్ ఆఫ్ ది బెస్ట్ డైరెక్టర్. తన కన్విక్షన్, సినిమాని చేసే విధానం అద్భుతంగా వుంది. నాకు డైరెక్టర్ అవ్వాలని వుందని ఎప్పుడూ చెబుతుంటాను. ఆయన డైరెక్ట్ చేసిన విధానం చూసిన తర్వాత నేను ఇంకా నేర్చుకోవాల్సింది చాలా వుందని అర్థమైంది. కిరణ్‌గారు చాలా సపోర్ట్ చేశారు. డైరెక్టర్ విజన్‌కి తగ్గట్టు ప్రతిది సమకూర్చారు. మనీషా చక్కగా పెర్ఫార్మ్ చేసింది. తెలుగు నేర్చుకొని డబ్బింగ్ చెప్పింది. శేఖర్‌చంద్రతో ఇది నా మూడో సినిమా. బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. మారుతిగారితో ఎప్పటినుంచో సినిమా చేయాలని వుండేది. ఈ సినిమాతో కుదిరినందుకు చాలా హ్యాపీగా వుంది. సెప్టెంబర్ 7న సినిమా థియేటర్స్‌లో రిలీజౌతుంది. ఇది ప్రోపర్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీ అంతా కలసి చేసేలా తీశాం. బూటిఫుల్ ఎంటర్‌టైనర్, చాలా మంచి ఎమోషన్స్ వుంటాయి. తప్పకుండా థియేటర్స్‌లో సినిమా చూడండి అన్నారు.



హీరోయిన్ మనీషా కంద్కూర్ మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ మూవీ. చాలా ఎక్సయిటింగ్‌గా వుంది. ఇందులో రొమాన్స్, కామెడీ వుంది. మీ అందరికీ నచ్చుతుంది. టీం అంతా చాలా సపోర్ట్ చేశారు. రాజ్ బెస్ట్ కో-స్టార్. దర్శక నిర్మాతలకు థాంక్యూ. శేఖర్‌గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. అందరూ థియేటర్స్‌లో మూవీ చూసి ఎంజాయ్ చేయాలి అని కోరారు.

డైరెక్టర్ శివసాయి వర్ధన్ మాట్లాడుతూ..భలే ఉన్నాడే నా ఫస్ట్ మూవీ. సినిమా కూడా చాలా బావుంటుంది. నాకు అవకాశం ఇచ్చిన మారుతిగారికి థాంక్స్. రాజ్ తరుణ్ ఈ టైటిల్‌కి పర్ఫెక్ట్ యాప్ట్. చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నాడు. ఇందులో తను శారీ డ్రాపర్ క్యారెక్టర్‌లో కనిపిస్తాడు. అమ్మాయికి చీర కట్టాలంటే ఒక కంఫర్టబుల్ లెవల్ వుండాలి. దాని ప్రకారం ఈ క్యారెక్టర్ లుక్‌ని డిజైన్ చేశాం. తను ఎందుకు ఇలా వున్నాడనేది సెప్టెంబర్ 7న తెలుస్తుంది. వినాయకచవితి రోజు రిలీజ్ చేస్తున్నాం కాబట్టి మార్నింగ్ పూజ చేసుకొని ఈవెనింగ్, నైట్ షోకి వెళితే హ్యాపీగా ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా ఇది. చాలా హెల్దీ కామెడీ వుంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.

నిర్మాత కిరణ్ కుమార్..ఇది మా ఫస్ట్ సినిమా. చాలా మంచి సినిమా తీశామనే నమ్మకం వుంది. సినిమా చాలా బావుంటుంది. రాజ్‌గారు, డైరెక్టర్‌గారు, అందరికీ థాంక్యూ. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అందరికీ నచ్చుతుంది అన్నారు.

సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర మాట్లాడుతూ.. ఈ సినిమా సూపర్ ఎక్స్‌పీరియన్స్. చాలా కొత్త జోనర్. సాంగ్స్ డిఫరెంట్‌గా ట్రై చేశాం. రెండు పాటలు విడుదలయ్యాయి. మంచి రెస్పాన్స్ వస్తోంది. మారుతిగారు చాలా మంచి ఐడియాస్ ఇచ్చారు. రాజ్ తరుణ్‌తో ఇది మూడో సినిమా. రాజ్ క్రేజీ ఎనర్జీతో చేశారు. ఆడియన్స్ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తారు అన్నారు.



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'దేవర' కోసం అందరికీ తెలిసిందే. సెప్టెంబర్ 27న గ్రాండ్‌గా పాన్‌ఇండియా లెవెల్లో సినిమా రిలీజ్ కాబోతుంది.

## గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న 'జనక అయితే గనక'



మనస్తత్వమున్న హీరోకి తన భార్య గర్భవతి అని తెలిసినప్పుడు ఏం చేస్తాడు.. మధ్య తరగతి వ్యక్తి అయిన హీరో ఎవరిపై కేసు వేస్తాడు..ఎందుకు? అనే విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు.

బలగం వంటి సెన్సేషన్ బ్లాక్‌బస్టర్ సాధించి దిల్ రాజు ప్రొడక్షన్స్‌లో వస్తోన్న సినిమా ఇది. బలగం సినిమా కంటెంట్‌పై దిల్ రాజు ఎంత నమ్మకంగా ఉన్నారో..అంతే నమ్మకంతో

ఆకట్టుకుంటోన్న సుహాస్, దిల్ రాజు ప్రొడక్షన్స్ 'జనక అయితే గనక' ట్రైలర్..సెప్టెంబరు 7న మూవీ గ్రాండ్ రిలీజ్.

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరోహీరోయిన్లుగా దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. మంగళవారం ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే..సుహాస్‌కు పెళ్లైనప్పటికీ పిల్లలు వద్దని అనుకుంటూ ఉంటాడు. అందుకు కారణం..ఖర్చులు పెరిగిపోతాయని అతని భయం. భార్యకు ఏం చెప్పి మేనేజ్ చేస్తున్నాడనేది ఎవరికీ అర్థంకాదు. అతని కుటుంబ సభ్యులందరూ పిల్లలు కనమని ఎంత బలవంతం చేసినా అందరికీ సర్ది చెప్పేస్తుంటాడనే విషయాలను కామెడీ సన్నివేశాలతో చూపించారు. ఇలాంటి

'జనక అయితే గనక' సినిమాపై నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, నా ఫేవరేట్ నా పెళ్లాం సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ కూడా సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతుంది.

ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ "మధ్య తరగతి తండ్రికి ఉండే కష్టాలను అందరం చూసే ఉంటాం ప్రతి ఇంట్లో ఉండేదే. డైరెక్టర్ సందీప్ తన రియల్ లైఫ్‌లో చూసిన ఇన్సిడెన్స్‌ను బేస్ చేసుకుని కథను తయారు చేశారు.

దీన్నిహ్యూమరస్‌గా, మంచి కాన్సెప్ట్‌తో సినిమా చేశారు. సినిమా చూశాను. చాలా రోజుల తర్వాత ఓ మంచి సినిమాను మీరు చూడబోతున్నారనే నమ్మకంతో ఉన్నాం. సెప్టెంబర్ 7న సినిమాతో మీ ముందుకు వస్తున్నాం. కావాల్సినంత హ్యూమర్ ఉంటుంది. నాన్ స్టాప్ ఎంటర్‌టైనర్ మూవీ ఇది. సుహాస్, సంగీర్తన జంట ఆన్ స్క్రీన్ చక్కగా ఉంటుంది. సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక' సినిమాతో మీ అందరి ముందుకొస్తున్నాం" అన్నారు.

## క్లాస్ సినిమా 'మత్తు వదలరా2'

క్లాస్ ఎంటర్‌టైన్‌మెంట్, మైత్రీ మూవీ మేకర్స్, శ్రీ సింహా కోడూరి, సత్య, రితేష్ రానా క్రేజీ ఎంటర్‌టైనర్ 'మత్తు వదలరా 2' నుంచి ఫారియా అబ్దుల్లా ఫస్ట్ లుక్ రిలీజ్.

శ్రీ సింహా కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో వచ్చిన సెన్సేషనల్ హిట్ మూవీ 'మత్తు వదలరా'. ఇప్పుడు అదే క్రియేటివ్ టీమ్ సీక్వెల్ 'మత్తు వదలరా 2'తో ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్లకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.



'మత్తు వదలారా 2'లో హీరోయిన్ ఫారియా అబ్దుల్లా నిధి పాత్రలో కనిపించనున్నారు. ఈ రోజు మేకర్స్ ఫారియా అబ్దుల్లా ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. గన్ పట్టుకొని ఇంటెన్స్ లుక్‌లో చూస్తున్న ఫారియా యాక్షన్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో సునీల్, వెన్నెల కిషోర్, అజయ్, రోహిణి, రాజా చెంబోలు, ఝాన్సీ, శ్రీనివాస్‌రెడ్డి, గుండు సుదర్శన్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రతి పాత్ర కీలకంగా ఉండబోతోంది. ప్రముఖ నటులు చేరడంతో ఎంటర్‌టైన్‌మెంట్ నెక్స్ లెవల్లో వుండబోతోంది.దీనికి కాల భైరవ సంగీతం అందిస్తుండగా, సురేష్ సారంగం సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.ఈసినిమా సెప్టెంబరు 13న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## అలరిస్తున్న 'ఈసారైనా?' ఫస్ట్‌సాంగ్

"ఈసారైనా" సినిమా నుండి మొదటి పాట ఆడియన్స్‌ను అలరిస్తోంది.

ఈసారైనా సినిమాలోని మొదటి పాట? ఇటీవల విడుదలైంది. యూట్యూబ్ మరియు అన్ని సంగీత ప్లాట్‌ఫారమ్‌లలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. రాకేందు మౌళి రాసిన మనోహరమైన సాహిత్యం మరియు అర్జున్ విజయ్ యొక్క అద్భుతమైన గానంతో ఈ ట్రాక్ యువత నోట ప్రతిధ్వనిస్తోంది.



విప్లవ్ దర్శకత్వం వహిస్తూ ప్రధాన పాత్రను పోషించాడు. "ఈసారైనా" సినిమా ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతూ అదేవిధంగా అతని ప్రేమను వెతుక్కునే దిశగా సాగుతుంది. ఈ చిత్రానికి తేజ్ కథలోని ఎమోషన్‌ని పండించేలా అద్భుతమైన సంగీతం అందించారు. సంకీర్త్ కొండ సహనిర్మాతగా అశ్విని అయలూరు ప్రధాన నటిగా నటించారు. ఈ చిత్రం ఈ జనరేషన్‌కి తగినట్టుగ అన్ని ఎమోషన్స్‌ను అందించే ఒక ప్రామిసింగ్ సినిమా.

ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించింది. జనాలను ఆకట్టుకునే టైటిల్‌తో "ఈసారైనా" ఇటీవలి కాలంలో ఎంతగానో ఎదురుచూస్తున్న చిన్న చిత్రంగా దూసుకుపోతోంది.

## ప్రేక్షకులను అలరించనున్న 'అహో! విక్రమార్క'



'అహో! విక్రమార్క' అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.. దర్శకుడు పేట త్రికోటి బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణభారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో ఆకట్టుకున్న దేవ్‌గిల్ ప్రస్తుతం 'అహో! విక్రమార్క' అంటూ హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు. రాజమౌళి వద్ద కో డైరెక్టర్‌గా పని చేసిన పేట త్రికోటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. దేవ్‌గిల్ ప్రొడక్షన్స్ మీద నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 30న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్రదర్శకుడు త్రికోటి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

"నేను మగధీరకు కో డైరెక్టర్‌గా పని చేశాను. ఆ టైంలోనే దేవ్‌గిల్‌తో పరిచయం ఏర్పడింది. ఆ టైంలో నేనే అతనికి డైలాగ్స్ ప్రాక్టీస్ చేయించేవాడిని. అప్పటి నుంచి మా మధ్య మంచి బంధం ఉంది. హీరోగా ఓ సినిమా చేయాలని దేవ్ గిల్ ఎప్పుడూ అంటూ ఉండేవాడు. కానీ నేను అంత సీరియస్‌గా తీసుకోలేదా. ఆర్‌ఆర్‌ఆర్ కోసం పని చేస్తున్న టైంలో దేవ్ గిల్ సినిమా ప్రపోజల్ తీసుకొచ్చాడు. పూణెలో ఓ ఆఫీస్ కూడా ఓపెన్ చేసేశాడు.

దేవ్ గిల్‌కు విలన్ ఇమేజ్ ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న వ్యక్తిని హీరోగా తెరపైకి తీసుకు రావాలంటే ఎలాంటి జానర్ చేయాలని చాలా అనుకున్నాం. ఫ్యామిలీ, ఎమోషన్ ఇలా ఏది చేసినా అంత కుదరదని అనుకున్నాం. చివరకు ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రతో కథను నడిపిస్తే బాగుంటుందని ఈ కథను అనుకున్నాం. విజయేంద్ర ప్రసాద్ వద్ద పని చేసిన వర్మ ఈ కథను అద్భుతంగా రాశారు. దేవ్ గిల్ తన ఇన్‌పుట్స్ కూడా ఇస్తుండేవాడు.

ఇందులోని పోలీస్ ఆఫీసర్ ఆంధ్రా నుంచి పుణేకు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. అలా ఈ కథను అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. హిందీ, మరాఠీ, తెలుగు ఇలా అన్ని భాషల ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది.

ఇందులో హీరోయిన్‌కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. లెక్చరర్ పాత్రలో హీరోయిన్ కనిపిస్తారు. ఓ తెలుగమ్మాయి అయితో బాగుంటుందని చిత్రా శుక్లాని తీసుకున్నాం. ఆమె చక్కగా నటించారు.

ఈ కథ కమర్షియల్‌గా దేవ్ గిల్‌కు ఎలా సెట్ అవుతుందో అలా మలిచాను. నేను చేసిన దిక్కులు చూడకు రామయ్య బాగా ఆడింది. జువ్వా అంతగా ఆకట్టుకోలేదు. ఇది నాకు మూడో సినిమా. దీంతో ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

ఈ సినిమాకు మ్యూజిక్ కోసం ముందుగా చాలా మందిని అనుకున్నాను. బాలీవుడ్ నుంచి, టాలీవుడ్ నుంచి ఇలా అనుకున్నాం. ఒక దశలో కీరవాణిగారిని అడగాలా? వద్దా? అని అనుకున్నాను. కానీ దేవ్ గిల్ తనకున్న పరిచయంతో రవి బస్రూర్‌ను తీసుకొచ్చారు. ఆయన ఈ కథ విని, సినిమా చూసి మంచి కమర్షియల్‌గా ఉందని అన్నారు. కానీ టైం కావాలని అన్నారు. ఆయన అద్భుతమైన మ్యూజిక్, ఆర్‌ఆర్ ఇచ్చారు.

ఓ విలన్ హీరోగా మారితే ఎలా ఉంటుంది అనేది కథ. ఇందులో కాస్త మదర్ సెంటిమెంట్ కూడా ఉంటుంది. యాక్షన్ ఎపిసోడ్స్ అద్భుతంగా వచ్చాయి. రియల్ సతీష్‌గారు ఫైట్స్ బాగా కంపోజ్ చేశారు. మంచి అవుట్‌పుట్ ఇచ్చారు.




'అహో! విక్రమార్క' అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.. దర్శకుడు పేట త్రికోటి బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణభారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో ఆకట్టుకున్న దేవ్‌గిల్ ప్రస్తుతం 'అహో! విక్రమార్క' అంటూ హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు.

నాకు మూడో సినిమా. దీంతో ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

ఈ సినిమాకు మ్యూజిక్ కోసం ముందుగా చాలా మందిని అనుకున్నాను. బాలీవుడ్ నుంచి, టాలీవుడ్ నుంచి ఇలా అనుకున్నాం. ఒక దశలో కీరవాణిగారిని అడగాలా? వద్దా? అని

## దసరాకు రానున్న 'మానాన్న సూపర్ హీరో'



రాజమౌళి వద్ద కో డైరెక్టర్‌గా పని చేసిన పేట త్రికోటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. దేవ్‌గిల్ ప్రొడక్షన్స్ మీద నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 30న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్రదర్శకుడు త్రికోటి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

"నేను మగధీరకు కో డైరెక్టర్‌గా పని చేశాను. ఆ టైంలోనే దేవ్‌గిల్‌తో పరిచయం ఏర్పడింది. ఆ టైంలో నేనే అతనికి డైలాగ్స్ ప్రాక్టీస్ చేయించేవాడిని. అప్పటి నుంచి మా మధ్య మంచి బంధం ఉంది. హీరోగా ఓ సినిమా చేయాలని దేవ్ గిల్ ఎప్పుడూ అంటూ ఉండేవాడు. కానీ నేను అంత సీరియస్‌గా తీసుకోలేదా. ఆర్‌ఆర్‌ఆర్ కోసం పని చేస్తున్న టైంలో దేవ్ గిల్ సినిమా ప్రపోజల్ తీసుకొచ్చాడు. పూణెలో ఓ ఆఫీస్ కూడా ఓపెన్ చేసేశాడు.దేవ్ గిల్‌కు విలన్ ఇమేజ్ ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న వ్యక్తిని హీరోగా తెరపైకి తీసుకు రావాలంటే ఎలాంటి జానర్ చేయాలని చాలా అనుకున్నాం. ఫ్యామిలీ, ఎమోషన్ ఇలా ఏది చేసినా అంత కుదరదని అనుకున్నాం. చివరకు ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రతో కథను నడిపిస్తే బాగుంటుందని ఈ కథను అనుకున్నాం. విజయేంద్ర ప్రసాద్ వద్ద పని చేసిన వర్మ ఈ కథను అద్భుతంగా రాశారు. దేవ్ గిల్ తన ఇన్‌పుట్స్ కూడా ఇస్తుండేవాడు.ఇందులోని పోలీస్ ఆఫీసర్ ఆంధ్రా నుంచి పుణేకు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. అలా ఈ కథను అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. హిందీ, మరాఠీ, తెలుగు ఇలా అన్ని భాషల ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది.ఇందులో హీరోయిన్‌కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. లెక్చరర్ పాత్రలో హీరోయిన్ కనిపిస్తారు. ఓ తెలుగమ్మాయి అయితో బాగుంటుందని చిత్రా శుక్లాని తీసుకున్నాం. ఆమె చక్కగా నటించారు.

ఈ కథ కమర్షియల్‌గా దేవ్ గిల్‌కు ఎలా సెట్ అవుతుందో అలా మలిచాను. నేను చేసిన దిక్కులు చూడకు రామయ్య బాగా ఆడింది. జువ్వా అంతగా ఆకట్టుకోలేదు. ఇది

అనుకున్నాను. కానీ దేవ్ గిల్ తనకున్న పరిచయంతో రవి బస్రూర్‌ను తీసుకొచ్చారు. ఆయన ఈ కథ విని, సినిమా చూసి మంచి కమర్షియల్‌గా ఉందని అన్నారు. కానీ టైం కావాలని అన్నారు. ఆయన అద్భుతమైన మ్యూజిక్, ఆర్‌ఆర్ ఇచ్చారు.

ఓ విలన్ హీరోగా మారితే ఎలా ఉంటుంది అనేది కథ. ఇందులో కాస్త మదర్ సెంటిమెంట్ కూడా ఉంటుంది. యాక్షన్ ఎపిసోడ్స్ అద్భుతంగా వచ్చాయి. రియల్ సతీష్‌గారు ఫైట్స్ బాగా కంపోజ్ చేశారు. మంచి అవుట్‌పుట్ ఇచ్చారు.




# ఆమె శోధన ప్రపంచం మెచ్చుకుంది !

**వైద్యం అదో అంతులేని ఆకాశం. అంతే తెలియని సముద్రం. దాన్ని మధించాలి. అతుబట్టని వ్యాధుల గుట్టును తేల్చి.. వాటి పనిబట్టాలి. సమాజానికి ఉపయోగ పడేలా ఏదైనా సాధిం చాలి. అదే ఆ యువ వైద్యురాలి లక్ష్యం ఇప్పటికే పలు పరిశోధనలతో ఆమె తన ప్రతిభను విశ్వవేధి కలపై చాటారు.**

అమెరికలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో ఈ ఏడాది మేలో ఈసిఎస్ సదస్సు జరిగింది. ఎలక్ట్రో కెమికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏటా జరిగే ఈ సమస్సులో ప్రపంచ్వ్యాప్తంగా ఉన్న సైంటి స్టులు తమ పరిశోధన లను సమర్పించారు. కానీ అక్కడో యువ వైద్య రాలు సమర్పించిన పత్రాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి పాఠాల్లో పెరిగే కోట్లకు వాడే కుటుంబం మనుషలపై వాటి దుష్ప్రభాలతో పాటు, గ్రఫీన్‌పై ఆమె చేసిన పరిధోశనను సదస్సులో అభినందించని వారే లేరు. ఇది హైదరాబాద్‌కు చెందిన ఉమాదేవి ఘనత. ఇదొక్కటే కాదు ప్రజలకు ఉపయోగపడే అనేక పరిశోధనలూ చేశారామె. మియాపూర్‌కు చెందిన కోవూరి ఉమాదేవి హైదరాబాద్‌లో పదో తరగతి, గుంటూరులో ఇంటర్ చదివి.. ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు తెచ్చుకున్నారు. ఆ సమయంలో కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది.

దీంతో ఉమాదేవి కరోనా వైరస్‌పై పరిశోధన చేశారు. పిజిలో థీసిస్ కూడా దానిపైనే సమర్పించారు.

తెలంగాణ స్టేట్ చాప్టర్‌లో అవార్డ్ కేటగిరీ సెక్షన్‌లో కొవిడ్‌పై ఆమె ఇచ్చిన పేపర్ ప్రజంటేషన్‌ను నిపుణులందరూ ప్రశంసించారు. సీటీ స్కాన్ చేయకుండా కేవలం రక్త పరీక్షతోశరీరంలో కొవిడ్ స్థాయిని తెలుసుకునే విధానంపై ఉమాదేవి సమర్పించిన ఈ పరిశోధనా పత్రం అగ్రస్థానంలో నిలిచి అవార్డు గెలుచకుండి. ఆ తర్వాత ఆమె వెనుతిరిగి చూడలేదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, టెరాహెడ్స్ ఇమేజింగ్ ఫర్ డిటెక్షన్ ఆఫ్ క్యాన్సర్స్, నానో మెటీరియల్, టెక్నాలజీపై రెండుళ్లుగా పరిశోధనలు చేసునతన్నారు. ఇవి ఫలవంతమైతే ఎలాంటి అయునైజింగ్, రేడియేషన్ ప్రభావం లేకుండానే క్యాన్సర్‌ను, దాని స్థాయిని గుర్తించే రికార్డులు ఆవిష్కతమవుతాయి. నేపథ్యంలోనే ఉమాదేవి యూరోపియన్ కాంగ్రెస్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్ నుంచి ప్రత్యేక ఆహ్వానం అందుకున్నారు. ఈ ఏడాది మార్చి తుర్కియే ఇస్తాంబుల్ జరిగిన సదస్సులో అస్తమా ఉన్న ఆవళ్లు.. లేని వాళ్లపై కరోనా వైరస్ చూపిన ప్రభావంలో తేడాపై ఇచ్చిన ప్రజంటేషన్ ఆమెను మరో మెట్టు ఎక్కించింది. అంతటితో ఆగలేదామె.. యూరోపియన్ అసోసియేషన్ ఆఫ్ క్యాన్సర్ రిసెర్చ్ (ఈఎసిఆర్)లో ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్‌పై పరిశోధన చేస్తున్న వైద్యులు, శాస్త్రవేత్తలు సభ్యులుగా ఉంటారు. ఇందులో దేశం నుంచి కొద్ది మంది వైద్యులు మాత్రమే ఉండగా.. ఉమాదేవి ఎర్లీ కెరీర్ సభ్యురాలిగా ఉన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పిజి పూర్తిచేసి, అక్కడే సీనియర్ రెసిడెంట్‌గా పని చేస్తున్న ఉమాదేవి పరిశోధనలు సాకారమైతే వైద్యరంగంలో మేలిమలుపు ఖాయం.

**ఎన్నో విజయాలు..**

- వివిధ పరిశోధనలకుగాను భారతీ ప్రభుత్వం నుంచి ఆమె పది పేటెంట్ హక్కులు సాధించారు.
- . ఎంబిబిఎస్ చదువుతుండగా అకడమిక్స్‌లో చూపిన ప్రతిభకు సావిత్రిబాయి పూలే అవార్డును అందుకున్నారు.
- ఇజ్రాయెల్ ఇంటర్నేషనల్ టెరాహెడ్స్ ఇమేజింగ్ ఫర్ డిటెక్షన్ ఆఫ్ బ్రెస్ట్ క్యాన్సర్ అనే అంశంపై సదస్సులో పాల్గొన్నారు.

# కేరళ బాధితులను రక్షించేందుకు..



**రావణుడు ఎత్తుకెళ్లిన సీతను రక్షించడానికి రాముడు కట్టిన రామసేతు గురించి వినాశనం..కానీ, ఇప్పుడు సీతే.. ప్రజల్ని కాపాడేందుకు ఉరకలెత్తుతున్న వరద మీద వారధి కట్టింది! అలాగని ఇదేమీ రామాయణ గాథ కాదు.. కేరళ కొండచరియల బాధితులను రక్షించేందుకు భారతసైన్యాధికారిణి మేజర్ సీతా షెల్కే చేసిన కృషి అందుకే, ఆమె పేరు మారుమోగుతోంది.**

ఈ పనిలో కీలకంగా వ్యవహరిస్తోన్న మద్రాస్ ఇంజినీర్ గ్రూప్‌కి నాయకత్వం వహించిన ఏకైక మహిళా అధికారిణిగా జనమంతా ఆమెకు జేజేలు పలుకు తున్నారు. పశ్చిమ కనుమల్లో పుట్టిన ప్రళయానికి కేరళలోని వయనాడ్.. అల్లకల్లోలమైంది. పెద్ద ఎత్తున పేరుకున్నబురద, పొంగిపొర్లుతోన్న వాగులూ, కొట్టుకుపోయిన వంతెనలు..రెస్క్యూ టీమ్‌లు బాధితుల్ని చేరుకునే వీలు లేకుండా చేస్తున్నాయి. అప్పుడే సీతా షెల్కే సివంగిలా దూసుకొచ్చారు. మరో అధికారి అనీశ్‌తో కలిసి పరిస్థితులను అంచనా వేశారు. తాత్కాలిక వంతెనలు (బెయిలీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు.

వీటిని నిర్మించేందుకు సీత ఆధ్వర్యంలో ఆర్మీకి చెందిన మద్రాస్ ఇంజినీరింగ్ గ్రూప్ పనిలో దిగింది. ముందుగా ముండక్కై, చురాల్‌మలను కలిపే ఈ నిర్మాణానికి అవసరమైన విడిభాగాలను హెలీకాప్టర్లూ, ట్రక్కుల్లో వరద ప్రభావిత ప్రాంతానికి తరలించారు అవి అక్కడికి చేరుకునేసరికి సాయంత్రం అయినా, ఆ చిమ్మ చీకటి, జోరువానల మధ్యనే వంతెన నిర్మాణం చేపట్టి నిర్విరామంగా పనిచేశారు. జూలై 31 రాత్రి 9 గంటలకు ప్రారంభించి. మర్నాడు సాయంత్ర 5.30 గంటలకల్లా వంతెన పూర్తి చేసేశారు. 24 టన్నుల సామర్థ్యంతో 190 అడుగుల పొడవైన వంతెనను అంత త్వరగా నిర్మించడం అంత సులువేం కాదు. పైగా ప్రతికూల వాతావరణం. ఈ సమయంలో సీత అసాధారణ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. అందుకే ఆమెను సోషల్‌మీడియా సూపర్ హీరోగా కీర్తిస్తోంది. ఈ బెయిలీ వంతెన నిర్మాణం. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు, శోధనా కార్యకలాపాల్లో కీలకమైన అడుగులు వేయడానికి సాయపడుతుంది.జాడలేని బాధితులను గుర్తించే వీలు కలుగుతుంది. క్లిష్టమైన పరిస్థితుల్లో తనదైన సమయస్ఫూర్తి చూపించిన మేజర్ సీత



మాత్రం.. నన్ను మహిళగా చూడొద్దు. నేనో సైనికురాల్ని. భారతసైన్యం ప్రతినిధిగా నా విధులు నిర్వర్తిస్తున్నా అని చెప్పడం ఆమె నిరాడంబరతకు నిదర్శనం.

**సివిల్స్ సాధించాలనుకుని....** బెంగళూరులోని మద్రాస్ ఇంజినీరింగ్ గ్రూప్ (ఎంఇజి)లో మేజర్ సీతా షెల్కే ఏకైక మహిళాధికారి. ఈ బృందానేన మద్రాస్ సాపర్స్‌గా పిలుస్తారు. ఈ ఇంజినీరింగ్ యూనిట్.. సైన్యంకోసం మార్గాలను క్లియర్ చేయడం, వంతెనలు నిర్మించడం, యుద్ధ సమయంలో ల్యాండ్‌మైన్‌లను గుర్తించడం వంటివి చేస్తుంది. అంతేకాదు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెస్క్యూ ఆపరేషన్లలోనూ భాగమవుతారు. సీతది మహారాష్ట్రలోని గాడిల్‌గావ్. తండ్రి అశోక్ బిఖాజీ షెల్కే న్యాయవాది. మెకానికల్ ఇంజినీరింగ్ చేసిన సీత ఐపిఎస్ కావాలనుకున్నారు. సరైన మార్గదర్శకత్వం లేక ఆ లక్ష్యం చేరలేకపోయారు. దాంతో భారత సైన్యంలో చేరడంపై దృష్టి సారించారు. రెండుసార్లు సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బి) పరీక్షలో విఫలమయ్యారు. అయినా, నిరుత్సాహపడకుండా పట్టుదలతో మూడో ప్రయత్నంలో ఉత్తీర్ణత సాధించారు. ఆపై చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకుని 2012లో సైన్యంలో చేరారు. శారీరక బలహీనతలు, మానసిక ఉద్వేగాలు, ప్రతికూల పరిస్థితులను తట్టుకుని మగవారికి దీటుగా మహిళలూ రాణించగలరనడానికి మేజర్ సీతా షెల్కే సరైన ఉదాహరణ కదూ.

# ఆకర్షణీయమైన మ్యాచింగ్ పోట్లీ











ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదు.. వాటికి నప్పే యాక్సెసరీలు కూడా! వాటిల్లో బ్యాగులది ప్రత్యేక స్థానం. ఆఫీసుకో, కాలేజీకో వెళ్లేందుకు సౌకర్యాన్ని బట్టి ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. కానీ, పెళ్లిళ్లు, వేడుకలు.. వంటివాటికి హాజరయ్యేటప్పుడు మాత్రం అవి మన స్టైల్‌స్టేట్‌మెంట్‌నీ ప్రతిబింబించాలి. అంటే మెడలో మెరిసే నెక్లస్, ధగధగలాడిపోయే డ్రెస్సుకి తగ్గట్టే బ్యాగూ ఆడంబరంగా మెరిసిపోవాలి. అప్పుడే అందరి చూపూ మన మీద నుంచి మరలిపోదు. మీ అవసరం గుర్తించే తయారీదారులు. ఎంబ్లిష్డ్ పోట్లీ బ్యాగులను తెచ్చేశారు. ఇవి మీ దుస్తులు, నగల ఎంపికతో కలగలిసిపోయి కొత్తందాన్ని తెచ్చిపెడతాయి. ముఖ్యంగా మీ డ్రెస్‌కి మ్యాచ్ అయ్యే రంగూ, డిజైన్, ఫ్యాబ్రిక్..వంటివాటితో చేసిన జర్దోసీ ఎంబ్రాయిడరీ అదిరిపోతుంది. అయితే, ఇలా ఈ పోట్లీ, బ్యాగునే కాదు. వెడల్పుగా, విభిన్న ఆకృతుల్లో ఉండేలా దాని హ్యాండిల్స్‌ని తీర్చిదిద్దుతున్నారు. దీంతో వీటిని చేతులకు వేలాడదీసినా, పట్టుకున్నా కూడా.. మీ అలంకరణలో ఇమిడిపోతుంది. మంచి లుక్‌నీ తెచ్చిపెడుతుంది.















# రుచికరమైన బర్ఫీ



కావలసినవి : వేపుడు సెనగలు-రెండు కప్పులు, పంచదార కప్పు, బాదం, జీడిపప్పు, పిస్తా పలుకులు-పది చొప్పున, యాలకుల పొడి-చిటికెడు, నెయ్యి-నాలుగు టేబుల్‌స్పూన్లు, మీగడ-పావుకప్పు, చిక్కటిపాలు - అరకప్పు, ఆరెంజ్‌ఫుడ్ కలర్, న రగీన్‌ఫుడ్ కలర్-టీస్పూన్ చొప్పున.

**తయారీ :** వేపుడు సెనగలను పొట్టు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. పంచదార, బాదం, జీడిపప్పు పలుకులను మిక్సీ జార్‌లో వేసి పొడి చేసుకోవాలి. తర్వాత సెనగలు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ రెండిటిని వెడల్పాటి గిన్నెలో వేసి, నెయ్యి, మీగడ జతచేసి బాగా కలపాలి. మీగడ బదులు మిల్క్‌పౌడర్ కూడా వేసుకోవచ్చు. కొంచెం కొంచెంగా పాలు పోస్తూ పిండిని ముద్దలా చేయాలి. దీన్ని మూడు భాగాలు చేసుకోవలి. ఒకదాంట్లో ఆరెంజ్‌ఫుడ్ కలర్, మరోదాంట్లో గ్రీన్‌ఫుడ్‌కలర్ వేసిబాగా కలపాలి. ప్లేటుకు నెయ్యిరాసి జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులు వేసుకోవాలి. ముందుగా ఆరెంజ్ రంగులో ఉన్న ముందు వేసి ప్లేటునిండా పరచాలి. తరావ్త తెల్లని ముద్దను, చివరగా పచ్చ రంగు ఉన్న ముద్దను వేసి సమానంగా పరచాలి. గంటపాటు కదపకుండా పక్కనపెట్టేయాలి. తర్వాత చాకుతో చదరంగా ముక్కలు చేసుకోవాలి. అంతే మూడు రుచికరమైన బర్ఫీ రెడీ.

**చెలి చిట్కా**

చలి గాలికి పగిలిన పెదాలకు గులాబీపువ్వురేకలను మెత్తగా గుజ్జుచేసి మిల్క్‌క్రీమ్‌తో కలిపి ఆ మిశ్రమాన్ని రాత్రి పడుకునేముందు పెదాలకు రాయాలి.

# కౌన్సెలింగ్ చేయించండి..

**వ్యథ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** మా అమ్మాయి రాను రాను అబ్బాయిలతో పోటీ పడుతున్నది. బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ఆమె ప్రవర్తనలో విపరీత ధోరణి కనిపిస్తున్నది. మా అబ్బాయి బి.టెక్ పూర్తిచేసి ఎంబిఎ చదువుతున్నాడు. ఇటీవల స్పోర్ట్స్ బైక్ కొన్నాడు. మా అమ్మాయి కూడా పట్టుబట్టి ఏడ్చి తన కోసం ఒక స్పోర్ట్ బైక్ కొనిపించింది. స్నేహితుల సహాయంతో డ్రైవింగ్ నేర్చుకున్నది. బండి కొన్న తరువాత జీన్స్ ఫ్యాంట్, టీషర్ట్స్ వేస్తున్నాది. ఇటీవల అబ్బాయితో పందెం వేసి అతివేగంగా బండినడిపి రోడ్డుపై పోతున్న గేదెను గుద్ది ప్రమాదానికి గురైంది. అదృష్టవశాత్తూ బండి రోడ్డు పక్కన వున్న వంకలోకి వెళ్ళి పడటం వల్ల చిన్న చిన్న గాయాలతో బయటపడింది. బండి ముందు బాగం కొంత దెబ్బతిన్నది. వారం తరువాత మళ్లీ అబ్బాయి లతో పోటీకి సిద్ధం అయ్యింది. ఎంత వారించినా వినడం లేదు. చిన్న చిన్న ప్రమాదాలకే భయపడితే విజయం సాధించలేమంటోంది. ఓటమిని గెలుపుకు పునాదిగా మార్చుకోవాలని వాదిస్తోంది. హైదరాబాదులో పలువురు అబ్బాయిలు మితిమిరిన వేగంతో ద్విచక్రవాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకున్న విషయాలు చెపితే కొట్టిపడేస్తున్నది. ఎవరో ఏదో అయ్యారని చేతులు ముడుచుకుని కూర్చోవడం పిరికివారి లక్షణం అంటోంది. బస్సులు, రైళ్ళు, విమానాలు ఎక్కడో ఒక చోట ప్రమాదానికి గురయ్యాయని అందరూ ప్రయాణాలు మానేశారా అంటూ ఎదురు ప్రశ్నిస్తోంది. చెప్పిన మాట వినడం లేదు. అంత బాగా లేని మన రోడ్లపైన అతివేగం మంచిది కాదన్నా పట్టించుకోవడం లేదు. హితవు చెప్పే ప్రయత్నం చేస్తే వితండ వాదం చేస్తోంది. అబ్బాయిలకు అమ్మాయిలు ఎందులోను తీసిపోరని నిరూపిస్తానని వాదిస్తోంది. ఆమె ప్రవర్తనలో మార్పు తీసుకుని రావడానికి తగిన సలహాలు చెప్పండి.

- ఒక సోదరి, హైదరాబాద్.

**జవాబు :** అమ్మా మీ అమ్మాయిలో స్వీయగౌరవం, ఆత్మవిశ్వాసం ఉందని చెప్పక తప్పదు. అయితే అవగాహన లేని ఆత్మ విశ్వాసం వల్ల అనర్థం జరిగే అవకాశం ఉంది. ఎంత చాకచక్య, నైపుణ్యం ఉన్నప్పటికి అతి వేగం ప్రమాదకరం. స్పోర్ట్స్ బైక్‌కొని పోటీలకు సిద్ధం అవడం వేరు. శిక్షణ తీసుకోకుండా సాధారణ రోడ్లపై నడిపి ప్రమాదాల కుగురి కావడం వేరు. మీ అమ్మాయికి ఆసక్తిఉంటే మంచిశిక్షకుని పర్య వేక్షణలో నేర్చుకోవడం మంచిది. అబ్బాయిలతో పోటీపడి ఎదగాలనుకోవడం హర్షించవలసిన విషయమే అయితే. తెలిసీతెలియకుండా పోటీపడటం మంచిదికాదు. మీ అమ్మాయిలో ఉద్వేగ లోపాలు ఉన్నట్టు కనిపిస్తోంది. అతి వేగం ఉద్వేగ లోపాలు ఉన్నట్టు కనిపిస్తోంది. అతివేగం ఉద్వేగ లోపంగానే పరిగణించాలి. కొద్ది మంది



యువకులురద్దీగా ఉన్న ప్రాంతాలలో అతివేగంగా బండ్లు నడుపుతున్నారు. కొందరు సైలెన్సర్లు తీసేసి శబ్దం చేసుకుంటూ వంపులు తిరుగుతూ వెళుతుంటారు. ఇలాంటి వారిలో ఉద్వేగ, ప్రవర్తనా లోపాలు ఉన్నట్టు భావించాలి. ఇటీవల హైదరాబాద్‌లో ఒక యువకుడు కారుతో మరొక కారులో ఉన్న వారికి డీకొట్టి గాయపరచిన సంఘటన వార్తల్లో చూశాము. హైదరాబాదు రింగ్ రోడ్లపై ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన వారి గూర్చి చదివాము. ఇందులో పేరున్న వారి పిల్లలు ఉన్నారు. ఇలాంటి వారికి తగిన కౌన్సెలింగ్ చేయించవలసిన అవసరం ఉంది. ఒక వేళ తీవ్రమై రుగ్మతలు ఉంటే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అహంకారాన్ని ఆత్మవిశ్వాసం అనుకోవడం, విపరీత ధోరణిని స్వీయ గౌరవంగా భావించడం తగదు ఏది ఏమైనా అతివేగం ఉద్వేగలోపంగా గుర్తించి సరిదిద్దాలి. మీ అమ్మాయికి కౌన్సెలింగ్ చేయించడం మంచిది.

# ఆనందంగా తినేయండి !


ఎవరైనా కోప్పడినా, అసంతృప్తి ఎదురైనా. అంతెందుకు హారోమ్మనులు పెట్టే చికాకు.. ఇలా మన మూడ్ ఆఫ్ చేయడానికి ఎన్నెన్ని కారణాలో! అవన్నీ పక్కకు పోయి మనసు ఆనందంతో నిండి పోవాలా? ఇంట్లో దొరికే వీటికి ఆ శక్తి ఉందట.. ప్రయత్నించండి.



- వేయించినవైనా, ఉడకబెట్టినవైనా కాలక్షేపానికి శనగలకు మించినవి ఏముంటాయి చెప్పండి? ఈసారి మనసు బాలేనప్పుడూ తినండి. వీటిల్లోని సెలెనియం, జింక్, మెగ్నీషియం ఒత్తిడి, ఆందోళనకు చెక్ పెట్టడమే కాదు, మెదడులోని నరాలపై సానుకూల ప్రభావం చూపి మనసును ప్రశాంతంగా మారుస్తాయట.
- బాదం, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు ట్రిప్టోఫాన్, ఆరోగ్యకరమైన కొవ్వులుంటాయి. ఇవీ మనసును శాంతపరిచేవే. అన్నీ కలిపి గుప్పెడు తినేస్తే సరి. ఓట్స్ కూడా ఈ మాయ చేయగలవు.
- . వేడి పాలు, ఒగ్లాసు మజ్జిగ, పోని కప్పు పెరుగు.. ఏది అందుబాటులో ఉన్నా లాగించేయండి. డెయిరీ ఉత్పత్తుల్లో ఉండే బీటా కాస్మోమార్ఫిన్లు సైరటోనిక్ అదేనండీ అందాన్నిచ్చే హార్మోను విడుదలకు సాయపడతాయట.

# హెచ్చరిక

**ఒకసారి సాయిబాబా సామంత్‌కు** ఈ ఐదు రూపాయలు తిరిగి తీసుకో, జాగ్రత్త, పోతుంది అది అని హెచ్చరించారు. సామంత్ సాయి హెచ్చరికను గుర్తించాడు. ఒకసారి అతను కోటు తొడుక్కుని భోజనశాలకు వెళ్ళాడు. కోటును విడిచి భోజనం చేయవలసి వచ్చింది. ఆ కోటు జేబులో ఐదు రూపాయలున్నాయన్న విషయాన్ని మరచిపోయాడు సామంత్. భోజనం చేసిన తరువత కోటు తొడుక్కుని వెళ్ళిపోయాడు. తీరా కోటు జేబులో చేయిపెట్టి చూస్తే, ఐదు రూపాయలు తగలలేదు. అంటే ఎవరో దొంగిలించారని ఆయన గ్రహించాడు. సాయిబాబా అలా హెచ్చరించినా ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవటం ఎంత దురదృష్టమో కదా! సాయిబాబా మహా సమాధి చెందారు. శ్రీమతి సరోజని దేవరాజులు కలకత్తాలో నివసిస్తున్న సాయి భక్తురాలు, ఒకసారి ఆమెకు మే నెలలో (1986) కల వచ్చింది. ఆమె పూజించు సాయి విగ్రహము నుండి ఒక వృద్ధుడు వచ్చి ఆమె ప్రక్కన కూర్చొని 'జూన్ 5వ తేది, జూన్ 5వ తేది' అని రెండుసార్లు అన్నాడు. స్వప్నం అంతరించింది. మొదట ఆమె అది సాయినాథుని హెచ్చరికగా గుర్తించింది. ప్రత్యేకముగా ఆ తేదీని ఆమె గుర్తించి,





**ఆధ్యాత్మికం**

తగు జాగ్రత్తలు తీసుకొనుట మరచినది. గురువారం నాడు ఆమె సాయి మందిరమునకు వెళ్లింది. ఉదయం నుండి ఏమి తినలేదు. ఆరతి పూర్తయ్యేసరికి పదిన్నర అయింది. ఆమె ఇక ఇంటికి పోయి కాళీమాత పూజను చేయవలెనుని తొందరపడి, తన కారు డ్రైవరును పిలచినది. అతడు 11 గంటలకు వచ్చినాడు. త్రాగి యున్నాడు. కారును మెల్లగా తోలమని చెప్పినను వినిపించుకొనక, వేగముగా రోడ్డు మధ్యకు తీసుకుని వచ్చినాడు. ఎదురుగా వచ్చు బస్సు ఢీ కొని, కారు ముందు భాగము పూర్తిగా పాడైనది. డ్రైవరు, సరోజని బ్రతికి బయటపడినారు. ప్రాణాపాయము తప్పినది ఆమె ఆలోచించి చూడగా ఆ రోజు జూన్ 5వ తారీఖు. సాయి మరీ, మరీ హెచ్చరించిన రోజు. ఆమె సాయినాథుని హెచ్చరికను గుర్తించిన ఆ ప్రమాదము కూడా తప్పి యుండెడిదని అనుకొనినది. సాయి హెచ్చరిస్తుంటాడు. మనసు ఆ హెచ్చరికను గమనింపనీయదు.

- యం.పి.సాయినాథ్

ఆట

# ఆటగాళ్లపై కనక వర్షం

## భారీ కొనుగోళ్లకు ఫ్రాంచైజీలు రెడీ

## ఐపిఎల్-2025 మెగా వేలానికి కసరత్తు

### అత్యంత ఖరీదైన ఆటగాడిగా మిచెల్ స్టార్క్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజనుకు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఇక ఆటగాళ్ల రిటైన్, కొనుగోళ్ల వంటి అంశాలపై ఫ్రాంచైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఈ కారణంగా ఆటగాళ్లకు భారీ వేలం జరగబోతోంది. కొంత మంది పేరెన్నికగన్న ఆటగాళ్లపై పెద్ద ఎత్తున డబ్బుల వర్షం కురిసే ఛాన్స్ ఉంది. గతంలో కంటే ఈ మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలు కోసం ఈ సారి గట్టి పోటీ నెలకొని ఎక్కువ బిడ్లు వచ్చే అవకాశం ఉందని అంచనా. దీంతో ఆటగాళ్లకు గతంలో కంటే భారీ స్థాయిలో కొనుగోళ్లు జరగనున్నాయనే ఉద్దేశ్యంతో అందుకు అనుగుణంగా ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకూ అత్యధిక ధరలకు అమ్ముడైన ఆటగాళ్లను చూస్తే ఐపీఎల్ రికార్డులోనే అత్యంత ఖరీదైనదిగా 2024 ఐపీఎల్ సీజను నమోదైంది. ఈ అత్యంత ఖరీదైన వేలంతో గత రికార్డులు అన్నీ బద్దలయ్యాయి. ఆస్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా రికార్డుల కెక్కాడు. ఆ వేలంలో 24.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసి స్టార్క్‌ను కోల్‌కత్తా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ తమ జట్టులో చేర్చుకుంది. ఇక ఇదే సీజనులో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్‌పై సైతం డబ్బుల వర్షం కురిసింది ఈ ఆటగాడిని కొనుగోలు చేసేందుకు పలు ఫ్రాంచైజీలు పోటీ పడ్డాయి. కానీ చివర్లో సన్ రైజర్స్ హైదరాబాద్ 20.5 కోట్ల రూపాయలు పెట్టి పాట్ కమిన్స్‌ను వేలంలో కొనుగోలు చేసింది. గత ఐపీఎల్ సీజన్‌లో కమిన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అలాగే ఐపీఎల్-2023 సీజనుకు సంబంధించి జరిగిన వేలంలో కూడా భారీగా ఆటగాళ్ల కొనుగోలు జరిగింది. ఆ ఏడాది



అత్యంత ఖరీదైన వేలం ఇంగ్లండ్ జట్టు స్టార్ ఆల్ రౌండర్ సామ్ కుర్రాన్‌పై జరిగింది. ఈ ఆల్ రౌండర్‌ను పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ 18.5 కోట్ల రూపాయలకు పాడుకుని తమ జట్టులోకి తీసుకుంది. ఐపీఎల్-2024లో దావన్ గాయపడిన తర్వాత, సామ్ కుర్రాన్ పంజాబ్ కింగ్స్‌కు కెప్టెగా కూడా కనిపించాడు. ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ ఐపీఎల్-2023 ఒసం రెండవ అత్యంత ఖరీదైన బిడ్‌ను కలిగి ఉన్నాడు అతడిని 17.5 కోట్ల రూపాయలకు కామెరాన్‌ను ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో గ్రీన్ కోసం ప్రత్యేకంగా ఏమీ లేదు. ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తన జట్టులోకి కామెరాన్‌ను చేర్చుకుంది. ఐపీఎల్-2024లో గ్రీన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కోసం ఆడాడు. కాగా 2023 సంవత్సరంలో ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్‌పై చాలా ఖరీదైన బిడ్ జరిగింది. చెన్నై సూపర్ కింగ్స్ 2023 ఐపీఎల్ మెగా వేలంలో బెన్ స్టోక్స్‌ను 16.25 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అయితే స్టోక్స్ గాయం కారణంగా ఐపీఎల్-2024లో ఆడలేకపోయాడు. ఈ సారి చెన్నై సూపర్ కింగ్స్ అతడిని విడుదల చేసే అవకాశం ఉంది.



## ఫస్ట్ రౌండ్‌లోనే నిష్క్రమించిన సుమిత్

**ఢిల్లీ:** యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ నంబర్ వన్ సుమిత్ నాల్ పురుషుల సింగిల్స్‌లో తొలి రౌండ్‌ను దాట లేకోయాడు. ప్రపంచ 40వ ర్యాంకర్ నెదర్లాండ్స్‌కు చెందిన టాలన్ గ్రీక్‌స్పూర్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 73 ర్యాంకర్ సుమిత్ 1-6, 3-6, 6-7 (6/8)తో ఓడిపోయాడు.

2 గంటల 20 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ రెండు ఏఎస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. తన సర్వీస్‌ను ఆరుసార్లు కోల్పోయిన సుమిత్ ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశాడు.

తొలి రౌండ్‌లో ఓడిన సుమిత్‌కు 1,00,000 డాలర్లు (భారత్ కరెన్సీలో 83.90 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. యూఎస్ ఓపెన్‌లో ఆడటం ద్వారా సుమిత్ తన కెరీర్‌లో ఒకే ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో పాల్గొన్నట్లయింది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌లో ఓడిపోయిన సుమిత్ ఫ్రెంచ్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు.

# టి 20 సిరీస్ విజేత విండీస్



**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ విజేతగా వెస్టిండీస్ నిలిచింది. దక్షిణాఫ్రికాను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. నామమాత్రపు మూడో టీ20లో వెస్టిండీస్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదుకావడంతో మ్యాచ్‌ను అక్కడితో నిలిపివేశారు. అనంతరం వర్షం తగ్గుముఖం పట్టాక డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన విండీస్ లక్ష్యాన్ని 13 ఓవర్లలో 116 పరుగులుగా నిర్ధారించారు. దీంతో 116 పరుగుల లక్ష్యాన్ని విండీస్ కేవలం 9.2 ఓవర్లలో 2 వికెట్లను మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా రికెట్లన్ 27 పరుగులు, మార్క్రమ్ 20పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 40 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. దీంతో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో రొమారియో షెపర్డ్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, 2 వికెట్లు తీసి రాణించాడు. అకీల్ హోసేన్, మాథ్యూ ఫోర్డ్ తలో వికెట్ పడగొట్టారు. ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో రీజా హెండ్రిక్స్ దుబారాగా బంతులు వృదా చేశాడు. హెండ్రిక్స్ 20 బంతులు ఎదుర్కొని కేవలం 9 పరుగులు మాత్రమే చేశాడు. ఆఖర్లో స్టబ్స్ వేగంగా పరుగులు చేడంతో దక్షిణాఫ్రికా 100 పరుగుల మార్కును దాటగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ తన కోటా రెండు ఓవర్లలో ఓ మెయిడిన్ వేశాడు. కాగా 109 పరుగుల ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ నికోలస్ పూరన్ 13 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అలాగే షాయ్ హోప్ 24 బంతుల్లో 42 పరుగులు, ఒక ఫోరు, 4సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగిపోయాడు. మరోబ్యాటర్ షిమ్రోన్ హైట్‌మైర్ 17 బంతుల్లో 31 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో విండీస్ సునాయాసంగా విజయతీరాలకు చేరింది.



## అంతర్జాతీయ చెస్ టోర్నమెంటు: భారత్ ఖాతలో ఏడో డ్రా

**ఢిల్లీ:** సింక్ ఫీల్డ్ కప్ అంతర్జాతీయ క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో ఏడో డ్రా నమోదైంది. సెయింట్ లూయిస్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్లు దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద వరుసగా ఏడో డ్రా నమోదు చేశారు. టాప్ సీడ్, నప్రపంచ మూడో ర్యాంకర్, అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాతో జరిగిన గేమ్‌ను గుకేశ్ 60 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. అలాగే రష్యాకు చెందిన ఇయాన్ నిపోమ్‌నిషితో జరిగిన మరో గేమ్‌ను ప్రజ్ఞానంద 19 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్ల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు జరుగుతున్న ఈ టోర్నీలో ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా ఫిరూజా ఐదు పాయింట్లతో ఒంటరిగా అగ్రస్థానంలో ఉన్నాడు. నాలుగు పాయింట్లతో కరువానా రెండో స్థానంలో నిలిచాడు.

ఇక 3.5 పాయింట్లతో గుకేశ్, ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి లాచెర్, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్, అమెరికాకు చెందిన వెస్లీ సో, ప్రజ్ఞానంద మూడో స్థానంలో ఉన్నారు.

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీకై భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత పురుషుల హాకీ జట్టు ఇప్పుడు మరో టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. సెప్టెంబరు 8వ తేదీ నుండి 17వ తేఈ వరకూ చైనాలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ హాకీ జట్టును ఖరారు చేస్తు భారత్ హాకీ సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ టోర్నమెంట్ కోసం బుధవారం 18 మంది సభ్యులతో భారత్ జట్టును ప్రకటించింది. ఈ టీమ్‌లో పలువురు యువ, కొత్త ఆటగాళ్లకు అవకాశం కల్పించగా, కీలక ప్లేయర్లు అయిన మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ, హార్దిక్ సింగ్‌కు విశ్రాంతినిచ్చారు.

పారిస్ ఒలింపిక్స్‌లో స్టార్ గోల్ కీపర్ గా వ్యవహరించిన శ్రేజేశ్ ఆటకు వీడ్కోలు పలకడంతో క్రిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరాను గోల్ కీపర్లుగా తీసుకున్నారు. మొత్తం మీద పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన వారిలో 10 మందిని ఆసియా టోర్నీకి ఎంపిక చేశారు. భారత్‌లో క్రిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరా (గోల్ కీపర్స్), జర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రతీ సింగ్ (కెప్టెన్), జుగ్‌రాజ్ సింగ్, సంజయ్, సుమిత్ (డిఫెండర్స్) రాజ్ కుమార్ పాల్, నీలకంఠ శర్మ, వివేక్ సాగ్ ప్రసాద్ (వైస్ కెప్టెన్). మహ్మద్ రహీల్ మౌసీన్ (మిడ్ ఫీల్డర్స్), అభిషేక్, సుఖ్‌జిత్ సింగ్, అరైజీత్ సింగ్ హుందాల్, ఉత్తమ్ సింగ్, గురోజత్ సింగ్ (ఫార్వర్డ్స్) ఉన్నారు. కాగా ఆతిధ్య చైనాతో పాటు, భారత్, పాకిస్థాన్, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్ ఈ టోర్నీలో పోటీ పడనున్నాయి. సెప్టెంబరు 8వ తేదీన భారత్ తన తొలి మ్యాచ్‌లో చైనాతో తలపడనుంది.

## లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా జహీర్ ఖాన్



**ఢిల్లీ:** భారత్ మాజీ ఫాస్ట్ బౌలర్ జహీర్ ఖాన్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి (ఐపీఎల్) అడుగు పెట్టాడు. అతడిని మెంటార్‌గా లక్నోసూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ నియమించుకుంది. ఈ మేరకు లక్నో సూపర్ జెయింట్స్ బుధవారం అధికారికంగా వెల్లడించింది. 2025 ఐపీఎల్ సీజన్ నుండి జహీర్ ఖాన్ ఈకొత్త బాధ్యతలు స్వీకరించనున్నాడు ఎంతో అనుభవం ఉన్న జహీర్ రాక జట్టులో కొత్త ఉత్సాహానికి ఇస్తుందని ఆ ఫ్రాంచైజీ ధీమా వ్యక్తం చేస్తోంది. భారత్ క్రికెట్‌లో అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా పేరు సంపాదించిన జహీర్‌కు ఐపీఎల్‌లో ఆడిన అనుభవం ఉంది. ముంబాయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజెర్స్ బెంగుళూరు, ఢిల్లీ డేర్ డేవిల్స్ తరపున ఆడాడే. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టిన ట్రాక్ రికార్డు ఉంది. 2017లో అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి వైదొలగిన జహీర్ ఖాన్ 2018 నుండి 2022 వరకూ ముంబాయి ఇండియన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశాడు.

# పదోరోజూ స్వల్పలాభాలతోనే సరి!




## సెన్సెక్స్, నిఫ్టీలకు పరిమిత లాభాలే..

**ముంబయి,ఆగస్టు 28:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్పలాభాలతో ముగిసాయి. నిఫ్టీ 25,050 స్థాయివద్దట్రేడింగ్‌నిలిపివేసింది. ఐటి ఫార్మా రంగ షేర్లు ముందుకు వెళితే మీడియా, పిఎస్‌యుబ్యాంక్, ఎఫ్‌ఎంసిజి స్టాక్స్ క్షీణించాయి. ముగింపు డేటా ప్రకారం చూస్తే ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్73.80 పాయింట్లు పెరిగి 81,785.56వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 34.60 పాయింట్లుపెరిగి 25,052.35 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. నిఫ్టీ ఆల్‌టైమ్ గరిష్టానికి ఇంట్రాడే ట్రేడింగ్‌లో నమోదయింది. 25,129.60 పాయింట్లకు చేరింది. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.04 శాతం,స్మాల్‌క్యాప్‌సూచీ 0.12శాతం పెరిగాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌సూచీలు ఆల్‌టైమ్ గరిష్టం నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఇక ట్రేడింగ్‌పరంగా బిఎస్‌ఇలో 1825 కంపెనీలషేర్లు పెరిగాయి. 2138 షేర్ల క్షీణిస్తే 93 షేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. కొత్త లిస్టింగ్‌లపరంగాచూసేనత ఓరియంట్ టెక్నాలజీస్ 304.45వద్ద ముగిసింది. ఇక ఐపిఒలపరంగా ఇకోస్ ఇండియా సంస్థకు రెట్టింపు బిడ్లు దాఖలయ్యాయి. 1,26 లక్షలకుగాను 2,94,04,716 బిడ్లు దాఖలయ్యాయి. ప్రీమియర్ ఎనర్జీస్‌కు కూడా 4,46,40,825 షేర్లకుగాను 29,589,22,662 బిడ్లు వచ్చాయి. బిడ్లు ఆశాజనకంగా దాఖలు కావడంతోకంపెనీకి భవిష్యత్తు ఉందని ట్రేడర్ల అంచనా. ఇక నిఫ్టీలో ఐటి సూచీ 1.64శాతం, ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ 6.51శాతం, ఎల్‌అండ్ టి టెక్నాజీ 3.45ఇప్రో 3.32 కాఫర్జ్ 2.73, ఎంఫసిస్ 1.92,ఇన్ఫోసిస్ 1.91శాతం, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 1.65శాతం, హెచ్‌సిఎల్ టెక్ 0.37శాతం, టిసిఎస్ 0.09శాతం, టెక్‌మహీంద్రలు 0.08శాతంపెరిగాయి. గ్లోబల్ మార్కెట్లపరంగాచూస్తేయూరోపియన్ మార్కెట్లు ఆశాజనకంగా పరుగులుతీసాయి. ఆసియా మార్కెట్లలో మాత్రం మిశ్రమ ఫలితాలే కనిపించాయి. ఆస్ట్రేలియా వినియోగరంగ ధరలసూచీ 3.5శాతంపెరిగింది. ఇక వాల్‌స్ట్రీట్ మేజర్ సూచీలు సరికొత్త గరిష్టాలను నమోదుచేసాయి.నాస్‌డాక్ కాంపోజిట్ సూచీ కొంతమేర తగ్గింది. ఎన్‌విడియాస్ లాభాలప్రకటనతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అంతేకాకుండా ఫెడ్ రిజర్వు తక్కువ వడ్డీరేట్లుప్రకటిస్తుందన్న అంచనాలున్నాయి. టెక్నాలజీ స్టాక్స్‌నుంచి ఆర్థికంగా ప్రభావితంచేసే రంగాలవైపు ఇన్వెస్టర్లు చూపు మళ్లించారు. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 0.02శాతం, ఎస్‌అండ్‌పి 500 సూచీ 0.16శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 0.17శాతంచొప్పున పెరిగాయి.

## 190 బిలియన్ డాలర్లకు భారత్ ఫిన్‌టెక్స్ రాబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** భారత్‌లోని ఫిన్‌టెక్ కంపెనీల రాబడులు 2030 నాటికి 190 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని, మొత్తంగా అన్ని బ్యాంకింగ్ లావాదేవీల రాబడులు 20శాతం వరకూ పెరుగుతాయని అంచనాలున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్‌గ్రూప్ నిర్వహించిన అధ్యయన నివేదికలో ప్రపంచ వ్యాప్తంగా కూడా భారత్ మూడో ర్యాంకులో నిలిచింది. ఫిన్‌టెక్స్, ఫిన్‌టెక్ యూనికార్న్ కంపెనీలపరంగా కూడా భారత్ వృద్ధిలో ఉంది. భారతీయ ఫిన్‌టెక్ కంపెనీలు 50శాతం రాబడుల్లో వృద్ధిరేటుతో ఉన్నాయని తెలిపింది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా 1.0 ఆధార్,యుపిఐ వంటివి ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్‌కు భారత్‌లో నాందిపలికాయి. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే గ్లోబల్ ఫిన్‌టెక్ రంగం 1.5 లక్షలకోట్లకు రానున్న ఐదేళ్లలో నమోదుచేస్తుందని ఆసియా పసిఫిక్, ఉత్తర అమెరికా ప్రాంతాల్లో మంచి వృద్ధితో ఉంటాయని తేలింది. మూడురెట్లు రాబడులు పెంచుకోగలవని కూడా బోస్టన్‌గ్రూప్ అంచనావేసింది. ఇపుడు భారత ఫిన్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయంగా విస్తరించే లక్ష్యంతో ఉన్నట్లు బోస్టన్‌గ్రూప్ చెపుతోంది. 25శాతం భారత్ ఫిన్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్లనుంచి తమ రాబడుల్లో 25శాతం ఆర్జిస్తున్నాయి.

## పసిడి మార్కెట్‌కు అజ ఏకాదశి డిమాండ్

### పదిగ్రాముల బంగారం 73,250

### కిలో వెండి రూ.85,000

**బెంగళూరు, ఆగస్టు 28:** పసిడిధరలు ఈ నెలలోనే అత్యంత గరిష్టస్థాయిని నమోదు చేసాయి. 22కేరట్లు, 24 క్యారెట్లు, 18 క్యారెట్ల బంగారం ధరలు అజ ఏకాదశి సందర్భంగా గణనీయంగాపెరిగాయి. 24 క్యారెట్ల బంగారం బెంగళూరులో 100 గ్రాములకు 2200 పెరిగి 7,32,500గా చేరింది. పదిగ్రాములకు 220 పెరిగింది. ఎనిమిది గ్రాములకు 176 పెరిగి 58,600వద్ద ముగిసింది. ఒక గ్రాముపరిగణనలోనికి తీసుకుంటే ఏకంగా 22 రూపాయలు పెరిగింది. ఇక 22 కేరట్ల బంగారం వందగ్రాములకు 2100 పెరిగి 6,71,500గా నిలిచింది. పదిగ్రాములు 210 పెరిగి 67,150వద్ద ముగిసింది. ఎనిమిది గ్రాములకు 168 రూపాయలు పెరిగి 53,720గా నడిచింది. ఇపుడు ఒకగ్రాము బంగారం 21 రూపాయలుపెరిగి 6715గా నడిచిందని బులియన్‌ట్రేడర్లు చెపుతున్నారు. 18 క్యారెట్ల బంగారంపరిదిలో వందగ్రాములకు 1700 పెరిగి 5.49,400గా ఉంది. పదిగ్రాములు 170 రూపాయలుపెరిగి 54,940 కాగా ఎనిమిది గ్రాములు 136 పెరిగి 43,952గా ఉంది. ఒకగ్రాము బంగారం అయితే 17 రూపాయలుపెరిగి 5494గా నడిచింది. అలాగే కిలోకు వెయ్యిరూపాయలుపెరిగి 85 వేలుగా నమోదయింది. అజ ఏకాదశి సందర్భంగానే ఈ కొనుగోళ్లకు డిమాండ్ ఏర్పడింది.






## అపోలో మైక్రో షేర్లు 1.86% జూమ్

**ముంబయి, ఆగస్టు 28:** ఏరోస్పేస్ డిఫెన్స్ రంగంలో కొనసాగుతున్న స్మాల్‌క్యాప్ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ షేర్లు 1.86రెట్లుపెరిగాయి. ఒక్కో షేరు 106.90 రూపాయలుచొప్పున ట్రేడ్ అయింది. కంపెనీకి భారత్ డైనమిక్స్‌నుంచి కొత్త ఆర్డరు లభించడమే ఇందుక ఉకారణం. ఆర్డర్ విలువ 10.90కోట్లుగా ఉంది. అపోలో మైక్రోసిస్టమ్స్ షేర్లు గతనెలలో 11.60శాతం క్షీణించాయి. గడచిన రెండేళ్లలో కూడా 661శాతం లాభాల్లోనే ముగిసాయి. కంపెనీ మార్కెట్ విలువలు 3276.37 కోట్లుగా ఉంది. డిఆర్‌డిఒ సౌజన్యంతో కొత్త టెక్నాలజీని వృద్ధిచేసామని,ఇందుకోసం బిడిఎల్‌నుంచే కొత్త ఆర్డరు వచ్చిందని కంపెనీ స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదికిచ్చింది. ఇప్పటివరకూ తేలికపాటి టార్పెడోలకోసం కొత్త టెక్నాలజీని భారత్ డైనమిక్స్ సాయంతో అమలుచేసినట్లు తెలిపింది. 1985లో స్థాపించిన కంపెనీ డిజైన్ అభివృద్ధి, అసెంబ్లింగ్ రంగాల్లో మంచి అనుభవాన్ని సాధించింది. కస్టమ్స్ బిల్ట్ ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రో మెకానికల్ సొల్యూషన్స్‌లో చురుగ్గా పనిచేస్తోంది. ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ స్పేస్ రంగాలు ప్రైమరీ కస్టమర్లు కాగా రైల్వేలు, ఆటోమోటివ్, హోంల్యాండ్ సెక్యూరిటీ మార్కెట్లకు సేవలందిస్తోంది.




## రిలయన్స్ హాట్‌స్టార్ డీల్ ఒకే!

### రూ.70,350 కోట్ల డీల్‌ను ఖరారు చేసిన సిసిఐ

**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** రిలయన్స్ ఇండస్ట్రీస్, డిస్నీ భారత మీడియా ఆస్తులు కొనుగోలుకు జరిగిన డీల్‌ను కాంపిటీషన్‌కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదించింది. మొత్తం 70,350 కోట్ల డీల్ పూర్తిచేసుకోవచ్చని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనితో దేశంలోని వినోదరంగంలో భారీ మార్పులు, సవరణలు వస్తాయన్న అంచనాలుపెరిగాయి. రిలయన్స్ 47వ వార్షిక సమావేశానికి ఒకరోజు ముందే ఈ డీల్ ఖరారుకావడం విశేషం. రిలయన్స్, వయాకామ్ 18 మీడియా, డిజిటల్ 18 మీడియా, స్టార్ ఇండియా, స్టార్ టెలివిజన్‌సంస్థల విలీనానికి స్పష్టత ఏర్పడుతుంది. ఈ భారీ విలీనంతో భారత్‌లోనే అతిపెద్ద డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుంది. ఈజాయింట్ వెంచర్ మొత్తం 70,350 కోట్లుగా ఉంది. అంటే 8.5 బిలియన్ డాలర్లు. రిలయన్స్ ఈ కంపెనీలో అదనంగా 11,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చింది. దీనివల్ల కంపెనీ విస్తరణ అవకాశాలు కూడా పెరుగుతాయని చెపుతోంది. ఈ భారీ విలీనంతో ఇపుడు అంతర్జాతీయ సంస్థలయిన సోని, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ వంటి సంస్థలకు గట్టిపోటీ ఇస్తుందని నిపుణుల అంచనా. ఈ కొత్త కంపెనీకి నీతా అంబాని ఛైర్‌పర్సన్‌గా ఉంటారని, వాల్ట్‌డిస్నీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన ఉదయ్‌శంకర్ కొత్త వెంచర్‌లో వైస్‌ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని వినిపిస్తోంది. కొత్తకంపెనీలో పదిమంది సభ్యులుంటారు. రిలయన్స్ ఐదుగురు, డిస్నీ ముగ్గురు, ఇద్దరు స్వతంత్ర డైరెక్టర్లు ఉంటారు. జాయింట్ వెంచర్‌ను రిలయన్స్ కంట్రోల్‌లోనే ఉంటుంది. 16.34శాతం రిలయన్స్, 46.82శాతం వయాకామ్18, 36.84శాతం డిస్నీ కంపెనీలకు వాటాలుంటాయి. కొత్తజాయింట్ వెంచర్‌లో సుమారు 120కిపైగా టివిఛానళ్లు, రెండు స్ట్రీమింగ్‌సర్వీసెస్ ఉంటాయి. అయితే సిసిఐ ప్రకటన రిల్ షేర్లపై పెద్దగా ప్రభావంచూపించలేదు. బుధవారం 2999వద్ద షేర్లుముగిసాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.